REGD. NO. A-18    విడిప్రతి 0-20 న. పై.    6-9-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35·]    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    [ సంచిక 36

## 'గ్రీన్‌ల్యాండ్సు' ముందు గోరా

ఆడంబరమైన ముఖ్యమంత్రి అధికారనివాసం 'గ్రీన్‌ల్యాండ్సు'ను వదలి శ్రీ సంజీవరెడ్డి, శాసనసభ్యుల క్వార్టర్సులో కాపురంచేయాలని కోరుతూ, సర్వోదయ నాయకుడు శ్రీ గోరా (గోపరాజు రామచంద్రరావు) తొమ్మిదిమంది అనుచరులతో ఆ భవనం గేటుముందు నిన్నటినుండి సత్యాగ్రహం ప్రారంభించారు. ముఖ్యమంత్రివద్దకు వచ్చిపోయేవారిని రాకుండా అడ్డగిస్తున్నారు. పోలీసు ప్రవేశించిందిగాని, ముఖ్యమంత్రి సలహాపై సౌమ్యంగా వ్యవహరిస్తున్నది. గోరా అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని, కాని శ్రీ నెహ్రూ వినోబాలతో సంప్రదించి, దేశానికంతటికీ ఒకే విధానం అనుసరిస్తే బాగుంటుందని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చి, సత్యాగ్రహంవిరమించుకోవలసిందిగాకోరారు. కాని విరమించలేదు.

## శ్రీ అల్లూరి అంతిమ యాత్ర

(మా హైదరాబాదు విలేఖరి)



ఆంధ్రనాయకులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు యీనెల 3 తేదిమ. 1-50 గం.కు ఉస్మానియా ఆసుపత్రిలో అకస్మికంగా మరణించారు.


అనారోగ్య కారణంగా శ్రీ అల్లూరి గత నెల 7 తేదిన చికిత్సకై ఆసుపత్రిలోచేరారు.

అగష్టు 12తేదీన వ్యాధి తీవ్రతరంకాగా, డాక్టర్లు శ్రీ రామచంద్రరావు, నాయక్ గారలు మృత్యుదేవతతో సంగ్రామంజరిపి, అప్పట్లో మృత్యుదేవతను జయించి, అల్లూరిని బ్రతికించగల్గారు. కాని మూడు వారాలయినా తిరక్కముందే, మళ్లీ మృత్యుదేవత తన కరాళదంష్ట్రాలను తెరచుకుని 2తేది రాత్రి అల్లూరిపై మరోసారి విరుచుకపడింది. డాక్టర్లు కంటికి రెప్పగా కాపాడుటకు యెంతోగనో ప్రయత్నించారు. నెత్తురు యిక్కించి, ప్రాణవాయువునిచ్చి అల్లూరిని బ్రతికించుటకు యెంతో ప్రయత్నంచేశారు. కాని విధివిలాసమై, మధ్యాహ్నం 1-50 లకు, అపస్మారకస్థితిలో అల్లూరి తమచివరియాత్రను చాలించారు.

అల్లూరి మృతదేహాన్ని సాయంత్రం 4-30 గంటలు వరకు అల్లుడు రాజగోపాలరాజు యింట వుంచారు. నగరంలోని ప్రముఖులందరూ వందలసంఖ్యలో మృతవీరునికి తమ అంతిమ శ్రద్ధాంజలి ఘటించారు. సాయంత్రం 5-20 గంటలకు, సైనిక శకటంలో అల్లూరి మృతదేహమును అక్కడకు పైలున్నర మైళ్ల దూరంలోవున్న పంజగుట్ట శ్మశానవాటికకు వూరేగింపుగా కొనిపోయారు. ఆ శకటంవెనుక ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, ఇతర మంత్రులు, కాంగ్రెస్ కాంగ్రెసేతర ప్రముఖులు వర్షంలో తడుస్తూనే పాదచారులై శ్మశానవాటికకు చేరుకున్నారు.

అక్కడ అల్లూరి పెద్దకుమారుడు వేదోక్తంగా, సాంప్రదాయ యుక్తముగ తమ తండ్రికి అంత్యక్రియలు జరిపారు. ప్రేక్షకులంతా ఖిన్నవదనులై చూచుచుండగనే అల్లూరి భౌతికకాయమును అగ్ని

—కొరకు 7 వ పేజీలో





మరికొంతమంది రాజీనామాలకు ఆమోదిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ కందవజాబితా ప్రకటిస్తారని వార్త.

## శ్రీ గోపాలరెడ్డి రాజీనామా ఆమోదంలో అదృశ్యహస్తాలు పనిజేశాయా?

(మా హైదరాబాదు విలేఖరి)

నెహ్రూ ప్రభుత్వంలో సమాచారశాఖ మంత్రి పదవి నిర్వహించిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి మంత్రిత్వం పోవడానికి సంజీవయ్యయే యిరువురూ, తమ తమ స్వప్రయోజనావసరాల దృష్ట్యా, ఎవరి మార్గానవారు అంతో యింతో అడ్డం పోసినట్లు, పోయిందినట్లు యిక్కడి రాజకీయ వర్గాలలో వివయుల్లాలువ్యాఖ్యానిస్తున్నారు. ఈ తెరమరుగు కృషిలో సంజీవరెడ్డిగారికి శ్రీ కామరాజ నాడారు తోడుకాగా; శ్రీ సంజీవయ్యకు దేశీయవ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా, కొత్త రఘురామయ్యగారలద్వారా శ్రీ కృష్ణమీనన్ గారు ఇందిర ప్రోక్తంగా ప్రేరేపించినట్లు ఢిల్లీనుండివచ్చిన ఒకరిద్దరు పార్లమెంట్



సభ్యులు అంతరంగికులనుకునేవారికి తెల్పినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

తెరవెనుక, తమపరోక్షంలో జరిగిన యీ గ్రంథమంతా గోపాలరెడ్డిగారికి లీలగానైనా గోచరం కాకపోవడంవల్లనే, శ్రీ గోపాలరెడ్డిగారు కలకత్తాలో విస్మయం వెలిబుచ్చినట్లున్నది.

ఏమైతేనేమి మంత్రిపదవికి రాజీనామా జరిపించుకున్న శ్రీ గోపాలరెడ్డిగారు ఇక పార్టీ రాజకీయాలలో తలదూర్చక, రాజకీయరంగానికి అతీతంగా, విద్యా సాంస్కృతికరంగాలలో ప్రవేశించి, తద్వారా దేశాన్ని సేవిస్తూవుండాలని ఆలోచిస్తున్నట్లుగా ఆయన మనసెరిగినవారు

—కొరకు 12 వ పేజీలో

## శ్రీ కాసుకు కాంగ్రెస్ కార్యదర్శిత్వం?

(మా హైదరాబాదు విలేకరి)

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిగారు అదృష్టవంతులు. వారు మంత్రి పదవినిత్యజించి, కాంగ్రెసుసంస్థను సేవించేందుకు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా ఢిల్లీకి వెళ్ళగలరని యిక్కడి రాజకీయవర్గాలలో బలమైన వదంతులు బయలుదేరాయి.

కొన్నివర్గాలలో శ్రీ సంజీవరెడ్డిగారే ఢిల్లీకి వెళ్తారని అంటున్నారు. కాని యిది జరగటానికి వీలులేనిది. రెండుసంవత్సరాలక్రితమే ఢిల్లీనుండి యిక్కడకు పంపబడిన సంజీవరెడ్డిని తిరిగి ఢిల్లీకి పిలి



పించటం కూడదని శ్రీ నాడార్ యిచ్చిన సలహాను ప్రధాని నెహ్రూ ఆమోదించినట్లే తెలియబడుతున్నది. అందువల్ల రెండవ జాబితా రాజీనామాల ఆమోదంలో ఆయన పేరు వుండబోదనియే విశ్వసించబడుతున్నది.

కేంద్ర మంత్రివర్గంలో చేరబోతున్న శ్రీ సంజీవయ్య స్థానంలో కాంగ్రెస్ అధ్యక్షులు అవుతారనుకున్న శ్రీ లాల్ బహదూర్ కు బ్రహ్మానందరెడ్డి అంటే గౌరవం, విశ్వాసంవుండని ప్రతీతి. అందువల్ల

—కొరకు 12.వ పేజీలో

టెలిఫోను: 14.

హొటల్ - అన్నపూర్ణ

బృందావనం - నెల్లూరు.

భోజన వసతి గృహము

ఇది పట్టణము మధ్యనున్నది

ఆధునాతన వసతులతో ప్రథమ తరగతికిచెందిన భోజనములతో అతిథులను ఆనందింపచేయుగల సర్వీసులతో అలరారు నూతన భోజన వసతి గృహము.

గదులలో స్ప్రింగ్‌కాట్స్ బాత్‌రూములుగలిగిన వసతి, తదితర వసతులతో విలువకుతగిన ఆనందమునుకూర్చు హోటల్.

రాండి, ఒకసారి చూడండి!

జమీన్‌రైతు
శ్రీ శోభకృత్ భాద్రపద బహుళ తదియ
శుక్రవారం 6-9-1963

## శ్రీ అల్లూరి

జీవితంలో పరాజయమెరుగని శ్రీ అల్లూరి చరకు మృత్యువుచే జయింపబడినారు. దీర్ఘ అనారోగ్యంతో ఒకవైపు, రాష్ట్ర రాజకీయాలలో మరోవైపు పోరాటం సాగిస్తుండిన ఆంధ్ర కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సోమవారంనాడు శాశ్వతంగా కన్నుమూశారు.

ఏడు రోజులక్రితమే ఈ దుర్వార్త వినవలసి వస్తుందేమోనని అనుకున్నాము. కాని ప్రమాదస్థితిదాటి, క్రమాభివృద్ధి పొందుతున్నారనే వైద్యప్రకటనలు అల్లూరికి గండం గడిచిందనే నమ్మకాన్ని కల్గించినవి. ఇంతలోనే ఈ మరణవార్త.

అల్లూరి వయస్సు 50 సంవత్సరాలు. అందులో వారి రాజకీయ జీవితం దాదాపు 30 సంవత్సరాలు. అందులో జైలుజీవితం కొన్నియేండ్లు. దీనినిబట్టే శ్రీ సత్యనారాయణరాజు ఎంతటి దేశభక్తుడో, ఎంతటి త్యాగ సంపన్నుడో బోధపడుతుంది. శ్రీ అల్లూరికిపున్నత విద్యావకాశంగూడాలేదు. వారు పాఠశాలలలో చదువుకున్నది ఎనిమిదవ తరగతివరకే. కాని వారు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిత్వాన్నిగూడా విజయవంతంగా నిర్వహించగలిగారంటే, వారి మేధాశక్తి, ప్రతిభ ఎంతటి అఖండమైనవో వూహించుకోవచ్చు.

శ్రీ సత్యనారాయణరాజు విప్లవవాది. వారికి యువ్వనంలోనే భగత్‌సింగ్‌వంటి విప్లవవీరుల సాహచర్యం లభించింది. శ్రీ సుభాస్‌చంద్రబోసువంటి అతివాద నాయకులపట్ల అభిమానం కుదిరింది. తరువాత గాంధీజీ ప్రభావానికి లోనైనారు. ఆంధ్రలో మద్దూరు అన్నపూర్ణయ్యవంటి అతివాదులు, బులుసు సాంబమూర్తివంటి కాంగ్రెస్ నాయకులక్రింద పనిచేశారు. పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షత వహించారు; రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షస్థానాన్ని అలంకరించారు; అఖిలభారత కాంగ్రెస్‌కార్యదర్శిత్వాన్ని పొందగలిగారు. సంస్థలో పనిచేసినంత ఎక్కువకాలం, శ్రీ అల్లూరి, ప్రభుత్వంలో పనిచేయలేదు. రాష్ట్రకాంగ్రెస్‌లో తాను అధ్యక్షుడుగాక ముందే, శ్రీ సంజీవరెడ్డిగారిని అధ్యక్షుల్ని చేసినవ్యక్తి; తాను ముఖ్యమంత్రి గాలేకపోయినా, ముందు శ్రీ సంజీవరెడ్డిగారిని, ఇప్పుడు శ్రీ సంజీవయ్యగారిని ముఖ్యమంత్రి చేయగలిగారు శ్రీ అల్లూరి. స్వాతంత్ర్య పోరాటంలో ముందు వెనుకలు చూడకుండా దూకినవ్యక్తి; పార్టీ రాజకీయాలలో, అందులో వర్గపోరాటంలో గూడా అరమరలు లేకుండా దూకిన వ్యక్తి శ్రీ అల్లూరి. అందులో అపజయముల పాలై, విరోధులను ఎక్కువగానంపాదించుకోవలసివచ్చినా, వెనుకాడని వ్యక్తి శ్రీ అల్లూరి. ఎందులోనైనా, ఎవరితోనైనా వున్నప్పుడు అది తీవ్రంగా, వారు తమవారుగా భావించి నిష్కపటంగా ముందునిలిచినవాడు శ్రీ అల్లూరి. గంభీరమైన, ఉత్తేజకరమైన, వ్యంగ్యపూరితమైన వాగ్ధాటితో, వాక్చతురతతో ఆంధ్ర రాజకీయాలలో దేదీప్యమానంగా వెలిగిన వ్యక్తి శ్రీ అల్లూరి. సమర్థించడంలో, విమర్శించడంలోగూడా సమానమైన ప్రతిభను, ప్రజలను మెప్పించగల వాక్‌చమత్కృతిని కలిగి తనకుతాను సాటి అనిపించుకున్నవ్యక్తి శ్రీ అల్లూరి. శ్రీ సంజీవరెడ్డిని ముఖ్యమంత్రిని చేయుట కుద్దేశించిన ప్రచార సంచారోద్యమంలో వారినెంతగా సమర్థించినారో; మొన్న కడసారిగా ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశములో, శ్రీ సంజీవరెడ్డిసన్నిధినే వారిని, వారి వైఖరిని, విధానాలను అంత నిశితంగా విమర్శించి, వ్యతిరేకులచేత సైతం సెబాష్ అనిపించుకోగలిగిన వ్యక్తి శ్రీ అల్లూరి. సాహసము, ధైర్యము, తెంపు, పట్టుదల, రాజకీయ చతురత కలిగి, ముఖ్యంగా గత పదిహేనేళ్లలో, ఆంధ్ర రాజకీయాలలో అగ్రగామిగా, ఒకవిధంగా 'కింగ్ మేకర్'గా దీప్తిమంతంగా ప్రకాశించిన వ్యక్తి శ్రీ అల్లూరి. అనారోగ్యమే వారిమార్గానికి అడ్డువచ్చుకుంటే, వారిజీవితం మరెంతో ప్రజ్వలంగా సాగివుండేది.

శ్రీ అల్లూరి మరణంవల్ల ఆంధ్రకాంగ్రెస్ శక్తిహీనమైనది. వారి మరణం వారి వర్గంవారికి అశనిపాతంవంటిది. అకాల మృత్యువువాతబడిన స్వాతంత్ర్యవీరుడు, దేశభక్తుడు, త్యాగి అయిన శ్రీ అల్లూరి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారి కుటుంబానికి మా గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలలో గోపాలరెడ్డికి ప్రముఖపాత్ర

## ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి వెల్లడి

**ఆంధ్రప్రదేశ్ వార్తాలేఖ**
**సి. వి. హెచ్. రావు**

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి అమలుజరిపిన కామరాజ్ ప్రణాళిక ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయ పాలక వ్యవస్థలలో ఎట్టిమార్పులుండవని ఇప్పుడు ధృవపడిపోయింది. శ్రీ సంజీవరెడ్డికి చలనం వుండదు. ప్రస్తుత శాసనసభ గడువుకాలం పూర్తయ్యేవరకూ ఇక 3½ ఏండ్లు శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగానూ, శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకులుగానూ వుండిపోవడం తథ్యం.

### డాక్టర్ గోపాలరెడ్డి

కేంద్ర మంత్రిపదవినుండి వైదొలగిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యకలాపాలలో ప్రముఖపాత్ర వహించగలరనీ, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు కాకపోతే మరొక హోదాలో ఆయన ప్రదేశ్ కాంగ్రెసుకు సేవ చేయగలరనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సంభాషణవశాత్తూ నాతో అన్నారు.

## సంజీవరెడ్డికి నాలుగేళ్లు చలనంలేదు

డాక్టర్ గోపాలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కోరినవిధంగా సేవచేయడానికి తమ సంసిద్ధతను తెలియజేశారు.

ఇటు పరిపాలనా విషయాలలోనూ, అటు సంస్థకు సంబంధించిన వ్యవహారాలలోనూ గడించిన దీర్ఘకాలిక అనుభవం దృష్ట్యానూ, ఏవర్గానికీ చెందకుండా పక్షపాతరహితమయిన వైఖరిగల డాక్టర్ గోపాలరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు వర్గాలలో సామరస్యాన్ని పెంపొందించి రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతనుసైతం పెంపొందించగలరన్న ప్రగాఢ విశ్వాసాన్ని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు. సంస్థాగతవ్యవహారాలు పరిపాలనా విషయాలు రెండింటికీ అమూల్యమైన ఆయన సలహాలు సూచనలు లభించి ఇరువర్గాలవారికీ ప్రయోజనం సిద్ధించగలదు.

వారైనందున ఆయన కేంద్రంలో మంత్రిపదవం ఇందుమిందు ఖాయం అనవచ్చు. పైపెచ్చు కేంద్రమంత్రిమండలిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యంకూడ ఆవిధంగా లభించినట్లవుతుంది. శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు కావడానికి చాల అవకాశం వుందనికూడా శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

### కాంగ్రెస్‌లో సమైక్యత

కాంగ్రెసుసంస్థలో సామరస్య సమైక్యతలు పెంపొంది ప్రజాశ్రేయస్సుకోసం కాంగ్రెసువాదులందరూ కలిసికట్టుగా పని చేయవలసిన అవసరాన్ని కామరాజ్‌ప్రణాళిక వ్యక్తంచేస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి చెప్పినట్లు కాంగ్రెసు సంఘాలు పాలకయంత్రాంగంయొక్క విస్తరణశాఖలుగా పనిచేసినప్పుడే అది సాధ్యమవుతుంది. పదవివ్యామోహం, అధికారంచలాయించే అవకాశాలు, పదవిలో వున్నవారికిగలసౌకర్యాలే కాంగ్రెసువారిని యిప్పటివరకూ యెక్కువగా ఆకర్షిస్తున్నాయి. వారిలో పరస్పరవైషమ్యాలకు కూడా దారితీస్తున్నాయి. అంతేగాక, కాంగ్రెసుసంస్థకంటే ప్రభుత్వవ్యవస్థ అధికమైనదని, సంస్థద్వారాకంటె ప్రభుత్వంద్వారా యెక్కువసేవ చేయవచ్చన్న భావం కూడా వారిలో స్పష్టంగా కనుపిస్తున్నది.

ఈ మనస్తత్వాన్ని మార్చడమే కామరాజ్‌ప్రణాళిక ప్రధానలక్ష్యం. పైపెచ్చు అట్టిమనస్తత్వం తగదన్న హెచ్చరికకూడా దానిలో యిమిడివుంది. కాంగ్రెస్‌సంస్థకు చెందినవారి మనస్తత్వంలోవచ్చే మార్పును బట్టి కామరాజ్‌పథకం జయాపజయాలు ఆధారపడివుంటాయి. అట్టిమార్పు లేకపోతే ఆ పథకం విలువ, ప్రాముఖ్యం సన్నగిల్లిపోతాయి. మంత్రులలో, అధికారపదవులలోవున్న యితరులలో సక్రమతను పెంపొందించి తమఅధికారాలను వ్యక్తిగత పురోభివృద్ధికిగాక ప్రజాశ్రేయస్సుకే వినియోగించాలన్న భావాన్ని ఆ పథకం కలిగిస్తుందా?

### వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం

వాయిస్ ఆఫ్ అమెరికా వెయ్యి కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ విషయంలో అమెరికా, భారతదేశాల ఒప్పందానికి సంబంధించినపరిస్థితిని భారతసమాచార-రేడియోశాఖ కార్యదర్శి శ్రీ సవాల్‌సింగ్ ఇటీవల హైదరాబాదు వచ్చినపుడు వివరించారు. ఆ ఒప్పందం మార్పువిషయంలో తిరిగి సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయనచెప్పారు. అంటే, ఆ ట్రాన్స్‌మిటర్ భారతదేశం వుపయోగించుకోడానికి ఇదివరలో అంగీకరింపబడ్డ షరతులు మార్పు దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్న మాట. అందుకుసంబంధించిన విషయాలన్నింటినీ యిప్పుడు భారతప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ చూస్తున్నది.

లోగడ కుదుర్చుకున్న ఒప్పందంలోని వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలను అమెరికాప్రభుత్వం వాడుకోడానికి సంబంధించిన వివాదగ్రస్తఅంశం విషయాన్ని గురించిన సరియయినపరిస్థితి యేమిటంటే అట్టికార్యక్రమాలు కలకత్తాలోగాని, ఢిల్లీలో

—కొరవ 12 వ పేజీలో

## సంజీవయ్యకు కేంద్రంలో మంత్రిత్వం ఖాయం

### శ్రీ సంజీవయ్య

దామోదరం సంజీవయ్య కేంద్రంలో మంత్రి అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి పదవినుంచి శ్రీ జగ్జీవనరాం వైదొలగిన తరువాత కేంద్రంలో హరిజనమంత్రి ఎవరూ వుండరు గనుక, శ్రీ సంజీవయ్య అందుకు తగిన



5 తేది 75 వ జన్మదినోత్సవం జరుపుకున్న రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్

## గతవారం విశేషాలు

### కేంద్రంలో శాఖలమార్పు

గతవారంలో హోం, ఆర్థిక, ఆహార శాఖలు; వారికి ప్రస్తుతంవున్న శాఖలతోడు వరుసగా ప్లానింగు, లేబరుమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, శ్రీ టి. టి. కృష్ణమాచారి, రైల్వేమంత్రి శ్రీ స్వర్ణసింగులకు యివ్వబడినవి.

ఇప్పుడు విద్యాశాఖ – శాస్త్రీయపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమయూన్‌కబీరుకు; రేడియో-సమాచారశాఖ – పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాకు; జగజ్జీవన్‌రాంగారి శాఖ రెండుగా విభజింపబడి పోస్టల్ విభాగం – న్యాయశాఖామంత్రి శ్రీ అశోకకుమార్ సేన్‌కు; రవాణాశాఖ – రాజబహదూర్‌కు అప్పగించబడినవి. ఇది తాత్కాలికయేర్పాటుమాత్రమే.

ఇక కె. ఎల్. రావుగారి ఇరిగేషన్ శాఖ, ఎస్. కె. డే గారి సాముదాయికాభివృద్ధి సహకారశాఖలపై ఆహారమంత్రి స్వర్ణసింగుగారికి పర్యవేక్షణాధికారం తాత్కాలికంగా యివ్వబడింది.

—కొరవ 7 వ పేజీలో

25 నయాపైసలకు
మీకు యేమి వస్తుంది?
వాస్తవంగా యేమీ రాదు!
కాని మా
'పిగ్మీ'
డిపాజిట్ పథకం
మీకు రూ. 700 లు తెస్తుంది.
* 'పిగ్మీ' డైలీ డిపాజిట్లు : 25 న. పై. యింకా పైన.
* మీ చిన్న డిపాజిట్లు గూడ వడ్డీ సంపాదిస్తవి.
* చెల్లించలేనపుడు పెనాల్టీ లేదు.
* 'పిగ్మీ' డిపాజిట్లు వసూలు చేసికొనుటకు 'పిగ్మీ'కలెక్టరు మీ వద్దకు వచ్చును.
యింకా యేమన్నా వివరాలు కావలిస్తే
సిండికేట్ బ్యాంకు
ది కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేటు లిమిటెడ్.

# ప్రధాని చర్య 'లెఫ్టూ' కాదు 'రైటూ' కాదు!

## నెహ్రూ ఎవరినీ పోగొట్టుకోడు; తనచర్యలకు టీకా తాత్ప ర్యాలు చెప్పుకొనేవారిని వెంగళప్పలుచేస్తూపోతాడు!

కృపాచార్యుడు తన స్వధర్మాన్ని నెరవేర్చి, అలసటచే అమితంగా శుష్కించి, శరీరం-మానసం రెండూ దుస్థితిని పొందేనిమిత్తం చికిత్సాగృహంలో ప్రవేశించవలసివచ్చింది. పెద్దలు, చిన్నలువెళ్ళి ఆయనను చూచివచ్చారు. ఆయన శీఘ్రమే ఆరోగ్యాన్ని కోలుకోగలడని దేశహితైషులందరు భగవంతుణ్ణి తమ మానసము లందు ప్రార్థించినారు. వారి ప్రార్థనాశక్తి వృథాపోదని విశ్వసించెదము.

• • •

అశోకమెహతా ఇకమీద ఇండియా ప్రభుత్వ వ్యవహారాలలో సన్నిహిత

**దేశద్రిమ్మరి**

సంబంధం కలిగివుంటాడని తీరుగా తెలుస్తున్నది. పార్టీ బంధాన్ని ఆయన విడిచిపెడుతున్నాడు. దేశానికి ఎక్కువగా ఉపకరించబోతాడు. ఏనాటికైనా మున్ముందు మన కేంద్ర ఆర్థికమంత్రి కాగల శక్తి సామర్థ్యములు గలవాడు. తత్కాలంగా, ఐక్యరాజ్యసమితికి వెళ్లేసియుండి, ప్లానింగ్ కమిషన్లో వుండనియుండి, వ్యవహారణాల సోషలిస్టయిన యుక్తి మహామేధావిగదా భారత సోషలిస్ట్ రథసారథి కావలసినవాడు?

మేమీక్రిందటలో ముందు యుక్తిపూరిని ఇండియా ప్రభుత్వంతో కల్పవలెనని సూచించిఉంటిమి. వాస్తవంగా మా సూచన అమలు జరుగుతున్నందుకు ఆనందిస్తున్నాం.

• • •

కాంగ్రెసు మహాసంస్థను మరమ్మత్ చేయడానికి నెహ్రూ చికిత్స గట్టిగా నే ఆరంభమైనది. దిగ్గంతులను ప్రభుత్వంలో నుండి అర్గనైజేషన్లోకి దింపినాడు.



"నమస్తే"

ఈ పండాపడిపూడి, లాలాజీ శాస్త్రి వర్తుకున్నాడు. మొదట కామరాజ్ ప్లానం 'ప్లాండ్' అన్నాడు; ఆ తర్వాత 'డిక్టేటర్' అంటులోనుండి వస్తుందన్నాడు. ఇప్పు డంటున్నాడుగదా 'ప్రభుత్వ సహాయం, అధికారాలులేకుండా కాంగ్రెస్ నిల్వగల్గి పెరిగితే, నా పాత స్నేహితులను నేనభినందిస్తాను.'

అదే సరైనమాట. ఆ తర్వాత మళ్ళీ ఏవో ఆక్షేపణలు వారు తెల్పినారనుకోండి. ప్రతిపక్షంలో వుంటే అట్లనవలెనేమో? బలం గల మంత్రులు పోయి, బలహీనులు వచ్చి సెక్రెటరీలు చెప్పినట్లుచేస్తే, దేశానికి కొంత మేలుకావచ్చునట. కాంగ్రెస్ యువ్వనంగా అనుకోకున్నా, యుద్ధకాలం జరగడం హర్షదాయకమట.

• • •

నెహ్రూ ప్రాగ్భాలి. సమయానికి అన్నీ కలిసివచ్చినవి. పెనక టి నిజాం నవాబులకాలంలో బుద్ధిమంతులు ఒకపని చేసేవారట. సర్కొ సుజానా, అప్నా కర్నా-అందరు చెప్పింది వినడం, తనకు తోచింది చేయడం. మొరార్జీ, పాటిల్ పోవాలని ఎర్రటివారన్నారు. మొరార్జీ పోవలెనని స్వతంత్రులన్నారు. వీరుపోయినారు. కాని శాస్త్రి (లాల్‌బహదూర్ శాస్త్రి) ఎందుకు పోయినట్లు? పట్నాయక్, బక్షీ గారలు వైదొలగడం అవసరమని అంటుండిరి. ఐతే వినోదానంద (బీహార్ ముఖ్యమంత్రి) ఎందుకు దిగినట్లు?

అందువలన ఎదటివారిని సంతృప్తి పరచడానికి నెహ్రూ ఏమీ చేయలేదు. తాను చేసినదానిలో ఎదటివారికి తృప్తి కలిగించెనేమో?

మొరార్జీస్థానే మంత్రి కీర్తిగల్గి దిగిపోయి మళ్ళీ పైకి తేలదీన కృష్ణమ్మ వచ్చాడు. వీరిద్దరిలో ఎవరి సోషలిజం గొప్పదో! మొరార్జీ గాంధీశకంలో పైకి వచ్చినవాడు-రైట్-లెఫ్ట్ గొడవలు ఆయనకు పట్టవు. కృష్ణమ్మ కంపెనీల అనుభవం గల్గినవాడు, గొప్ప చదువరి, సమర్థుడు, కాని అద్వితమైన సోషలిస్టని ఎవరూ అనలేరు, ఆయన అట్లా చెప్పుకోనూలేదు. కావున 'రైట్', 'సోషలిస్ట్' అని తమ్ముకాము బిగ్గరగా పిలుచుకొనే వారికి ఆయనపోయి ఈయన రావడంలో కలిగిన లాభనష్టాలు సరిపోయినవా?

కాగా, శాస్త్రి వంటి కుడిభుజాన్ని దించిన నెహ్రూ చర్యను లెఫ్టని, రైటని లెక్కించబోవడం వెర్రితనం. దించినవారిలో ముఖ్యులకు పార్లమెంటరీ బోర్డులో స్థానం వచ్చింది.

నెహ్రూ ఎవరినీ పోగొట్టుకోడు; తన చర్యలకు టీకా తాత్పర్యాలు చెప్పుకొనే వారిని వెంగళప్పలు చేస్తూపోతాడు.

• • •

అధికారం మనకు అప్పగించబడ్డ టప్పుడు మొదట ఏర్పడిన ఇంటిరిమ్ గవర్నమెంట్‌లోకి (కేంద్రంలో) అప్పటి కాంగ్రెస్ నాయకులు పెద్దలైనగురు వెళ్ళ డానికి నిశ్చయించుకున్నారు. అది తప్పని జయప్రకాశ్ నారాయణ సూచించాడు. కొందరు పెద్దలు ఇవతలవుండి ఆర్గనైజేషన్ సంగతి చూడకపోతే, చాల నష్టం కలుగు తుందని ఆయన హెచ్చరించాడు.

ఆయనమాట విన్నారా? వినలేదు. ఆచార్య నరేంద్రదేవుని కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి చేయవలసిందని హితబోధచేసిన మహాత్ముని మాటవిన్నారా? వినలేదు. ఆ మాట వినివుంటే కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నిర్మాణం తదుపరి సోషలిస్టుపార్టీ నిర్మాణం-లోకి వెళ్ళిన శక్తిసర్వంతో కాంగ్రెస్ సంస్థ జాతీయమై, దక్కని సోషలిస్టు సంస్థగా (గాంధేయానికి సమీపమైన సోషలిజం సుమండీ, రైట్-లెఫ్ట్‌గొడవలేనిదనుకోండి) రూపొందివుండేది. నెహ్రూ అంతో శలిక్యమైవుండేది.

అదంతా పోనియ్యండి, మన సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నప్పుడు 10 పిండ్ల పదవులు పొందినవారు దిగిపోయి సంస్థకు సేవచేయవలసిన నిబంధనను సూచిస్తే, దానిని లక్ష్యపెట్టినారా? లేదు. కాంగ్రెస్‌సంస్థ విలువలవుండిన జయప్రకాశ్ ఒక్కడే దానిని హర్షించాడు!

ఆనాడు ఆ భావనగర్ సూచనను గమనించివుంటే ఈవేళ ఇంత కంగారుపడి కామరాజు శరణాగతిమై ఏదో విధాన సంస్థ రక్షణకై పథకాన్ని ఆకస్మికంగా వృతించవలసిన అవసరం వుండేది కాదేమో? వెనుక చింతించుట వెర్రితనం



క్రొత్త హోం మంత్రి శ్రీ నందా



క్రొత్త ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి



క్రొత్త ఆహారమంత్రి శ్రీ స్వర్ణసింగ్

గనక గతజల సేతుబంధనం మాని మున్ముందు కార్యాన్ని గూర్చి యోచింతాం.

మొదటిసంగతి: ఎర్రటివారు మొరార్జీ,

—కొరవ 11 వ పేజీలో

# లెనిన్ సూక్ష్మ శరీరం మాట్లాడగలిగితే..!

## * అంతర్జాతీయ సమస్యయైన ద. వీత్నాం ఘోరకలి * అమెరికా రాజధానిలో నీగ్రోలప్రదర్శనం * టిటో కోమికాణాలోచేరడు * ఇండొనీషియా ఆటకట్టింది, మలేషియా ఏర్పడుతుంది

రష్యా-చైనా-ఆల్బేనియాల పరస్పర నిందారోపణలు అమిత అసహ్యంగా పరిణమించినవి. దక్షిణాఫ్రికా దేశ్యంనీతులు, నిలిసినలు కన్పిస్తున్నవి. వర్ణభేదమా? అంతర్జాతీయవాదులు ఇంత క్రిందికి దిగజారి పోయినారే?

చైనా నల్లవారిని తెల్లవారిపై ఉసిగొల్పుతున్నదట-అంతేగాదట, ఆ తెల్లవారిలో రష్యన్లను కలిపివేయుటకడినారు! రష్యన్లకు రంగున్నదా? రంగులేని రష్యన్లకు తెలుపును వులుమదమా? రామ, రామ! (పాపము శమించుగాక స్టాలిన్ స్టాలిన్, హా ఎంతటి పొరబాటు! లెనిన్, లెనిన్!)

లెనిన్ సూక్ష్మశరీరం మాట్లాడగలిగితే, తన శిష్య ప్రశిష్యుల పాండిత్యగరిమను, చర్యల విశిష్టతను ఎంతగా అనందించి మహదాశీర్వాదం పల్కుచోగదా!

వీరేనా లోకోద్ధారకులు!

• • •

ద. వీత్నాంలో బౌద్ధులను అక్కడి ప్రభుత్వం హింసించిన ఘోరకలి అంతర్జాతీయ సమస్యయైనది. పాశ్చాత్యులు, ఇండియాతోసహా, దీనిని దర్శించి, అమెరికాతో చెప్పి ద. వీత్నాంలో పరిస్థితిని అదుపులోకి తేగలవు.

ద-వీత్నాంలో దయమ్మస్థానే ఎవరు వచ్చినా, ఎవరు వచ్చినా శృంగభంగం

**ఇదీ లోకవృత్తం**

** లోకసంచారి **

తప్పదు. క్రైస్తవులయినవారికి తలవంపులు తెచ్చేపనిని చేశారు అన్యమతమ్ములు, దయమ్ పదవిఫలం. పరిపాలనకు సమ్మతికదా?

• • •

నీగ్రోలు అమెరికా రాజధానిలో స్వేచ్ఛ, ఉద్యోగం-రెండూ కావలెనని గత మాసాంతంలో ప్రదర్శించారు. ఆ ప్రదర్శనలో కెన్నెడీని వచ్చి పాల్గొనవలసిందని కోరినారు. కాని, నీగ్రో సమస్యపై కదనుగట్టిన దక్షిణాదిలోగల తన పార్టీ శాసనసభ్యులను దృష్టిలో వుంచుకొని, ఆయన ప్రదర్శకులను కలిసి ముచ్చటించడానికిమాత్రం అంగీకరించాడు.

ఈ ప్రదర్శనలో ప్రముఖులనేకులు కలిసినారు. గొప్పవారనేకమంది ఆశీర్వాదాలు పంపినారు.

గాంధేయ మార్గగాములై ఇండులో నాయకత్వం వహిస్తున్న డాక్టర్ మార్టిన్ లూథర్‌కింగ్ ఇక్కడ ఉంటే అమెరికా-ఇండియా రాయబారి చెస్టర్‌బౌల్స్ ఒక సందేశం పంపిస్తూ, ప్రదర్శకులు మహాత్మగాంధి ప్రబోధాన్ని సర్వదామానసమందుంచుకొని ముందుకు నడువవలెనని సుడివాడు.

అమెరికాలో నీగ్రోఉద్ధరణ ఉద్యమానికి బలం కల్పించడానికై ఇవంతా జరుగుతున్నది.

మనదేశంలో హరిజనోద్ధరణకు మహాత్ముడు సంకల్పించిన ఉద్యమం అందిన పరాకాష్ఠస్థితిని క్రమంగా అమెరికాలో నీగ్రో పురోగామిఉద్యమం పొందుతున్నది.

• • •

—కొరవ 8 వ పేజీలో

జమ్మావారి లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



మా డాక్టరు ప్రతినెలా వచ్చెదరు

| ప్రదేశం: | తేది: | సమయం; పగలు | అడ్రసు: |
| --- | --- | --- | --- |
| నెల్లూరు | 6 | 9 నుండి 12 గం॥ వరకు | ఆజంతాహోటల్ - ట్రంకురోడ్డు |
| తెనాలి | 12 | 9 నుండి 11 గం॥ వరకు | కన్యకా పరమేశ్వరి సత్రము |
| చీరాల | 13 | 3 నుండి 6 గం॥ వరకు | రాజ్‌మహల్‌లాడ్జి - రైల్వేస్టేషను |
| గుంటూరు | 14 | 9 నుండి 12 గం॥ వరకు | మెడికల్‌స్టోర్సు - కొత్తపేట |

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్సు

17/283, హిందూస్ట్రీటు - గాంధీనగర్ పోస్టు - విజయవాడ-3.

బ్రాంచి : ఓరుగంటివారివీధి - విజయనగరము.

పరా:- మామూలుగానే, వారం అన్నిరోజులు మా క్లినిక్‌వద్ద మీరు సలహాలు పొందవచ్చును.

# మనిషికిఎంతభూమికావాలె?

## ఒకటిన్నరఎకరాచాలునని తంజావూరుచిన్న రైతు యాకూబ్ ఖాన్ స్వానుభవపుమాట

**భూమికొంచం- పంట ఘనం**
*
**శ్రీ డి. ముత్తుస్వామి**

ఒకమనిషికి ఎంత భూమి కావాలి? సుప్రసిద్ధ రష్యారచయిత టాల్‌స్టాయ్ వ్రాసిన కథ ఒకటివుంది. దాని ప్రకారం చివరివరకు మనిషికి ఆరడుగుల భూమిఉంటే సరిపోతుంది. కాని మనం ప్రస్తుతం చర్చించేది ఆ భూమివిషయం కాదు, పంటలుపండించే బంగారుభూమిని గురించి చెప్పుకుంటున్నాము. చిన్నకుటుంబముగల ఒకరైతుకు ఎంతభూమికావాలి? మద్రాసురాష్ట్రంలోని తంజావూరుజిల్లాకు చెందిన తిరుమంగళకుడి గ్రామ రైతు యాకూబ్ ఖానును గనుక ఆప్రశ్న అడిగితే "ఒకటిన్నరఎకరా చాలు"నంటాడు.

నిజానికి యాకూబ్ ఖానుకు ఒకటిన్నర ఎకరాల మాగాణి, దానితోపాటు ఎకరం లోపు మెట్టభూమి పిత్రార్జితంగావచ్చాయి. సాధారణంగా అతడిభూమిలో పీటా 2500 పౌన్ల ధాన్యంపండేది. కాని ఆ ధాన్యం అతడికుటుంబానికి సంవత్సరంపాటుగుదా తిండానికి సరిపోయేదికాదు, అప్పులు చెయ్యవలసివచ్చేది. ఆ పరిస్థితినుండి బయటపడాలనుకున్నాడు యాకూబ్ ఖాన్. ఇంకా యెక్కువభూమిని సంపాదించే అవకాశాలులేవుగనుక వున్నంతలో అత్యధికమైనదిగుబడి వచ్చేట్లుచేయాలని నిర్ణయించుకున్నాడు యాకూబ్ ఖాను.

"కష్టే ఫలే" అన్నసూక్తిలో నమ్మకంగల యాకూబ్ ఖాన్ తనభూమిని అభివృద్ధిపరచేందుకు చర్యలుతీసుకున్నాడు. వ్యవసాయఉద్యోగులతో సంప్రదించి, వాళ్ళు చెప్పినట్లు పొలాన్ని దున్నడందగ్గరనుండి మంచివిత్తనాల నెన్నుకోవడం, వాటిని సరిగా నారుమడిలో చల్లడం, ఆతర్వాత నారు నాటడం, రసాయనికఎరువుల్ని వాడడం, కలుపుతీయడం, క్రిమిసంహారక మందుల్ని ఉపయోగించి పైరును రక్షించడందాక అతిశ్రద్ధతో చెయ్యసాగాడు. "కృషితో నాస్తి దుర్భిక్షం" అన్నట్లుగా అతడికష్టం ఫలించసాగింది. క్రమంగా అతడిపొలంలో దిగుబడి హెచ్చసాగింది. 1955-56 సంవత్సరంలో అతడు ఎకరానికి 6002 పౌన్ల ధాన్యంపండించి ఆ జిల్లా పంటలపోటీలో బహుమతినిపొందాడు.

### సాంద్రవ్యవసాయం చేసిన సాయం

ప్రభుత్వంవారు తలపెట్టిన సాంద్రవ్యవసాయపథకం తంజావూరుజిల్లాకు విస్తరించినప్పుడు యాకూబ్ ఖానుకు "అడబోయినతీర్థం ఎదురయి"నట్లయింది. తన పొలాన్ని ఇంకా అభివృద్ధిచేయడానికి దొరికిన అవకాశం బాగా వినియోగించుకున్నాడు. ఆలస్యం చేస్తే అమృతమైనా విషం అవుతుందని తెలిసిన యాకూబ్ వెంటనే ఆ పథకాన్ని నిర్వహిస్తున్న ఉద్యోగుల్ని కలుసుకున్నాడు. వాళ్ల సలహామేరకు తన సాగుబడికార్యక్రమాన్ని నిర్ణయించుకున్నాడు. కార్యరంగంలోకి దిగాడు.

ఇంక చెప్పాలా! అతడి పొలం దిగుబడి ఉత్సాహంతో పురకలువేసింది. ఆ జిల్లా వ్యవసాయాధికారితోకలిసి నేను యాకూబ్ ఖాన్ పొలాన్ని చూద్దామనివెళ్లాను. ఆపొలమంతా గింజలబరువుతో, వాలివున్న కంకులుగల కో. 30 'శాలాడి' (ఎక్కువరోజులుగాక, తక్కువరోజులుగాక పండే) వరిపంటతో కనులపండువుగా వుంది. ఇంతపంటపండినా, ఆ పైరు ఏ మాత్రంవాలిపోకుండా సగర్వంగా గాలిలో వూగుతూంది. "పురుగులూ, వ్యాధులూ యేమైనా పంటను నష్టపరిచాయా?" అని అడిగితే, "అస్సలు వూసేలేదు" అన్నాడు ఖాన్ యెంతో గర్వంగా.

"నేను అంతగా చదువుకోలేదుగాని, నాకు శాస్త్రీయమైనపద్ధతుల్లో నమ్మకం ఎప్పుడూవుంది. విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు నాకు కావలసిన సలహాలను, సహాయాన్ని అందచేశారు. వాటి ఫలితంగా నేనిప్పుడు మా తాతముత్తాతల పంటకే యెక్కువ పండిస్తున్నాను. మా తిండికివుండిన కరవుపోయింది. ఇప్పుడు మాకుటుంబం పెద్దదిఅయినా, అమ్మడానికి గింజలుమిగులుతున్నాయి. మేము ఎంతో సంతోషంగా వుంటున్నాము" అని చెబుతున్న యాకూబ్ ఖాన్ కళ్ళుమెరిశాయి.

ఇంతటి విజయాన్ని కొద్దికాలంలో యాకూబ్ ఎలా సాధించాడు? ఈ క్రింద చదవండి.

### నారుమడి

యాకూబ్ ఖాను మొదట పొలాన్ని తేలికగాదున్ని నారుమడిని సిద్ధంచేశాడు. లోతుగా దున్నితే నారుమొక్కలవేళ్ళు బాగా లోతుగాపోతాయనీ, నారు తీసేప్పుడు ఆవేళ్ళు తెగిపోయి దెబ్బతింటాయనీ అతడి అభిప్రాయం. అందుకనే అతడు పొలాన్ని పైపైనేదున్నాడు. నారుమడిలో సీమతులుగ (సెస్బేనియా) ఆకులూ, నగరికేసరి (గ్లిరిసిడియా) ఆకులతోచేసిన కంపోస్టుఎరువును కలిపాడు. రోగనివారణకు విత్తనాలకు మందువట్టించి చల్లాడు.

### పొలాన్ని సిద్ధంచేయడం

పైరుకోత అయిపోయిన తర్వాత యాకూబ్ ఖాన్ ఆపొలాన్నిదున్ని నీరుపెడతాడు. పెట్టి, రెండురోజులపాటు నిలవకట్టి అతర్వాత పొలాన్ని రెండుసార్లుదున్నుతాడు. అప్పుడు ఎకరానికి 5000 పౌనుల చొప్పున పచ్చిఎరువువేసి మడినిండానీరుపెట్టి, ఏడురోజులపాటు నిలవవుంచుతాడు.

### నాటువేయుట

నారు నాటడానికి ముందురోజు, యాకూబ్ ఖాన్, పొలాన్ని రెండుసార్లు దున్నుతాడు. ఎకరాకు 150 పౌనుల సూపర్ ఫాస్ఫేటునివేసి, ఇంకోసారిదున్ని, ఆతర్వాత నారువేస్తాడు. నారు నాటేప్పుడు మొక్కకూ మొక్కకూ మధ్య ఆరు అంగుళాల దూరమూ, వరుసకూ వరుసకూ మధ్య తొమ్మిది అంగుళాల దూరమూ వుండేటట్లు వరుసలలో వరిపైరు నాటువేయిస్తాడు ఖాన్.

### తర్వాత కృషి

నారు నాటినతర్వాత, మొక్కలు పెరిగేందుకు కావలసిన సత్తువ ఇవ్వడానికీ, పంటకు చీడపురుగులు మొదలయినవాటి ప్రమాదం రాకుండావుండడానికీ ముందుగానే చర్యలు తీసుకుంటాడు యాకూబ్ ఖాన్. నాటిన ఇరవై రోజులకు కలుపు తీస్తున్నప్పుడు ఒక్కసారి, ఆ తర్వాత కంకులు కుదురు ఏర్పడినప్పుడు రెండవసారి, అమ్మోనియం సల్ఫేటు ఎరువు వేస్తాడు. ఎకరాకు మొత్తంమీద 100 పౌనులవరకు వేస్తాడు.

మొదటిసారి కలుపుతీసేటప్పుడు 5 శాతం డి. డి. టి. మందునూ, 10 శాతం బి. హెచ్. సి. మందునూ, తర్వాత రెండవసారి కలుపుతీసేప్పుడు 'ఫాలిడాల్' మందునూ అతడు ఉపయోగిస్తాడు. ఈ మందులు చల్లడానికి కావలసిన 'స్ప్రేయర్ల'ని యూనిటు, బ్లాకు విస్తరణాధికారులనుండి గ్రామ సేవకుడిద్వారా తెప్పించుకుంటాడు.

### శ్రమ ఫలితం

చెమటోడ్చి పనిచేస్తే చక్కటి ఫలితం రాక తప్పదుకదా! యాకూబ్ ఖాన్ పొలం నిండా మెరిసిపోతున్న ఆ ఆకుపచ్చటి బంగారాన్ని చూసి, నాతోబాటు వచ్చిన వ్యవసాయాధికారి "ఈ పంట ఇంకో మూడువారాల్లో కోతకొస్తుంది. తప్పకుండా 6000 పౌన్ల ధాన్యం దిగుబడి అవుతుందని నా నమ్మకం" అన్నారు.

### తోట

"మరి...నీ తోట ఎట్లావుంది?"

"మా కుటుంబానికి కావలసినదానికన్న ఎక్కువగా మామిడిపళ్ళు, అరటిపళ్లు, జామపళ్ళు, కొబ్బరికాయలూ - అన్నీ మా తోటనుండివస్తాయి. అంతేకాదు ముఖ్యంగా మా పొలానికి కావలసిన పచ్చి ఎరువు కూడా మా తోటనుంచే లభిస్తుంది. అందుకనే మా తోటను ప్రాణంగా చూసుకుంటాం. బిడ్డని మా కళ్ళల్లా కాపాడుకుంటాం..." అని సమాధానమిచ్చాడు యాకూబ్ ఖాన్.

...నిజమే! అటు తోటలోకి చూసేసరికి గుత్తులు గుత్తులుగా వేలాడుతున్న కొబ్బరికాయలూ, నవనవలాడుతున్న మామిడి పూలగుత్తులూ మా దృష్టిని ఆకర్షించాయి.

తన పరిసరాల్ని నందనవనంగా చేసుకుని, కృషిచేసి 1½ ఎకరాలలోనే ఎక్కువగా పండించి-అప్పులబాధేమీ లేకుండా ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్న యాకూబ్ ఖానును మేము మనఃపూర్వకంగా అభినందించాము.

యాకూబ్ ఖానువంటి ఆదర్శప్రాయమయిన రైతుబిడ్డలు వేలాదిగా మనదేశంలో తయారైతే మన దేశానికి కొరత ఏముంటుంది, తిండిగింజలకోసం పరాయి దేశాలనడుక్కోవలసిన అవసరం లేదు కదా-" అనుకుంటూ మేమిద్దరం ఆ పొలాన్ని వదలలేక, వదలలేక బయలుదేరివచ్చాము.



ఎకరాకు 5000 పౌన్ల ధాన్యం పండించి తంజావూరుజిల్లాలో ప్రథమునిగా బహుమతి పొందిన రైతు యాకూబ్ ఖాన్, తన పైరునుగూర్చి తనపొలంలో విస్తరణాధికారితో మాట్లాడుతున్నారు.

# ప్రకృతిరమణీయకతమధ్య వున్న తంతి పెండాల్ సరస్సు

## యాత్రాస్థలంగా అభివృద్ధి చేయదగునని రాష్ట్ర అటవీ శాఖాధికారి సూచన

తడకు 14 మైళ్ళ దూరంలో, సత్యవేడు తాలూకాలో మనోహరమైన ప్రకృతి పరిసరాలలోవున్న 'తంతి పెండాల్ సరస్సు'ను రమణీయమైన యాత్రాస్థలంగా అభివృద్ధి చేయదగునని, రాష్ట్ర అటవీ శాఖాధికారి శ్రీ పి. ఎస్. రావు గత 24 తేది సరస్సువద్ద 'జమీన్‌రైతు' ప్రతినిధితో ముచ్చటిస్తూ వెలిబుచ్చారు.

శ్రీ పి. ఎస్. రావు, కాకినాడ కన్సర్వేటరు శ్రీ జె. ఆర్. రెడ్డి, నెల్లూరు జిల్లా ఫారెస్టు ఆఫీసరుతోకలిసి కాంబాకం కొండలప్రాంతాన్ని, తంతిపెండాల్ సరస్సును, వానలూరు రిజర్వు ఫారెస్టులో పెంచబడుతున్న యూకలిప్టస్, మంత మామిడి ప్లాంటేషన్లను సందర్శించారు.

తంతిపెండాల్ సరస్సు 4500 చదరపు గజాల విస్తీర్ణము, 7 అడుగులకుపైగా లోతుకలిగి, కాంబాకం కొండలనుండి ఎల్లవేళలా ప్రవహించే స్వచ్ఛమైన నీటితో ఆహ్లాదకరంగావున్నది. చుట్టూ పచ్చగా వున్న పేముపొదలు సరస్సు రామణీయకతను ఇనుమడింపచేస్తున్నవి. ఇవికాక దట్టంగా పెరుగుతున్న మామిడి, వేప, తిరుమాడు, నార వృక్షసంతతి; దూరాన విశాలమైన అడవి; ప్రక్కనే 2500 అడుగుల ఎత్తుగల కాంబాకం కొండలు, వాటిపై విశ్రాంతి భవనం అలరారుతూ, సరస్సు ప్రాంతం మనోజ్ఞంగా, నేత్రపర్వంగా కనుపిస్తుంది.

ఈ ప్రాంతం 1960 లో ఆంధ్రకు బదిలీ అయింది. అంతకుముందు మద్రాసు రాష్ట్రంలో వుండేది. మద్రాసు నగరవాసులేగాక, ఇతరచోట్లనుండి తెల్లవారు కూడా ఈ ప్రదేశానికి వనభోజనాలకు తరచు వస్తుంటారు. ఈ సరస్సులో డింగీ (రబ్బరుపడవల్లో)లో విహారం చేస్తుంటారు. ఈతగాండ్రకు ఉత్తమప్రదేశం. వేసవిలో పెద్ద 'స్విమ్మింగ్‌పూల్'గా అందరినీ ఆకర్షిస్తుంటుంది. ప్రకృతి దృశ్యాల చిత్రీకరణకు చిత్రనిర్మాతలకు యిది ముఖ్యమైన ప్రదేశం. ఇంతటి రమ్యమైన, మనోజ్ఞమైన ప్రదేశాన్ని యాత్రాస్థలంగా అభివృద్ధి చేయదగునని శ్రీ పి. ఎస్. రావుగారి సూచన ఎంతో సముచితంగా వున్నది. ఆంధ్ర ప్రభుత్వం దీనినిగూర్చి ఆలోచించడం బాగుంటుంది. —మా. సూ. వి.


నరముల సత్తువకు-
-బలకరమైన ఆహారము

| | |
|---|---|
| ఆఫ్రికాడ్సు - | స్పెషల్ బ్రెడ్ - |
| అత్తిపండ్లు - | ద్రాక్షబజా - |
| చెర్రిపూరిట్సు - | బ్లమకేక్ - |
| పెద్దద్రాక్ష - | బటర్ బిస్కు - |
| బాదం - ఆర్రూట్ - | క్రీమ్‌రోల్సు - |

పూర్ణ బిస్కట్ ఫ్యాక్టరి
టెలిఫోన్ :: 294
సుబేదారుపేట — నెల్లూరు.




పనిలో
ఉత్సాహానికి
రవి
కాఫీ
త్రాగండి

స్వాతంత్ర్యాన్ని ఆయన కాపాడినట్టే, మీ శక్త్యానుసారం దాన్ని కాపాడండి — జవహర్‌లాల్ నెహ్రూ

**పొదుపు చేసేవారు కూడా దేశసేవ చేస్తూన్నట్లే**

దేశరక్షణ సర్టిఫికెట్లను కొనండి



సైన్యాన్ని మరింత శక్తివంతముగా చేయడానికి, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికి మన పొదుపు, సంపత్తిని అన్నిటిని సమీకరించుకోవాలి. ఆయుధాలు, మందుగుండు సామగ్రివలెనే పొదుపుచేసి, ప్రభుత్వపు దేశరక్షణ సెక్యూరిటీలలో మదుపుపెట్టిన ప్రతి చిన్న మొత్తమూ దేశరక్షణకు అతి ముఖ్యమైనది.

**స్వాతంత్ర్య రక్షణకై మదుపు పెట్టండి**

# వార్తలు

* "హరిజన దినోత్సవంగాదు, మానవతా దినోత్సవం" -శ్రీ రాజగోపాల్
* కొండంభట్లు అరెస్టులు 11 కు పెరిగింది
* కనిగిరి మార్కెటింగ్ సొసైటీ ఎన్నిక
* కందుకూరు పట్టాలు : పేదల త్రిప్పట

### చెల్లాయపాళెం హరిజనడే

గత 30 తేది హరిజన దినోత్సవం వైభవోపేతంగా జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత్వం వహించారు. కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్, వారి సతీమణి శ్రీమతి జయలక్ష్మి, సూపరింటెండింగ ఇంజనీరు శ్రీ జె. రాజారావు, జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ వి. స్వామిదాస్, జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ శేషగిరి నాయుడు, జిల్లా సంక్షేమశాఖాధికారి శ్రీ ఎం. వి. సుబ్బారావు, స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి నవనీతమ్మ, కావలి ఆర్. డి. ఓ. శ్రీ అశ్వత్థయ్య, జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సచ్చిదానందరావు, జిల్లా పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎం. రామరెడ్డి, ఇక తాలూకా, సమితి అధికార బృందమంతా ఒక్కసారి చెల్లాయపాళెంలో వాలారు. అంతే జిల్లాకేంద్రం అనాడు తాత్కాలికంగా కొన్ని గంటలపాటు చెల్లాయపాళెంకు బదలీ అయినదన్నమాట!

"గాంధీజీ ఈనాడు సజీవంగా వుంటే, చెల్లాయపాళెం సందర్శించి, గ్రామస్థుల వుత్సాహంలో, ఆనందంలో పాలుపంచుకొనివుండేవారు" అన్నారు సభకధ్యక్షత వహించిన కలెక్టరు శ్రీ రాజగోపాల్. హరిజన దినోత్సవం మానవతా దినోత్సవమని వారన్నారు. తర్వాత సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ రాజారావుగారు ప్రసంగిస్తూ, ఆర్థికంగా సాంఘికంగా వైజ్ఞానికంగా వెనుకబడిన ప్రజలను ఏదేశంగూడా ఒక్కసారి వుద్ధరించలేదని, వారి అభ్యున్నతికి కొంతకాలం పడుతుందని, ఈలోగా వెనుకబడిన ప్రజలుగూడా స్వయంశక్తిపై ఆధారపడడం నేర్చుకొని, తమ న్యాయమైన, ఆచరణసాధ్యమైన కోర్కెలను నెరవేర్చుటకు ప్రభుత్వాన్ని అర్థించడం వాంఛనీయమని సలహాయిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కోరాలత్తిన చిన్నయ్య తన సహజహాస్య పద్యగద్యాత్మకోపన్యాసంతో సదస్యులను కడుపుబ్బా నవ్విస్తూ వుపన్యసించారు.

సభాప్రారంభంలో శ్రీ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి అధికార్లను, ఆహూతులను స్వాగతమిస్తూ, చెల్లాయపాళెం హరిజనులలో జరుపురు పట్టభద్రులు, 15 మంది మెట్రిక్యులేట్లు వున్నారని, వారు సముచిత వుద్యోగములు పొందారని సుడివారు.

—ఆ. వి.

### సూళ్లూరుపేట వార్తలు

ప్రొహిబిషన్ పోలీసుమీద తిరుగుబాటుగావించి, పరారీలోవున్న కొండంభట్లు గ్రామస్థులలో ఇంతవరకు 11మంది అరెస్టు గావింపబడినట్లు తెలుస్తున్నది. ఈ 11మందిలో 4 గురు 30 తేదిరాత్రి సమితి అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారెడ్డిగారివద్దకుపోయి వారిసహాయంకోరినట్లు, శ్రీ రామకృష్ణారెడ్డి మృదుమధురమైన మాటలతో వారిని మరురోజు వుదయం పోలీసుల స్వాధీనం చేసినట్లుగూడా తెలుస్తున్నది. వీరిలో మరి కొందరు మరొకరిని ఆశ్రయించినట్లు, వారు ఏదో రూపంలో సహాయపడినట్లు ప్రజలలో విమర్శలు బయలుదేరినవి. అరెస్టయిన 11 మందిగాక, మరొక 11 మంది పరారీలో వున్నారట.

గత 30 తేది ఇలుపూరు పంచాయతీకి 6 మంది సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. —యాగంటి రామలింగం

### కనిగిరి వార్తలు

గత 31 తేది శ్రీ విశ్వనాథుని రామసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన మార్కెటింగు సొసైటీ జనరల్ బాడీ సమావేశంలో శ్రీయుతులు వి. రామసుబ్బారెడ్డి, వి. వి. కొండయ్య, దేవకి వెంకట్రామయ్య, గునుపాటి అంజనేయులు, షేక్ పీరుహుసేను, కె. నరసింహరావు, సురభి సుబ్బరామయ్య, గాదంశెట్టి చెన్నయ్య గారలు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు.

తర్వాత శ్రీ సురభి సుబ్బరామయ్య అధ్యక్షతనజరిగిన డైరెక్టర్లమీటింగులో శ్రీ వి. వి. కొండయ్య అధ్యక్షుడుగా, శ్రీ వి. రామసుబ్బారెడ్డి కార్యదర్శిగా ఎన్నికైనారు.

—కొరవ 12 వ పేజీలో

# సమితుల నిస్సహాయ స్థితి
# గ్రాంట్ల కోత: గ్రామీణుల నిరుత్సాహం

1959 వ సంవత్సరంలో పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులచట్టము చేయబడినది. అప్పటినుండి ప్రజలతో సన్నిహిత సంబంధముకలిగిన అనధికార ప్రజాప్రతినిధులకుగూడా పరిపాలనాయంత్రాంగంతో సన్నిహితసంబంధమేర్పడి, అందులో భాగస్వాములుకావడానికి అవకాశము లభించినది. గ్రామీణుల సమస్యలను అర్థం చేసుకొని, వారి కష్టసుఖాలలో భాగస్వాములుగావుంటూ, గ్రామీణ వాతావరణమునకు అలవాటుపడిన ప్రజాప్రతినిధులు పంచాయతీరాజ్ సంస్థలకు ఆధిపత్యం వహించడానికి అవకాశము యేర్పడినది. అధికారులు, అనధికారులు కలిసి కట్టుగా వ్యవహరిస్తూ, ఒకరిహృదయాలను మరొకరు అర్థంచేసుకొని, గ్రామాలలో నూతన చైతన్యంరేకెత్తించి, గ్రామాభ్యుదయానికి కృషిచేయుటకు అవకాశముగలిగినది. అధికార వికేంద్రీకరణఫలితంగా ప్రజలు ప్రజాస్వామ్యాన్ని అర్థంచేసుకొని, చైతన్యవంతులై, గ్రామాభ్యున్నతికి యేకోన్ముఖంగా వుత్సాహంగా కృషిచేయడానికి అవకాశం కలిగినది. గ్రామాభివృద్ధికి సంబంధించిన ఏ అభివృద్ధికార్యక్రమమైనా 'మనది' అనే మనస్తత్వంతో గ్రామస్థులు పనిచేయడానికి అవకాశము యేర్పడినది. అనుకొనినంతగా ఫలితాలు కలుగలేదని కొంతమంది అభిప్రాయంవెలిబుచ్చినా, మొత్తంమీద యీ పథకం గ్రామాలలో నూతనచైతన్యాన్ని రేకెత్తించి, గ్రామస్థులను కార్యోన్ముఖులను చేసినదని చెప్పకతప్పదు. ఏ గ్రామస్థులను పలుకరించినా మాకు పాఠశాలభవనము కావాలి, మాకు రోడ్డుకావాలి, పంచాయతీ భవనము లేక గ్రంథాలయభవనము కావాలి, అనుమతికావాలి అని అడుగడము జరుగుచున్నది. ఈ అభివృద్ధికార్యక్రమాలకు గ్రామస్థులు యివ్వవలసిన విరాళము గాని లేక శ్రమదానంగాని చేయగలమని వుత్సాహంతో ముందుకువస్తున్నారు.



### ఐదేండ్ల డబ్బు ఒక్క సంవత్సరం ఖర్చు చేయాలె!

కాని, దేశంలో అత్యవసరపరిస్థితి యేర్పడినతర్వాత గ్రామీణుల వుత్సాహమునకు తగినప్రోత్సాహమును సమితులు అందచేయలేకున్నవి. గ్రామీణులు యేది అర్థించినా పంచాయతీసమితివారు గ్రాంటుల కొరకు హైదరాబాదువంక చూడవలసివస్తున్నది. అధికోత్పత్తికి సంబంధించిన వ్యవసాయము, పశుపోషణ మినహాయించి మిగిలిన అన్నిశాఖలకు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ గ్రాంటులో కోత యేర్పడినది. వ్యవసాయము, పశుపోషణకు గ్రాంటు యెక్కువచేసినాకూడా, గ్రాంట్ల విడుదల (Release of funds) సరిగా లేదు. మొదటి ఐదుసంవత్సరాల (Stage I) కాలమునకు యింతమొత్తమని నిర్ణయిస్తారు. కాని మొదటినాలుగుసంవత్సరాలు గ్రాంట్లవిడుదల సరిగావుండదు. ఒక్కసారిగా ఐదవ సంవత్సరము మిగిలినగ్రాంటునంతా విడుదలచేసి, ఆ సంవత్సరాంతంలోగా ఖర్చుచేయమంటారు. ఇది సమితులకు చాలయిబ్బందిని కల్గించుచున్నది. ఐదుసంవత్సరాలలో సమానభాగాలలో డబ్బు విడుదలచేసినట్లయితే సద్వినియోగముచేయుటకు అవకాశముండును.

### పరిశ్రమలమీద ఖర్చు అధికారిక యేమంతగూడాలేదు!

అత్యవసర పరిస్థితి వచ్చిన తర్వాత కమ్యూనిటీడెవలప్‌మెంటుగ్రాంటు పాఠశాలభవనాలకు సంబంధించి పూర్తిగా కోతపెట్టడం జరిగింది. రహదార్లనిర్మాణానికి సంబంధించిగూడా కొంత కోత యేర్పడినది. జరుగుతున్న పనులకుగూడా విఘాతము యేర్పడుచున్నది. గ్రాంట్లకోతవలన గ్రామీణుల వుత్సాహాన్నిగూడా హతమార్చవలసివస్తున్నది. "మేము విరాళము యిస్తాము, మేము శ్రమదానముచేస్తాము, మాకు పలానాపనికి కొంతగ్రాంటు సమితినుండి యివ్వండి" అని గ్రామీణులు అడిగినపుడు, సమితిలో డబ్బులేదు అనిచెప్పి గ్రామీణులవుత్సాహాన్ని అణగద్రొక్కవలసి వస్తున్నది. గ్రామీణపరిశ్రమలను ప్రోత్సహించాలని కమ్యూనిటీ డెవలప్‌మెంటు

—కొరవ 11-వ పేజీలో

## అమలాపురం సబార్డినేటు జడ్జికోర్టులో

E P. No. 25 of 1963. O. S. No. 9 of 1960.

కిరంగు కొరకాబుగారు వగయిరాలు —వాదులు.

కట్టా సత్తిరాజు వగయిరాలు ... —ప్రతివాదులు.

యీ నెంబరు ప్రతివాదులు తాలూకు యిస్థిహారు దాఖలా (షెడ్యూలు) తనఖా స్థిరాస్తిని పై కోర్టువారివల్లను 17-9-63 తేదిన యీలము వేయించబడును. గనుక పాటదారులు ¼ వంతు సొమ్ముతో వచ్చి యీలము పాడుకోవచ్చును. కావలసిన నకుళ్లాయిషీ వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెల్పబడినది.

— వేలము కావలసిన షెడ్యూలు —

తూర్పు గోదావరి డిష్ట్రిక్టు అమలాపురం తాలూకా, అమలాపురం సబ్ డిష్ట్రిక్టులో చేరిన పొడగట్లపల్లి గ్రామము తాలూకు:-

| | | | | | యె. ట్లు. స. పాట. |
|---|---|---|---|---|---|
| ( 1) | ఇనాం మెర్క | కొబ్బరితోట రివిజన్ సర్వే | 271-1 | పూరా | 2—66 రు. 5320 |
| ( 2) | డిటో | డిటో | 143-3 | ,, | 1—49 రు. 2980 |
| ( 3) | డిటో | డిటో | 143-2 | ,, | 4—16 రు. 8320 |
| ( 4) | పల్లం | డిటో | 211-1 | ,, | 1—54 రు. 3080 |
| ( 5) | డిటో | డిటో | 211-2 | ,, | 1—36 రు. 2720 |
| ( 6) | డిటో | డిటో | 212-2 | ,, | 1—37 రు. 2740 |
| ( 7) | డిటో | డిటో | 212-1 | ,, | 0—32 రు. 640 |
| ( 8) | డిటో | డిటో | 220-2 | ,, | 2—47 రు. 4940 |
| ( 9) | డిటో | డిటో | 220-1 | ,, | 1—82 రు. 3640 |
| (10) | మెర్క | డిటో | 219-2 | ,, | 0—77 రు. 1540 |
| (11) | పల్లం | డిటో | 210-1 | ,, | 0—64 రు. 1280 |
| (12) | డిటో | డిటో | 213 | ,, | 3—59 రు. 7180 |
| (13) | డిటో | డిటో | 214-1 | ,, | 4—48 రు. 8960 |
| (14) | డిటో | డిటో | 204-3 | ,, | 2—78 రు. 5560 |
| (15) | డిటో | డిటో | 205-2 | ,, | 1—24 రు. 2480 |
| (16) | జిరాయితీ | డిటో | 260-6 | ,, | 1—02 రు. 2040 |
| (17) | డిటో | డిటో | 335-1 | ,, | 0—78 రు. 1560 |
| (18) | డిటో | డిటో | 260-5 | ,, | 0—36 రు. 720 |
| (19) | డిటో | డిటో | 210-3 | ,, | 1—22 రు. 2440 |
| (20) | డిటో | డిటో | 204-2 యం 1—06 ట్లులో | ,, | 0—54 ట్లకు 1080 |

హద్దులు:- [తూ-పు] బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి వగైరాల భూమి [ద] కట్టా సత్తిరాజు వగైరాల భూమి [ప] యీ నెంబరులో రాయుడు నాగరత్నంభూమి పేరూరు గ్రామము తాలూకు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| (21) | ప్రతి పల్లం రివిజన్ సర్వే నెం. 339-3 పూరా | | | | 1—36 రు. 3400 |
| (22) | ప్రతి కెల్లుగెడ్డ గ్రామం తాలూకు జిరాయితీ పల్లం రివిజన్ సర్వే నెం. 27-1 రు పూరా | | | | 0—62 రు. 1550 |
| (23) | డిటో | డిటో | నె 27-2 రు | | 0—62 రు. 1550 |
| (24) | డిటో | డిటో | నె 27-3 A | | 0—10 రు. 250 |
| (25) | డిటో | డిటో | నె 204-2 రు | | 1—08 |

చెక్కుబడి హద్దులు:- [తూ] అల్లూరి సూర్యరాజుగారిభూమి [ద] ఆనలు మినహా [ప] కట్టా సత్తిరాజు వగైరాలభూమి [ఉ] రుద్రరాజు నారాయణరాజుగారి భూమి. యీ హద్దుల మధ్య యం 1-08 ట్లులోను అల్లూరి సూరయమ్మగార్కి విడదల యిచ్చిన యం 0-75½ ట్లు గాక మిగతా 0—32½ రు. 800

భూములున్నూ, అందలి నానాఫల వృక్షములు, మామూలు మార్గములు యీవత్తు యీజిమెంటు హక్కులు సహా.

—గిడుగు సూర్యనారాయణ - వాది అడ్వకేటు.

# నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

## కేంద్రమంత్రి శ్రీ రావు

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖామాత్యులు డాక్టరు కె. ఎల్. రావు ఈనెల 22 తేది ప్రాంతంలో నెల్లూరుకు వచ్చి, థర్మల్ స్టేషనును సందర్శించి, తిరుగా అరోజే పోతారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారికి వ్రాసిన ఉత్తరంవల్ల యిది వెల్లడి యైనది.

శ్రీ కె. ఎల్. రావు రాకసందర్భంలో రైతుముఖ్యుల సమావేశంఒకటి యేర్పాటు చేసి, సోమశిలప్రాజెక్టువిషయం విన్నవించే ప్రయత్నం జరుగుతున్నది.

## మంత్రి శ్రీ నరసింహారావు

ఆంధ్ర న్యాయ, సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు మద్రాసుకు పోతూ, 4 తేది రాత్రి నెల్లూరులో ఆగారు. వారు 5 తేది వుదయం వస్ క్రైలును నంద ర్శించి; అనారోగ్యంతో డాక్టరు వై. నారా యణయ్య నర్సింగ్ హోంలో చికిత్సపొందు తున్న శాసన సభ్యుడు శ్రీ బి. సి. కొం డయ్యగారిని పరామర్శించి వచ్చారు. తర్వాత పత్రికాప్రతినిధులతో దాంపేపు ముచ్చటించారు. నెల్లూరులో తెలుగువైగా పత్రికలున్నవనివిని విస్మయాన్ని ప్రకటిం చారు. స్థానికపత్రికలనిర్వాహణ, శీర్షికలు మున్నగు అనేకవిషయాలనుగూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు మున్నగు అభివృద్ధికార్యాలకు సంబంధించి సమాచారశాఖ అందజేస్తున్న ప్రత్యేక వ్యాసాలను యెంతవరకు వుపయోగించు కుంటున్నది విచారించారు.

కలెక్టరు శ్రీ రాజగోపాల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ప్రభృతులు మంత్రిగారిని కలుసుకున్నారు. పత్రికా ప్రతినిధుల గోష్ఠి అనంతరం ఉ. 10 గంటలకు మంత్రిగారు కారులో మద్రాసుకు బయలుదేరిపోయారు. వారితోటి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారుగూడా వుండినారు.

## వి.ఆర్. స్కాలర్ షిప్పులు

శ్రీ పెన్నేపరపు రామరెడ్డిగారు పాంకే టిక విద్యలకు పోయే ప్రతిభావంతులైన వి. ఆర్. కాలేజి విద్యార్థులకై షిప్పులు చేసిన రూ 25,000 ల నిధి ఆదాయమండి, ప్రతిసంవత్సరం వలెనే ఈ సంవత్సరం గూడా స్కాలర్ షిప్పులు యిస్తారు. ఇంజ నీరింగు, మెడిసిన్, వెటరినరి, పాలిటెక్ని క్కు వగైరా సాంకేతిక కళాశాలలో చదువుతున్న మంచిమార్కులు వచ్చిన వి. ఆర్. కాలేజి పాతవిద్యార్థులు స్కాలర్ షిప్పులకై ప్రిన్సిపాల్ గారి పేర దర ఖాస్తులు పంపుకోవచ్చు.

## పేదవిద్యార్థి ఉచితజ్ఞత

శ్రీ మేనకూరు వరదారెడ్డిగారు పిలా పేదవిద్యార్థుల నిధినుండి చేసేసహాయాన్ని పొంది, బుచ్చిరెడ్డిపాలెంలో చదివి, తర్వాత ఇంజనీరింగు డిప్లొమా సంపాదించుకొని, ప్రస్తుతం హైదరాబాదులో వుద్యోగం చేసు కుంటున్న శ్రీ ఆర్. కృష్ణంరాజు తాను బుచ్చిలో పొందిన సహాయధనాన్ని శ్రీ వరదారెడ్డిగారికి కృతజ్ఞతా పూర్వకంగా పంపుతూ ఈ విధంగా వ్రాశారు—

"పేదవిద్యార్థుల నిధిద్వారా నాకులభిం చిన ఉచితవేతనము రూ 45 లు తిరిగి ఆ నిధికి యివ్వగలఅవకాశము దేవునికృప వలన కలిగినది. అది నావంటి పేదవిద్యా ర్థులకు వినియోగపడగలదని ఆశించు చున్నాను".

మొత్తం చిన్నదైనా, శ్రీ కృష్ణంరాజు గారి వుచితజ్ఞత అదర్శప్రాయమైనది. ఇత రుల సహాయంతోచదువుకొని వృద్ధికివచ్చే విద్యార్థులు, ఈవిధంగా తాముపొందిన సహాయాన్ని ఆ సంస్థలకు యిచ్చివేయడమే గాక, తాము స్వయంగా ఒక పేదవిద్యార్థి నైనా చదివించగలిగితే తమఋణం ధన్య మవుతుంది; తమవలనే పేద విద్యార్థులు కొందరు అభివృద్ధికివచ్చే అవకాశముం టుంది.

ఇదివరలో ఇంజనీరు శ్రీ పి. నారా యణరెడ్డి ఈ మార్గాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు శ్రీ కృష్ణంరాజు దానిని అనుస రించారు. వారికి మా అభినందనలు.

## రైలుపట్టాలమీద శవం

పొతిరెడ్డిపాలెంవాసి, 19 ఏండ్ల అవి వాహిత యువకుడు కొట్లా వెంకటరమణా రెడ్డి శవం, పెన్నకు ఉత్తరంగావున్న రెవల్ క్రాసింగుకు దక్షిణంగా రైలుపట్టా లపై పడివుండగా 1 తేది కనుగొనబడింది. అతను 31 తేది రాత్రి మధ్యరిలో? కలిసి

## చిన్మయానంద ఉపన్యాసాలు

### విద్యామంత్రిచే 17 తేది ప్రారంభోత్సవం

శ్రీ స్వామి చిన్మయానందగారి ఉప న్యాసాలు నెల్లూరు పురమందిరంలో రోజూ సా. 6-30 నుండి 8-00 వరకు, ఈ నెల 17, 18, 19, 20 తేదీలలో జరుగును.

తొలిరోజు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు ఈ ఉపన్యాస కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

అపూర్వమైన ఈ ఆధ్యాత్మికోప న్యాసాలను తప్పక వినవలసిందిగా శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ పి. వి. సుబ్బారెడ్డిగారలు ఆహ్వా నిస్తున్నారు.

నెల్లూరుకు సినిమాకు పోయాడని, కాని మరురోజు వుదయం అయినప్పటికీ తిరిగి వచ్చి, తన కుమారుడు రాకుండటంవల్ల, ఆ యిరువురిని అడుగగా, రమణారెడ్డి తమతో తిరిగి రాలేదని చెప్పారని, అను మానంతో అతనిని వెదుకుతూ పోతుం డగా, రైలుపట్టాలపై శవంపడి వున్నదని తెలిసి అచ్చటకుపోయిచూడగా అది తన కుమారుని శవంగానే వుండినదని, ఇది ఆత్మహత్యగాదని, గ్రామకక్షలవల్ల గిట్టని వారు తన కుమారుణ్ణి హత్యచేసి రైలు పట్టాలపై పడవేసి వుంటారని, నదరు రమణారెడ్డితండ్రి వెంకురెడ్డి పోలీసుకు రిపోర్టుచేసినట్లు తెలుస్తున్నది.

"నీళ్ల వల్లమెరుగు. నిజము దేవుడెరుగు"

## హెడ్ మిస్ట్రెస్ పై తుఫాను!

31 తేది శ్రీ పేరూరు లక్ష్మణగుప్త గారి అధ్యక్షతన జరిగిన నెల్లూరు మునిసి పల్ కౌన్సిల్ సమావేశంలో, మునిసి పల్ గరల్స్ హైస్కూలు హెడ్ మిస్ట్రెస్ కుమారి సీతారామమ్మపై పెద్ద తుఫాను చెలరేగింది. శ్రీ ఎస్. కె. వేలు ఈ హెడ్ మిస్ట్రెస్ వ్యవహారాలపై చర్చను ప్రారం భించారు. శ్రీ పుట్టాబలరామరెడ్డి బలపరు చున్నారు. ప్రతిపక్ష ప్రముఖుడు శ్రీ వి. అనంతరామయ్య వృద్ధికి రావలసిన విద్యా ర్థినులుండే సంస్థలో ఈ వాతావరణం అనుచితమన్నారు. అందరూకలసి విచా రణ జరపవలసిందని, దానికంతేముందు ప్రధానోపాధ్యాయినిని సస్పెండు చేయ వలసిందని కోరారు. తమకు యింతవరకు వ్రాతపూర్వకంగా ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు నుండిగూడా విచిత్రమైన నివేదిక అంద లేదని కమిషనర్ శ్రీ ఈ. నరసింహస్వామి గారు చెప్తూ, కౌన్సిలర్లు ప్రస్తావించిన విష యాలను స్కూళ్ల ఇన్ స్పెక్టరుతోకలసి విచారణ చేయగలనని హామీయిచ్చారు.

ఈ స్కూలు ఉపాధ్యాయినులలో రెండు వర్గాలుంటూ, వివాదాలువస్తూ, ద్వేషాలు రగులుతూ, కడకు మొన్న దేహ శుద్ధిచేసుకోవడం వరకు పరిస్థితులు విష మించాయట. ఈ తగాదాలు ఈనాటివి గావు, చాలరోజులనుండి వినబడుతున్నవి; కాని ఇప్పటివలె ప్రాధాన్యం వహించడం గాని, కౌన్సిల్ చర్చకు రావడంగాని, రభస వచ్చేంత దాంకా ఇంతవరకు జరగలేదు.

కౌన్సిలర్లలోనే హెడ్ మిస్ట్రెస్ ను సమ ర్థించేవర్గం ఒకటి; విరోధించేవర్గంఒకటి వున్నవి. అట్లనే హెడ్ మిస్ట్రెస్ కు ఇదివరి వరకు అభిమానపూర్వకంగా, అండగా వుండిన రాజకీయనాయకులు, కొన్ని కార ణాంతరాలవల్ల ప్రతికూలించినారు. విట

న్నిటి సమష్టిఫలితము దురదృష్టవంతురా లైన ఆ ప్రధానోపాధ్యాయినిని ఒక్కసారి ముట్టడిస్తున్నది.

ఈ హెడ్ మిస్ట్రెస్ నుగూర్చి మేము విమ ర్శించలేదు మా మిత్రులైన ఒక కౌన్సిలరు మమ్ములను అపార్థం చేసుకున్నట్లున్నది. లోటుపాట్లుంటే యెవరినైనా విమర్శించ వలసిందే; అందులో మొగమోటాలకు, మెత్తదనానికి, సిఫారసులకు తావుండ గూడదు. ఆ విషయంలో మేమెప్పుడూ వెనుకాడము. కాని అన్నిస్కూళ్లలోవుండే సామాన్యమైన లోపాలకు, ఆ స్కూళ్ళ ప్రస్తావనలేకుండా, అన్యకారణాలతో ఒక్క రిపైనేమాత్రం ధ్వజమెత్తడం జరుగుతుంటే, దానికితోడు నాలుగు రాళ్ళు వేయుటకు మాకు మనస్కరించలేదు. మునిసిపల్ గరల్స్ హైస్కూలు హెడ్ మిస్ట్రెస్ కు సంబం ధించి, అనాడు ఈనాడుగూడా మా వైఖరి ఇదే.

కుమారి సీతారామమ్మలో లోటుకం తక్కువగా వున్నట్లు, ఇతరుల అనుభవాన్ని బట్టి తెలుస్తుంది. ఈ ప్రయోగంలో, ప్రజలకు సంబంధంగల సంస్థలకు అధ్యక్ష్యం వహించేవారికి వుండవలసిన ప్రధానగుణం యిది. ఈ అనుభవాన్ని బట్టియైనా ఆమె అది నేర్చుకొని, సహోపాధ్యా యినులతో సామరస్యంగా, ఇతరులతో సౌమ్యంగా వ్యవహరించడం అలవరచు కోవడం బాగుంటుంది.

## నెల్లూరులో 'మాస్కో పెకింగ్' ఘర్షణ

అవ్వాలమంజూరు విధాన పరిశీలనకు 1 తేది సమావేశమైన నెల్లూరు అర్బన్ బ్యాంకి జనరల్ బాడీ సమావేశంలో; అధ్య క్షుడు అనంతరామయ్య—పుట్టా నాగిరెడ్డి (డాక్టరు రామచంద్రారెడ్డి వర్గం) వర్గాలు తిట్టుకొని, కొట్టుకొని, కడకు పోవరకు ప్రయోగ సన్నాహం (ప్రయోగించుకో లేదని హాజరైన ఒకరన్నారు) వరకుపోయి గందరగోళంతో సమావేశం వాయిదా వేయబడి, అంతా అయిపోయినతర్వాత పోలీసుదిగడంవరకు పరిస్థితి తీవ్రతరంగా పరిణమించింది.

అప్పులు వరుసక్రమాన్ని బట్టి గాకుండా, అవసరమైన పరిస్థితులలో అలాంటి సందర్భాలను గమనించిగూడా మంజూరు చేయాలనే తీర్మానాలను ఇరు వర్గాలవారు ప్రత్యేక ప్రత్యేకంగా ప్రవేశ పెట్టడం, అధ్యక్షుడు అవి ఏకగ్రీవంగా ఆమోదింపబడినట్లు ప్రకటించడం (అధ్య క్షుడు ఆ తీర్మానాలను ఆమోదించవలసిం దిగా సభ్యులను కోరలేదని, సభ్యులు తమ ఆమోదాన్ని తెల్పలేదని, అధ్యక్షుడు తర్వాత వ్రాసుకున్నాడని బ్యాంకు డైరె క్టర్లలోఒకరైన శ్రీ ఆర్. ఎల్. రెడ్డి చెప్తు న్నారు.); తర్వాత శ్రీ ఎబి. కాంతారావు గారు ప్రతిడైరెక్టరు సిఫారసుచేసే రెండు అప్పులను మంజూరు చేయాలని ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని అధ్యక్షుడునిరాకరించ డంతో గందరగోళం ఏర్పడి, ఇరువర్గాలు ఘర్షణపడినవి.



## శ్రీ బి. వెంకటసుబ్బారెడ్డి

బి. ఇ. (ఎలక్ట్రికల్) ఆనర్సు.

20 సంవత్సరాల చిరుతప్రాయంవనే కాకినాడ కళాశాలలో బి. ఇ. (ఆనర్సు) పట్టంపొంది, వున్నతవిద్యకై అమెరికాలోని ఇలినాయిస్ విశ్వవిద్యాలయంలో చదువు టకు 1 తేది అమెరికాకు బయలుదేరి పోయారు. శ్రీ వెంకటసుబ్బారెడ్డికి, శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి వగైరా గూడూరు ప్రముఖులనేకులు మీనంబాకం విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

శ్రీ వెంకటసుబ్బారెడ్డి, గూడూరు రైతు ప్రముఖుడు శ్రీ బొమ్మిరెడ్డి రమణా రెడ్డిగారి కుమారుడు.

విపులా కమ్యూనిస్టుపార్టీ అనంత రామయ్య-డాక్టరు రామచంద్రారెడ్డి వర్గా లుగా చీలిపోయి, అంతరంగికంగా ఘర్షణ పడుతూ, తమ బలాబలాల నిర్ణయానికి అప్పుడప్పుడు అర్బన్ బ్యాంకును వేదిక చేసుకుంటుంటాయి. దాని పర్యవసానమే మొన్నటి బహిరంగ అసభ్య వ్యవహారం. ఇందులో అనంతరామయ్యవర్గం మాస్కో అనుచరులని, డాక్టరువర్గం పెకింగుభక్తులని ప్రతీతి. మొన్నటిసమావేశంలోగూడా అనంత రామయ్య వర్గీయుడొకరు, డాక్టరు వర్గీ యుణ్ణి చైనా ఏజంటుగా నిందిస్తూ "కేక వేశాడటగూడా! మొత్తానికి అర్బన్ బ్యాంకు. వారు ఏ వర్గంవారుగాని—కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టు అభిమానులకు బాగావుప యోగపడుతున్నట్లున్నది. బ్యాంకు కమ్యూ నిస్టుల హస్తగతం గాకముందు ఓవరు డ్యూలు నూటికి 60 అయితే, ఇప్పుడు 90 పాళ్లని ఒక డైరెక్టరు అంటారు. అయితే తనకు, తనమిత్రులకు, అభిమానులకు సంబంధించిన విషయాలలో తప్ప, శ్రీ అనంతరామయ్య బ్యాంకు పాలనలో అను ష్ఠానదోషానికి దిగడట.

పదహారేళ్ల సంపూర్ణ అధికారంలో కాంగ్రెస్ లో కొంత అవినీతి ఏర్పడడం, అసహజంగాదు; కాని అధికారంలేకుండానే,

—కొరవ 7-వ పేజీలో


సంపూర్ణ

రామేశ్వరయాత్ర

వివరములకు :-

సీతారామ యాత్రా స్పెషల్

తిరుపతి - చిత్తూరుజిల్లా.



**BUY PHILIPS LAMPS AT RIGHT PRICES**

| | |
|---|---|
| "CLEAR LAMPS" | |
| 15 Watt | Rs. 1—25 |
| 25 Watt | 1—25 |
| 40 Watt | 1—44 |
| 60 Watt | 1—56 |
| 100 Watt | 2—00 |
| 150 Watt | 3—50 |
| 200 Watt | 5—12 |
| "ARGENTA LAMPS" | |
| 60 Watt | 1—75 |
| 100 Watt | 2—25 |
| 4 Ft. Fitting complete with Philips accessories including tube. | 27—85 |
| 4 Ft. Floorescent Tube | 9—69 |
| 2 Ft. do | 7—81 |
| 20/40 Watt starters | 1—35 |

SALES TAX EXTRA


Stockists : Phone : 78.

SAI NATHAN & Co.,

NELLORE.



అశోకా రాయల్ టాల్కం పౌడర్ డీలక్స్




నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరి మళానికి, వేలాది సినీ తారలు, సౌందర్య వతులు ఈ అపూర్వ మైన రాయల్ టాల్కం పౌడరుడీలక్సును ఉప యోగించి, వారి సౌం దర్యమును పెంపొం దించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు, 35, నైనియప్పనాయక్ వీధి - మద్రాసు-7.

ప్రొప్రైటర్:- రామా ఏజన్సీస్ - నెల్లూరు.

# మరణాలు

## మనుబోలు రంగారెడ్డి

గూడూరు పట్టణ రైతు ప్రముఖుడు, పంచాయితీ మాజీ అధ్యక్షుడు, తాలూకా ల్యాండు మార్టిగేజిబ్యాంకి ఉపాధ్యక్షుడు అయిన శ్రీ మనుబోలు రంగారెడ్డి 3 తేది రాత్రి 12 గంటలకు హృదయబలహీనమై హఠాత్తుగా మరణించారు. అర్ధరాత్రి 11 గంటలవరకు చీరారెడ్డి పల్లెలో సిటి పంపకం విషయం రైతులతో చర్చించి, ఇంటికివచ్చి భోజనంచేసిన కొద్దిసేపటికే గుండెపోటు రావడం, వెంటనే అసువులు గోల్పోవడం జరిగింది. మరుసటి ఉదయం గూడూరులోని పెద్దలు, పిన్నలు వందలాదిగావచ్చి రంగారెడ్డిగారి పార్థివ కాయాన్ని దర్శించారు.

రంగారెడ్డిగారికి అర్ధాంగి, ఐదుగురు కుమార్తెలు వున్నారు.

## జానకిరాం నాయుడు

1923 లోనే మైకావ్యాపారంలో దిగి, విశేషానుభవాన్ని గడించి, మైనింగు పరిశోధనలో ప్రవీణుడుగా పేరుపొందిన శ్రీ రాళ్లపల్లి జానకిరాంనాయుడు, 2 తేది రాత్రి గూడూరులో, తన 80 ఏట కాలధర్మం చెందారు. గూడూరులోని జానకిరాంపేట కాలనీ వారిచే, వారి పేరుతో ఏర్పాటు చేయబడింది. శ్రీ జానకిరాం నాయుడు విదేశాలలో సంచరించినవారు; అనేక ధర్మకార్యాలు చేసినవారు.

## పొన్నలూరు కోటమ్మ

శ్రీ పొన్నలూరు రమణారెడ్డిగారి ధర్మపత్ని శ్రీమతి కోటమ్మ క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలైవుండి, నెల్లూరులో తన అల్లుడు డాక్టరు పి. సి. రెడ్డిగారి నర్సింగ్‌హోంలో 1 తేది స్వర్గస్తురాలైనది. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలువున్నారు. చిత్రనిర్మాత శ్రీ వసంతకుమారరెడ్డి, వాహినీ మహల్ నిర్మాత శ్రీ కోదండరామరెడ్డి సోదరులు ఆమె పుత్రులే.

## తొండమనాటి సుబ్బమ్మ

గూడూరు మైకా సంపన్నుడు, కీర్తిశేషుడు తొండమనాటి పోలయ్యనాయుడు భార్య సుబ్బమ్మ గత 30 తేది పరమపదించింది. దాతృత్వంలో పోలయ్యనాయుడు, సుబ్బమ్మగారలు శాశ్వతకీర్తిని గడించినవారు.

పై కుటుంబాలవారికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

---

## శ్రీ అల్లూరి

(మొదటి పేజీ తరువాయి)

నేమును ఆహుతిచేసుకున్నాడు.

1913 జనవరి 28 తేదిన పశ్చిమ గోదావరి జిల్లా చినమూరుగ్రామంలో జన్మించారు. తల్లి, తండ్రులు, పుత్రుని రాజకీయాన్నతిని చూచి గర్వించిన ఆ కండ్లతోనే కుమారుని అంతిమయాత్రనుగూడా వారిరువురు శోకతప్త హృదయంతో వీక్షించవలసివచ్చింది. తల్లి, దండ్రులు, భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు అశేష బంధుజనమును శోకసాగరంలో ముంచి జీవిత యాత్రను చాలించిన అల్లూరి 1930 నాటికే రాజకీయరంగంలో, స్వాతంత్ర్య పోరాటంలో ప్రవేశించి, అనేక పర్యాయములు దీర్ఘకాలం కారాగారవాసమును అనుభవించారు. అతివాదిగా, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా 1938–42 మధ్యకాలంలో అకాలపు ఆంధ్రయువలోకానికి అగ్రనాయకుడుగా వెలుగందిన అల్లూరిని ఆంధ్ర బాలుబ్యునుగా పేరుగాంచిన కీ॥ శే॥ కళా వెంకట్రావుగారు జైలు సహచర్యకాలంలో (1942–44) కాంగ్రెస్ వాదిగా, గాంధేయ పోషకిస్టుగా మార్చగల్గారు. నాటినుండి, ఆంధ్ర రాజకీయరంగంలో కళావారి అష్టానుచరులుగా, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అల్లూరి ద్వయం కృష్ణార్జునవలె ఒక్కటిగా రాజకీయ యాత్రను సాగించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు, విశాలాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి పట్టాభిషిక్తుడు కావడానికి శ్రీ అల్లూరి అనన్యరీతితో తోడ్పడ్డారు. తాను అప్పట్లో మంత్రిపదవిని కాంక్షించనేలేదు. సంస్థాగతసేవనే కోరుకున్నారు. తత్ఫలితంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులై, ఆ తర్వాత అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శియై, మూడు సంవత్సరాలకే తిరిగి రాష్ట్ర రాజకీయ రంగంలోకి రా నిశ్చయించుకోవడం జరిగింది. సంజీవరెడ్డి–అల్లూరిలమధ్య యీ మధ్యకాలంలో మూడవ కంటికి తెలియకుండా రగుల్కొన్న వైమనస్యాల ఫలితంగా, సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా వెళ్ళిన సమయంలో ముఖ్యమంత్రిత్వం అల్లూరికి దక్కక సంజీవయ్యను వరించింది. నాటి నుండి ఆంధ్ర రాజకీయభారతంలో అర్జును డల్లా, కర్ణుడుగా ప్రస్తుత రాజకీయ పరిణామాలకు కారణభూతుడయ్యాడు.

రాష్ట్ర రాజకీయాలు రక్తికట్టుతూన్న యీ తరుణంలో అల్లూరి అస్తమయం "వామపక్షీయులము" అనుకునే ఆంధ్ర కాంగ్రెస్‌వాదులకు అత్యంత నష్టమును చేకూర్చింది.

శ్మశానవాటికలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి "వీరోచితంగా మృత్యువుతోగూడా పోరిన ధీరుడు"గా అల్లూరిని అభివర్ణించారు. ముఖ్యమంత్రికి మాటలు పెకలటం లేదనిపించింది అక్కడ ఆయన ప్రసంగాన్నిచూస్తే. వారి తర్వాత మాట్లాడిన వారిలో శ్రీ పి.వి. రాజుగారు తమ ప్రసంగంలో, సమయానసమయోచితమునైనా గమనించక 'విజయసాధన' లాంటి అపశృతులను పలటం అంత సముచితమని పించుకోలేదు.

అల్లూరి మరణానికి సంతాపం తెల్పుతూ దేశం నలుమూలలనుండి సానుభూతి సందేశాలు వస్తున్నాయి. సంతాపసూచకంగా గాంధి భవనంలోని కాంగ్రెస్ కార్యాలయానికి నిన్నటిదినమే సెలవు ప్రకటించారు. కాంగ్రెస్ పతాకను విచారసూచకంగా సగమెత్తుకు దించారు.

---

## నెల్లూరు ఘుచ్చట్లు

(6 పేజీ తరువాయి)

ఒక చిన్నబ్యాంకి పెత్తనం కమ్యూనిస్టుల చేతికి చిక్కితే ఎంత స్వారస్యంగా నడుస్తున్నదో చూడండి. కాంగ్రెసును తిడుతూ, కమ్యూనిస్టుల రాజ్యంకోరకు కలలుగనే అమాయక ప్రజలు దీనిని గమనించడం అవసరం.

## కమ్యూనిస్టుల చేతిలో అనాధ బాలురు!

ఉదయంపూట తమకు ఏమీ ఆహారం యివ్వడంలేదని శ్రీ మలకు వెంగన్నమీద కినిసి, నెల్లూరు అరుంధతీ బాలురు కమ్యూనిస్టు నాయకులు డాక్టరు జి. శేషారెడ్డి, శీతారం కృష్ణయ్యగారల నాయకత్వాన వీధులవెంటపూ రేగుతూ, కలెక్టరుగారికిమొర పెట్టుకోబోయారు; కలెక్టరుగారు విద్యార్థులను దగ్గరచేరనివ్వకుండా; డాక్టరు శేషారెడ్డి, కృష్ణయ్యగార్లను పిలిచి, చదువుకొనవృద్ధికిరావలసిన విద్యార్థులను, తమరాజకీయ స్వార్థాలకు ఈవిధంగా పెడమార్గాన పెట్టి వారికి ద్రోహంచేయవద్దని హితవు చెప్పిపంపారని తెలుస్తున్నది.

పట్టయ్యగారి హరిజనహాస్టల్‌లో గూడా అవ్యవస్థపు ఈవిధంగానే కమ్యూనిస్టుల ప్రవేశముంటున్నది. ఇందుకూరుపేట హై. ఎం. సి. పి., కొరిమెర్ల సంక్షేమహాస్టళ్లకు గూడాఎర్ర గాలి సోకినట్లుంది. లోపాలుంటే చెప్పవచ్చు, సరిదిద్దించవచ్చుగాని; నమ్మి లకు హర్తాళ్ళకు పేదవిద్యార్థులనుదింపి, వారి భవిష్యత్తును అంధకారంచేయడం ఘోరంగావుంటుంది. కమ్యూనిస్టుమిత్రులు తమ బాలికానుండి యిటువంటి సంస్థలను తొలిగిస్తే, ధన్యవాదములు చెప్తాము.

తన విద్యార్థులు తనమీద తిరుగుబాటు చేసారని ఆగ్రహపడకుండా; వారి అసంతృప్తిని సానుభూతితో గమనించి, వారి కోర్కెలను ప్రేమతో తీర్చుటకు ప్రయత్నించవలసిందిగా శ్రీ వెంగన్నగారిని కోరుతున్నాము.

## కప్పరాళ్ళతిప్ప కేసులో జీవిత ఖైదు

15-1-62 తేది కుందాల కృష్ణయ్యను హత్యచేసారని బొచ్చు రమణయ్య, బొచ్చు దావీదు, కావేటి రాములుపై మోపబడిన నేరాన్ని, జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజుగారు విచారించి; రమణయ్యకు జీవితఖైదు, దావీదుకు 3 ఏండ్ల కఠినశిక్ష విధిస్తూ 5 తేది తీర్పుచెప్పారు. మూడవ ముద్దాయి రాములకు యిదివరకే శిక్ష విధించివున్నారు.

. 1-5-61 తేది జరిగిన కుందల పీరయ్య హత్యలో, 15-1-62 లో హత్యగావింపబడిన కృష్ణయ్య తదితర 13 మంది ముద్దయిలట.

పై కేసులో ప్రాసిక్యూషనుకు శ్రీ జి. సారంగపాణి; ముద్దయిలపక్షంగా శ్రీ బత్తిన వెంకటరమణారెడ్డి, శ్రీ సుందరరాజాగారలు వాదించారు.

## ఫోర్జరీ కేసులో శిక్ష

కలివెలపాలెం శ్రీమతి వేవరం రామమ్మ తన ఆస్తినంతా, తన మైనరు కుమారునికి వ్రాసియిచ్చినట్లు ఒక ఫోర్జరీ దాఖ్యమెంటును సృష్టించాడని ఇసనాక వెంకటరమణారెడ్డిపై వేబడిన ఆరోపణను, అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ ఎం. రామమూర్తి రాజుగారువిచారించి, రమణారెడ్డికి వారం రోజులశిక్ష, రూ 500 లజరిమానా విధిస్తూ గత 26 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసులో—ఫోర్జరి డాక్యుమెంటు సాక్షులైన నాగలపాటి దశరథరామరెడ్డి, ఇసనాక శంకరరెడ్డి; గుర్తింపు సాక్షియైన నేలటూరు రమణయ్యలపై కేసుకొట్టివేశారు.

ఈ కేసులో ప్రాసిక్యూషనకు శ్రీ సారంగపాణి; నలుగురు ముద్దయిలకు వరుసగా టి. రామమూర్తి, వి. శేషాచలం, పి. వి. నరసింహరావు, జి. జయపాల్ గారలు న్యాయవాదులుగా పనిచేశారు.

## హొటల్ మంజు

హోటల్ యాజమాన్యంలోగూడాఆసక్తిగలవ ప్రవాసంగల శ్రీ కరవళ్ల రామచంద్రారెడ్డి(చిన్నారెడ్డి),పొన్నలగడ్డవారి వీధిలో, పూర్వం ప్రీమియర్ బ్యాంకివున్న భవనానికి ఆధునికంగా రూపురేఖలుదిద్ది, అందులో హైక్లాస్ మాంసాహార భోజనహోటలును ప్రారంభించి, భాద్రపద బహుళ విదియ (5 తేది) అమృత ఘడియలలో, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారిచేత ప్రారంభోత్సవం జరిపించారు.

స్థాయి తగ్గకుండా నిర్వహిస్తే, నెల్లూరులో ఇలాంటి మాంసాహార భోజనశాల బాగ విజయవంతమయ్యే అవకాశమున్నది. హోటల్ "మంజు" మాంసాహారులకు రుచ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని; శ్రీ చిన్నారెడ్డికి విశేష లాభాలను చేకూర్చుగాక!

---

## గతవారం విశేషాలు

(2వ పేజి తరువాయి)

మొత్తానికేంద్రంలో క్యాబినెట్‌హోదాగల మంత్రులసంఖ్య ఒక్కసారి 17 నుండి 9 కి పడిపోయింది. క్రొత్తవారెంతమందికి అవకాశముంటుందో తెలియుటలేదు. ఒక్క డాక్టరు పేరుమాత్రం వినబడుతున్నది. అస్సాం లేబరుమంత్రి కె. పి. త్రిపాఠి గూడా కేంద్రమంత్రి కావచ్చునంటున్నారు. ఉత్తరప్రదేశ్‌నుండి ఒకరు తప్పక తీసుకోబడతారు.

## పార్లమెంటరీబోర్డు

ముఖ్యమంత్రుల రాజీనామాలు ఆమోదింపబడిన ఆరురాష్ట్రాలలో ఈనెల 25 తేదిలోగా నాయకులఎన్నిక జరిగిపోవాలని కాంగ్రెస్‌పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది. ఆయారాష్ట్రాలలో నాయకులఎన్నికన మావేశానికి పర్యవేక్షకులుగా ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక పార్లమెంటరీబోర్డు సభ్యుణ్ణి నియమించింది. నాయకుణ్ణి పార్లమెంటరీబోర్డు నామినేట్ చేయడంగాకుండా, పార్టీమెజారిటీ నిర్ణయానికి వదలిపెట్టబడిందన్నమాట. ఇది అభినందనీయమైన విషయము.

ఆరురాష్ట్రాలలో ఒక్క మద్రాసు విషయమే వివాదరహితంగా, ఎవరు నాయకులైంది తేలిపోయింది. శ్రీ ఎం. భక్తవత్సలం ఇచ్చట నాయకుడుగా ఎన్నుకోబడుతాడు. ఉత్తరప్రదేశ్ పెద్ద సమస్యారాష్ట్రం. పార్టీలో తీవ్రమైన చీలికలున్నవి. ఇచ్చట ప్రధాని చెల్లెలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను తీసుకవస్తారా అనే వూహాగానాలు సాగుతున్నవి. తీహారువిషయం యేమీ బయటకు పొక్కడంలేదు. మధ్యప్రదేశ్‌లో సర్దార్‌పటేల్ అనుచరుడుగా, గట్టివాడుగా పేరుపొంది, ఒకప్పుడు మంత్రిత్వాన్ని నెఱపి, ఇటీవల అజ్ఞాతంలోవున్న శ్రీ డి. పి. మిశ్రా నాయకుడుగా ఎన్నుకోబడవచ్చునంటున్నారు. ఒరిస్సాలో అసలు పట్నాయక్ పోగూడదనేవుద్యమమే ఇంకా ముగియలేదు. ఇచ్చట పట్నాయక్‌కు సన్నిహితుడు, ఉపముఖ్యమంత్రి అయిన శ్రీ మిత్రాకు ఈ అవకాశం లభింపగలదేమో చూడవలసివున్నది. ఒక్క కాశ్మీరు నాయకుని ఎన్నికమాత్రం పార్లమెంటరీబోర్డు తేదీనిర్ణయించలేదు. ఇచ్చట సిమ్యూనిస్టు అభిమానియైన సాదిక్, బక్షీసాహెబ్ సన్నిహితబంధువైన ఒకరిమధ్య పోటీ వున్నది.

కాంగ్రెసవాదుల అవినీతి ఆరోపణల విచారణకు పార్లమెంటరీబోర్డు మొరార్జీ–జగజీవన్‌రాం–కామరాజులతో ఒక వుపసంఘాన్ని నియమించింది.

## సుప్రీంకోర్టు తీర్పు

రక్షణశాసనం క్రింద నిర్బంధించబడినవారెవ్వరూ, రాజ్యాంగంలోని 14, 21, 22 సూత్రాలక్రింద తమ ప్రాథమికహక్కులకు భంగంకలిగినట్లు ఏ కోర్టులోను దావాలు వేయుటకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విషయంలో మహారాష్ట్ర, పంజాబు హైకోర్టులు యిదివరలోయిచ్చిన తీర్పులు న్యాయమేననిగూడా వెలిబుచ్చింది. ఒక్క అలహాబాదుహైకోర్టుమాత్రం తద్విన్నంగా తీర్పుయిచ్చింది.

---


### తణుకు డి॥ ము॥ కోర్టులో

పిలారు సబ్‌కోర్టు S. C. 81 of 59.
E. P. 18 of 62.

వెలమాటి శ్రీరాములు

—వాది–డిక్రీహోల్డరు.

పావడి సూర్యప్రకాశరావు

—ప్రతివాది–జడ్జిమెంటు డెటరు.

ప్రతివాది తాలూకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి పై కోర్టువారిచే 14-10-63 తేది పగలు 10 గంటల లగాయతు వేలం వేయబడును. గనుక పాడదలచినవారు పాడుకోవచ్చును.

— ఆస్తి షెడ్యూలు —

పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తా॥ నిడదవోలు సబ్ డివిజనులో చేరిన పసలపూడి గ్రామం తాలూకు బీరాయితీ వల్లం కొత్త సర్వే నెం 148/1 రు, య 1-61 స్థలం హామిస్సా, ఫలవృక్షములు సహా.

సర్కారుపాట రూ. 6000/- లు.

—వి. బాపిరెడ్డి. వాదిఅడ్వొకేటు.



## విటా-అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతరక్త ప్రదరము - బుతుశూలలు - బుతుబద్ధము - నడుమునొప్పి - నిద్రలేకుండుట - బలహీనత - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కు గా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50
12 .. రూ. 4-50

## సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు — నెల్లూరు.



మీరు ప్రతి నిత్యమూ నమ్మకంగా వాడతగినది.

## నేషనల్ కాఫీ పొడి వక్క పొడి

అన్ని షాపులలోను లభించును.

* * *

## నేషనల్ కాఫీవర్క్సు,

ట్రంకురోడ్డు—నెల్లూరు.


## హెచ్చరిక

గూడూరు తాలూకా, తిప్పవరప్పపాడు గ్రామ వాస్తవ్యురాలు, మెట్టా కృష్ణారెడ్డిగారిభార్య రోశమ్మ యిందువల్ల యావన్మందికి తెలుపడమేమనగా:-

నా భర్త యీమధ్య దుర్జనపడికులకు లోనయి, దుర్వ్యయములు చేయుచున్నాడు. కుటుంబ ఆస్తియందు నాకు, నా బిడ్డలకు హక్కువున్నది. యెవరైనా నా భర్తకు అప్పులు యిచ్చినా, ఆయనవల్ల విక్రయములు, మున్నగు వ్రాతలు వ్రాయించుకున్నా మేము గాని, మా కుటుంబ ఆస్తిగాని బద్ధులముగాము.

మెట్టా రోశమ్మ,

తిప్పవరప్పపాడు.

గూడూరు తా॥ - నెల్లూరుజిల్లా.

6-9-1963.

## ప్రకటన

నెల్లూరు తాలూకా, ఈపూరు మజరా, బూర్చు నాగలదొరువు కాపురస్తురాలు పేర్నేటి క్రిష్ణవేణమ్మ ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:-

నా భర్త పేర్నేటి బంగారురెడ్డి పురఫ్ బుజ్జిరెడ్డి తన సోదరుల దుష్ప్రలోభాలకు లోనై, మా కుటుంబ ఆస్తిమీద అప్పులు వున్నట్లుగా సృష్టించి, ఆస్తులను పరాధీనం చేయుటకు ప్రయత్నించుచున్నాడు. మా కుటుంబంమీద అప్పులులేవు. మాకు లోకులవల్ల రావలసిన బాకీలువున్నవి. నాకు మా కుటుంబ ఆస్తులమీద భరణము వగైరా హక్కులున్నవి. నాభర్త చేయనున్న నామకార్థపు బాకీలు, దాఖలల విక్రయాలు, యితర అన్యాక్రాంతములు, అగ్రిమెంట్లు వగైరాలు చెల్లనేరవు.

పేర్నేటి క్రిష్ణవేణమ్మ.

బూర్చునాగలదొరువు, 4-9-63 తేది.

# గ్రంథ సమీక్ష

## ఋతు ఘోష

రచయిత: శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ, డెమ్మీసైజు 64 పుటలు.

మూల్యము రూ. 2-00.

ఋతుఘోష శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ ఋతుషట్కము నధికరించి చేసిన పద్యరచనము. శరదృతు వర్ణనమున 5 త్రిపదలు, లయప్రధానముగా సీసపు ఎత్తుగడతో నడచిన 10 బంతుల గేయము; హేమంతమున ఒక్కసీసము వ్యావహారిక భాషలో వ్రాశారు. కడమ గ్రంథమంత యు గ్రాంథికము. శిశిరవేళ, వలపు, రాగము, వియోగి, అన్వేషి, నిరీక్ష అను కావ్యసంపుటిలో 25 వృత్తాలున్నవి. ఈసంపుటము కామినీకాముకుల ప్రణయ విషయికమైనది. దీనిని ఋతు ఘోష కు అనుబంధంగా చేర్చారు. మొత్తము ఈ కావ్యములోని పద్యాలు 90.

ప్రాచీన సంస్కృతకవులు ఋతువర్ణన చేశారు. కాళిదాసు ప్రత్యేకంగా ఋతుసంహార కావ్యమే రచించాడు. అనుక్త మాల్యదలో సాగినంత దీర్ఘ ఋతువర్ణన ఆంధ్ర ప్రబంధ మండలిలో మఱెచ్చటను కన పట్టదు. అంత మనోహరంగా ఋతువర్ణన చేసిన తెలుగుకవి లేడు.

కావ్యవస్తువు రసవ్యంజకము కావలె నన్న అది ఉదాత్తనాయకమైన రామాయణమువంటిదై యుండవలసియున్నను వర్ణనానిపుణుడగు కవి తన ప్రతిభానముచే వృత్త్యౌచిత్యాదులచే దేనినైనను రమణీయముగా రసపూర్ణముగా రచింపగాలును. కాని కథాకావ్యముల కున్నవ్యాప్తి దానికి లోకములో నుండుట కష్టము.

శ్రీ శర్మగారు పద్య విద్యాపరిణతులైన యువకవి. ఇంతకు ముందే "సా రా బు" మున్నగు పద్య కృతులను ప్రకటించి కీర్తిని కూర్చుకొన్న మనీషి. ఋతుఘోష ఆకృతిలో చిన్నదైనను గుణోత్కర్షచే పెద్దది. "ప్రత్యూషముల దిశాపాలబాగమ్ముల, కెందమ్మివిరిదాయ గీలుకొల్పు; కుసుమవేళల విశ్వకుహరాంతరము లందు, గుమ్మడి పూవన్నె గునురించు" ఈలా గ్రీష్మర్తువర్ణన పరమైన సీసము సాగుతుంది. "ఘనఘనాఘన గర్జావేదుమంటికా,టంకారములకుమంటాపథంబు" ఇత్యాదిగా వర్ష ర్తుగగనమును వర్ణిస్తాడు. "వర్షాగర్జిత మోఘమేఘపటలి"వంటి వృత్తములు ఓజోగుణప్రభావంగా నడుస్తాయి. "కమలాకంకణ కింకిణీక్వణములకా కం దర్పదర్పంబులకా", "గునగున సంచరించు వనికూనలు దానలు చెట్టసిరులకా, దిన ములుపుష్యకాలము గతించునుగాక", "చలిగాలిం జడివానలంబడి ప్రపంచంబెల్ల వల్లాజగా", "ఆమని మల్లికాకునుమ హారములిమ్ము" ఇట్టివి ప్రసాద మాధుర్యగుణ శోభితములు. ఈకవి ప్రతి ఋతువునందును నిర్ధనులైన గ్రామీణులపై సానుభూతి అగ్గలముగా చూపుతాడు. "ఆ కూలీవాడు కుటీరగర్భమున నాక్రోశించెదైన్యంబునకా", "బండలు లాగుచుకా బ్రతుకుబారము మోయు నభాగ్యకోట్లు, నా గుండెలలోన నగ్గి రగిలొల్పును తీవ్ర నిదాఘవేళలకా", "చలిలో కీదలకాథలకా దలచినకా శాంతింపగా సాధ్యమే?", "పండువెన్నెల రాదేలపంతగించి, చిరిగిపోయినచీరల జీర్ణ కుటికి", "ముంతగవచ్చె నీ శిశిరమూర్తి అనాదులపాలి మృత్యువై".

ఈ కృతిలో అక్కడక్కడా దర్శని యోహాలు ఆహోయనిపిస్తాయి. "ఈలోకము వృద్ధమూర్తియయిబొంగి శ్మశాన శ్మశాను కిలికానీకము చెంతజేరె" నట! "ఊరికావల పెనుమఱ్ఱిక్రింద నెలవంకయు దీప ముగా" పేదల పసిపాపలు పడున్నారట! "అంతములేని కాలపథమందొక ఒంటెల బారుపోలె" ఋతు జాలము సాగిపోవుచున్నదట! ఇట్టిచిత్రణములున్నవి.

ఈ కావ్యమున తఱచు ధ్వేదాద్యసమాసములు చూపట్టును. అవేమాత్రము రసావకర్షములు గావు. గులాబికేలి; ఖయాము హాయాము; డాళిలి అరలి—ఇట్టివి. i) ఈ కృతిలో అక్కడక్కడా చ్యుత సంస్కార దోషములుగలవు. జగజ్జేగియసాధ్యములు; కోకిలాభామాకంఠము; ప్రావృష ద్విగుణ రోషము; ప్రమోదరవళి; శిరిత యిడారి—ఇట్టివి.

ii) కొన్ని దినంధి దోషములు దొరలి నవి.

"ఈ మహోజలధులన్నిరారుణి మంధలంబు" లుక్యం శ్లేషానారి ప్రుతన్మ అని నన్నపార్యుడు సంశ్లేష నిషేధముచేసియుఁ దానే "అన్నిష్టసవలి" అని ప్రయోగించెను. ఇవి గణనీయములుగావు. "ఈ శూన్య లోకపు జముక యిడారి" అని ఈ కవి ప్రయోగించినాడు.

iii) ఛందోభంగములు ఒక కొన్ని— మారద్రగహాంత రాగత, మరుదిరప్రేమ, విశాల ప్రపంచ—వీటిలో సంయుక్తాక్షరము నకు ముందున్న లఘువు గురువుకాలేదు. ప్రసిద్ధాంధ్ర కవుల సిద్ధసమానములం దిట్టివి కానరావు.

iv) కొన్ని దోషయతిభంగదోషములు: (a) వీ……పాపీయ (b) ఇది… …రాత్రి (c) ఇంద్ర……కుంచలీ కరించు (d) ఒకనికి…… కల్లాకా (e) ఒడిగి……వదిలో—ఇట్టు హల్లుల యందలి స్వరములతో అచ్చులకు యతిమైత్రి కల్గించాడు.

"ఆవలకా, ఊదుగుల……… శయనించు"—ఇది బిందుయతిగాని అనునాసికాక్షరయతిగాని కాదు.

v) పలించు, నర్తించు, శయనించు, ఛేదించు, లిఖించు, అని మాతృవిధి ననుసరించి యేర్పడు రూపములకు తత్తద్వర్ణములు నర్ధితస్వరయుక్తములై యతిమైత్రి నెనయవలసి యుండగా (a) వీలెను… ముఖరించె (b) ఏ విరి……వికసించిన—అని విరతి గూర్చుట దోషము.

vi) ఒకకొన్ని పునరుక్తులుచూపట్టును: (a) మోహకల్లోలవీచిక (b) దువ్వలువ చీర (c) కాంతపటలి (d) దుకూల చేలములు (e) కాదంబినిమాల.

శ్రీ శర్మ రచనలో ప్రాచీన శ్రీనాథుల, నవీన విశ్వనాథుల పోలిక లొకకొన్ని యున్నను దోషముగాదు. అది సైజము. నంవా దిన్యో మేధావినాం బుద్ధయః రీతి నింతగా సాధించినవారు అరుదనుమాట మెఱమెచ్చులకు చెప్పినదిగాదు. ఈ కావ్యము పరికొత్తది. సాహిత్యప్రియులు శ్రీ పాన్నలూరు కోటారెడ్డిగారు కృతికర్తలై భాషాపోషణము చేయుట కొనియాడదగినది.

—మునిపల్లె కొండమాచార్యులు

## కోవూరు పంచాయతి టెండరునోటీసు

ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు 12-9-63 తేది సాయంత్రం 3 గంటల వరకు కోవూరు పంచాయతి యెగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేగాని పుచ్చుకొనబడును. సదరు టెండర్లు సదరు రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన కంట్రాక్టర్లముందు పరిశీలించబడును. సదరు పనులు యావత్తు 30-12-63 తేదిలోగా ముగించవలెను. టెండర్లు అంగీకరించినట్లు తెలిపిన వారంరోజులలోగా అగ్రిమెంటు వ్రాసియ్యవలెను. యితర విషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

| పని పేరు: | టెండరు మొత్తము | ధరావతు కట్టవలసిన మొత్తము |
|---|---|---|
| ( 1) నిక్కదుల్లావారి వీధిలోని కాలిబాపేరు ఎస్టిమేటు | 350/- | 20/- |
| ( 2) గమళ్ళపాళెంలోని కాలిబాపేరు ఎస్టిమేటు | 600/- | 30/- |
| ( 3) కొత్తూరులో 2/58 పోలునుంచి పడ్డపు కెనాలు వరకు రోడ్డు రిపేరు ఎస్టిమేటు | 700/- | 35/- |
| ( 4) హరిజనవాడ రేడియోరూముపద్ద RCC పైపువేయుట | 1000/- | 50/- |
| ( 5) పంచాయతి ఆఫీసు నుంచి కొత్తూరు రామమందిరం రోడ్డు రిపేరు. | 1100/- | 80/- |
| ( 6) బుర్లా రంగారెడ్డి యింటినుంచి హరిజనవాడ చెరువుమువరకు రోడ్డు రిపేరు. | 1400/- | 70/- |
| ( 7) కొత్తూరురోడ్డునుంచి G. N. T. రోడ్డు వరకు మెటల్ రోడ్డు ఎస్టిమేటు. | 550/- | 30/- |
| ( 8) హరిజనవాడ మొదటివీధి రిపేరు | 800/- | 40/- |
| ( 9) కొత్తరోడ్డు మొదటి దక్షిణపువీధి రిపేరు | 200/- | 10/- |
| (10) గమళ్ళపాలెం చిరియాలో పున్న రోడ్డ రిపేరు | 1800/- | 90/- |
| (11) గోపురంవీధి - శివాలయంవీధి రిపేరు | 350/- | 20/- |
| (12) వేమారెడ్డివారి వీధి రిపేరు | 250/- | 15/- |
| (13) వేగమ్రాతివారివీధి పగలురాల రిపేర్లు | 600/- | 30/- |
| (14) తూర్పు పంచాయతీ వాడ మెటల్ రోడ్డు ఎస్టిమేటు | 2000/- | 100/- |
| (15) బంగంవారివీధి మెటల్ రోడ్డు ఎస్టిమేటు | 1150/- | 60/- |
| (16) లింగాలంకాని రిపేరు ఎస్టిమేటు | 450/- | 25/- |
| (17) పూసూరువారివీధి కాని రిపేరు ఎస్టిమేటు | 260/- | 15/- |
| (18) పచ్చెంవారివీధి కాని రిపేరు ఎస్టిమేటు | 200/- | 10/- |

—మహమ్మద్ గౌసు మొహిద్దీన్,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - పంచాయతి - కోవూరు

## ఇదీ లోకవృత్తం

(5వ పేజీ తరువాయి)

యుగోస్లావియా, కమ్యూనిస్టు రాజ్యాల వ్యాపారకూటమియైన కోమికాన్‌లో చేరుతుందా? క్రుశ్చేవ్ ఎన్ని విధాల మురిపించినా, మార్షల్ టిటో మురుపలేదు. కారణం?

అప్పటికీ ఇప్పటికీ పవర్‌బ్లాకుల స్థితి మారలేదు. రెండూ కాస్త వైరుధ్యంమాని, సహజీవనం కోసం పూనుకుంటున్నవి. కాని, అది సహజీవనమేగాని పరస్పర జీవనంగాదు, వికజీవనం అనలేగాదు. మార్షల్ టిటో సహజీవనం నరేసంటాడు గాని, ఆయన సిద్ధాంతం అంతకు మించినది. అది బ్లాక్ రాహిత్యం. సర్వోదయ సిద్ధాంతమైన వర్గనిరాకరణకు పోలినట్టిది. వర్గసంఘర్షణను రెచ్చగొట్టడం గిట్టకున్నా, వర్గసమన్వయాన్ని సర్వోదయం కోరదు. వర్గరాహిత్యాన్ని, అందుకొరకై వర్గ నిరాకరణను సర్వోదయం అవలంబిస్తుంది. అట్లే బ్లాక్‌సహజీవనాన్ని టిటో అంగీకరిస్తాడు (తాత్కాలిక స్థితిగా)గాని, శాశ్వత బ్లాక్ వైరుధ్యాన్ని సహించడు. అట్లని బ్లాక్ సమన్వయాన్ని అపేక్షించడు, అతిలమించడు. బ్లాక్ రాహిత్యమనే స్థితిని పొందడంకోసం బ్లాక్‌నిరాకరణను ఆయన అవలంబిస్తాడు.

అట్టివాడు ఒక బ్లాక్‌కెందిన వ్యాపార కూటమితో మాత్రమే సంబంధాన్ని ఎట్లా కలిగివుంటాడు? కామన్ మార్కెట్ (పశ్చిమ యూరపువారిది), ఎర్రటివారి కోమికాన్ రెండూ సహజీవనం చేసే టప్పుడు, బ్లాక్‌రాహిత్యవాదియైన టిటో ఒకదానిలో పూర్తిగా ఎట్లా షరీకవుతాడు?

యుగోస్లావియా నీతి కమ్యూనిజం. అది ఎర్రటిబ్లాక్‌మీద ఆధారపడినది మాత్రమేకాదు. ఇతరులతోకూడా మైత్రితో వుండదలచిన కమ్యూనిజం. ఇటువంటి కమ్యూనిజం ఇంకెక్కడా లేదు.

పోలండ్‌లో ఆచిరకాలంలో ఇట్టిదే రాక తప్పదు. దానికి మాస్కో అనుమతియిస్తే అసీమ ఎర్రటి కూటంలో వుంటుంది. లేకుంటే దాని పరిణామాలు ఊహించడం శక్యంకాదు. బహుశా అప్పటికి, అనగా స్వతంత్రకావుటా నెగురవేస్తానని పోలండ్ నోటీసిచ్చేటప్పటికి మాస్కో పీకంగూడా అందుకు అనుమతించడానికి ఆపేసలేని స్థితికి రావచ్చునేమో?

ఇంతకూ చెప్పవచ్చినదేమంటే, యుగోస్లావియా, చచ్చినా, పూర్తిగా ఎన్నటికీ ఎర్రకూటంలో చేరదు. కోమికాన్ దాని ఎదిరియైన కామన్ మార్కెట్ వలెనే వ్యాపార-రాజకీయ ఏకోతరఫా కూటం. దానికి టిటోకు లంగరందదు.

కాని, రష్యా ప్రతిపాదించే ఇంకో పక్షానికి టిటో సహకారం లభిస్తుంది. ప్రపంచ వ్యాపారకూటం ఐక్యరాజ్యసమితి ద్వారా ఏర్పడవలెనని రష్యా చాలకాలంగా ప్రచారం సాగిస్తున్నది. అది సమంజసమైన సూచన. దానిని టిటోతోపాటు, నెహ్రూ, పుంగ్రుమా, నాజర్ భాయ్ అంతా బలపరుస్తారు.

• • •

ఇండొనీషియా అటకట్టింది. ఫిలిప్పైన్ అటూ—ఇటూ కొట్టుకుపడినా, ఇక మలేషియా నిర్మాణం ఆగదు. ఆగస్టు 31 కే ఉత్తర బోర్నియో, సారావాక్ ప్రధానమంత్రులు సిద్ధమైనారు. ఇండోనీషియాకోసం సెప్టెంబర్ 16 వాయిదా ఇవ్వబడినది.

కాని, ఐక్యరాజ్యసమితి జనవాక్య పరిశీలనను పరోక్షంగా 'బాయ్‌కాట్' చేసి, 'లాంగీస్' ప్రకటించి, మలేషియాకు అడ్డుపడదామని ఇండోనీషియా సంకల్పించెను గాని కథ అడ్డం తిరిగింది.

చైనీయులు కొన్నిచోట్ల అల్లరులుచేసినా, జరాస పరిశీలన సాగిపోయింది. జనవాక్యం మలేషియా నిర్మాణానికి అనుకూలమైతే, సెప్టెంబర్ 16న మలయా, సింగపూర్, ఉ. బోర్నియో, సారావాక్ సీమలు కలసిన మలేషియా ప్రభుత్వం ఏర్పడిపోతుంది. బ్రూనైసీమ తర్వాత అందులో కలుస్తుంది.

ఒకకోటి జనాభాతో, లక్ష ముప్పైవేల చదరపు మైళ్ళ విస్తీర్ణంతో మలేషియా ఆరంభమవుతుంది. అందులో కలిసేవారిలో నూటికి 42 మంది మలయన్ ముస్లిములు, నూటికి 10 మంది ఇండియానుండి వెళ్ళినవారు, నూటికి 38 మంది చైనీయులు.

ఈ చైనీయులలో ఆగ్నేయాసియాలో ఎక్కడబట్టినా పెద్ద పేచీవున్నది. ఇండొనీషియాలో ఈ సమస్యవచ్చేసరికి, చైనీయులు ఇండొనీషియా వాసులుగా సంచరించవలెనని, చైనావారమని భావించరాదని చైనా ప్రభుత్వం అన్నదిగాని, అది నమ్మకమైన మాటగాదు - నానోటిమాట, నీళ్ళల్లోమాట.

ఈ చైనీయులేంచేస్తారంటే, చైనాలో (పడిగడ్డన) ఏ ప్రభుత్వంవుంటే దానికి దాసోహం అని తమశక్తి పారవశ్యాన్ని దానికి వెల్లడిజేస్తారు. అందువలన, పక్షవిచక్షణ లేకుండా చైనా వెలుపలగల ప్రతి చైనామనిషి చైనా ప్రభుత్వపు ఏజంటుగా రహరమ వుంటాడు.

ఈ మలేషియా నిర్మాణంలోని మర్మం ఎర్రటిచైనా (ఈ విషయంలో అన్నిచైనాలొకటిగానే వున్నట్లున్నవి లెండి!) దూకుడుకుముందుగానేఅడ్డుకట్టవేసుకోవలెననేది. మునుపు జపాన్‌బారి, ఇప్పుడు చైనా బారి చిన్న,చిన్న సీమలకు, చైనా సమీపంలోని వాటికి, రక్షణ ఏమున్నది? అది ఒకపెద్ద బలమైన ప్రభుత్వాన్ని నిర్మించుకుంటే కొంతవరకు మనస్సు దిట్టపడుతుంది.

• • •

పోప్ మందిరానికి పూనుకున్నాడు. రష్యన్లను కాథలిక్ ప్రవాదానికి సమీపంగా, సన్నిధికి చేరుపగా, చేర్చవలెనని ఆయన సంకల్పమైనట్లు, ఆయన అంతరంగిక కార్యదర్శి వెల్లడిజేశాడు.

ఇంతటి ఉత్సాహం ఈ పీఠాధిపతికెట్లు కలిగెనంటారా? రష్యానియంత జోమాత అలెగ్జి పతిసమేతంగా వచ్చి రోమ్‌నగరంలో పోప్ దర్శనం చేసుకున్నపుడు, స్లావ్ జాతీయ-కాథలిక్ ఏమి, నాన్-కాథలిక్ ఏమి-ఎవరైతేనేమి స్లావ్ శక్తిధరణ గల వారంతా రష్యన్లు (తనకు, తన అప్తులకు, తన పెద్దలకు) ఆత్మీయులని పల్కెనట. దాని వాధారంగా గైకొని ఈ పుణ్యాత్ముడు తనకు 'దైవంచూపిన బాట'ను బట్టి రష్యన్లను కాథలిక్ లోకంలోకి త్రిప్పేయత్నం చేస్తున్నాడు. ఆయన సాహసం వర్ణనాతీతం!

ఈ పుణ్యపురుషుడు ఎరగడేమో రష్యన్లను పాలించేవారు కామరూపులని? కామరూపులకు సమయానికి తగిన వేష, భాష, భూషణలు అవలీలగా లభిస్తవి.

అదట్లుండనియండి. ఇటీవల అలెగ్జి మామ జీసస్ క్రయిస్ట్ ఉపదేశాలకు భాష్యం చేయడం ఆరంభించినది పోప్ గమనించారోలేదో? ఈ లోకంలో యమయాతనాలను సహిస్తూ, పైలోకంలో సర్వసౌఖ్యాలు వస్తవని కలలుగనడం జీసస్ లేక ఆయన అనుయాయుల ప్రబోధమన్నట్లు వ్యాఖ్యానించెను.

ఐతే, అమితోత్సాహంలోవున్న పోప్ ఇది తెలిసి నప్పటికీ 'దేవా! వారేంచేస్తున్నారో వారికే తెలియదు, తండ్రీ! వారిని క్షమింపుము' అని ప్రార్థనచేసి, తమ దీక్షను కొనసాగిస్తారు కాబోలు! మంచిది, కానీయండి.

ఎవరినైనా దైవందగ్గరకు తీసుకపోతాననే వారి ప్రయత్నాన్ని మనం హర్షించవలసిందేగదా!

## నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. No. 61 of 1961

O. S No. 286 of 1955.

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్—పిటీషనరు.

మ్యాక్లిన్స్ రీడింగురూము అండ్ లైబ్రరీ నెల్లూరు ... —రెస్పాండెంటు.

యీ డిక్రి బాకీకిగా నెల్లూరు టవును ట్రంకురోడ్డులోని 23-వ వార్డు, డోర్ నెం. 449 ది గల బిల్డింగు - భాకీక్రిందను 23-9-63 తేదిన పై కోర్టువద్ద యేలము వేయబడును.

అరంభపాట రూ. 80,000/- లు.

—వేనసూరు ఆదిశేషారెడ్డి,

పిటీషనరు అడ్వకేటు.

# ప్రశ్నోత్తరావళి

**సయ్యద్ షరీఫ్, కావలి**

ప్ర: తేలంగి కాలు కుంటిగా కనుపిస్తుంది. నిజమేనా?

జ: కాలు కుంటికాదు.

**శ్రీనివాసులు, సూళ్ళూరుపేట**

ప్ర: జగ్గయ్య నటించిన తొలిచిత్రమేది? అతనికి పేరుతెచ్చినదేది? దయచేసి అడ్రసు తెల్పండి.

జ: తొలిచిత్రం 'ప్రియురాలు'. పేరువచ్చిన చిత్రాలు 'అర్ధాంగి', 'బంగారుపాప'. ఆయన అడ్రసు 6. రట్లండ్‌గేట్, మద్రాసు-6.

**బి. మధు, నెల్లూరు**

ప్ర: సినిమాలలో చేరగోరువారి శిక్షణార్థమై మద్రాసులో స్కూలు నెలకొల్పారన్నారే, అందులో చేరుటకు ఏమైనా డబ్బు చెల్లించవలెనా? లేక ఉచితమా?

జ: ఈ రోజుల్లో ఉచితంగా ఎవరు నేర్పుతారు?

> **ప్రశ్నలకు**
>
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
>
> "శారద"
>
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
>
> మద్రాసు—33.

**వెంకటేశ్వర్లు, రామభద్రాపురం**

ప్ర: గాయకుడైన ఘంటసాలను నటుడుగా ఎందుకు తీసుకోలేదు?

జ: ఆయన మొదట్లోవచ్చింది సినిమాల్లో నటించటానికే. కాని ఇప్పుడాయన వద్దనాలిటీ సినిమాకు పనికివచ్చేది కాదు, 'శకుంతల'లో ఆయన వేషం వేద్దామని అనికొనికూడా విరమించుకున్నారు.

**అబ్దుల్ జహీర్, ఆత్మకూరు.**

ప్ర: మంచి మనసులులో ఆ మనసు ఎవరిదైనది తెలియక తికమకపడుతున్నాము. మీరైనా మా సందేహం నివృత్తిగావించండి.

జ: ప్రేక్షకులది!

**నరసింహారావు, సూళ్ళూరుపేట**

ప్ర: గుణం గొప్పదా? ధనం గొప్పదా? అను ప్రశ్నకు 'ఎదురీతలో' కాంతారావుగారి సమాధానం గుణం గొప్పది అని. ఇది సినిమావరకేనా? లేక నిజజీవితాలకుకూడా వర్తిస్తుందా?

జ: సినిమాల్లోని నీతిని గ్రహించి ప్రజలు బాగుపడాలనేకదా!

**కె. సుబ్బారావు, సూళ్ళూరుపేట**

ప్ర: 'పరువు-ప్రతిష్ట'లో గుమ్మడి తన నటిమణిని 'ఏమండీ' అని సంబోధిస్తాడు. ఇది కలియుగ నాగరికతా? లేక పురాతనవాదుకా?

జ: జమీందారీ ఫాయిలోని నాగరికత!

**ఎస్. వి. చలం, ఆత్మకూరు.**

ప్ర: శ్రీమతి భానుమతి ఇక సినిమాలలో నటించగూడదనే నిర్ణయానికి వచ్చినట్లు విన్నాను. నిజమా?

జ: అది పూర్తిగా అసత్యం. కొన్నాళ్ళు ఆమె విరమించుకున్నదిగాని ఇప్పుడిప్పుడే తెరమీదకు వస్తోంది.

**పి. కొండయ్యవలి, కనిగిరి.**

ప్ర: నాగేశ్వరరావుగారు హైదరాబాదుకు పోయిన తర్వాత అచ్చట మరొక స్టూడియో నెలకొల్పాలనే ఉద్దేశ్యం వుండినది యదార్థమా?

జ: ఉన్న స్టుడియోను బలవంతంగా అభివృద్ధి చేయవలసి వస్తోంది. ఇంకా ఎందుకు ఇంకోటి?

# 'పంటి సెంటిమెంటల్' పాత్రల దర్శకుడు ప్రత్యగాత్మ

ప్రత్యగాత్మ యువకుడు. రచయిత. పి. ఏ. పి. లో 'భార్యాభర్తలు' చిత్రానికి దర్శకుడుగా చేరకముందు 'ఇల్లరికం' చిత్రానికి ఆయన సహాయదర్శకుడుగా పనిచేశారు. అంతకుముందనేక చిత్రాలకు ఆయన మాటలు సమకూర్చారు. వస్తుతః కథకుడు, రచయితఅయిన ప్రత్యగాత్మ తొలిచిత్రం 'భార్యాభర్తలు'తోనే ప్రముఖ దర్శకుడుగా స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆచిత్రం రజతోత్సవంకూడా

> 'శారద'

జరుపుకుంది. తరువాతిచిత్రం 'కులగోత్రాలు' కూడా విజయవంతమైంది. ఇప్పుడు విడుదలైన 'పునర్జన్మ'చిత్రం ఆయన దర్శకత్వ ప్రతిభకు తార్కాణం. కథ కేవలం రెండు పాత్రలతో నడుస్తుంది. ప్రేక్షకులకు కేవలము రెండుపాత్రలతో మూడుగంటలసేపు విసుగెత్తించకుండా, ఆయన చాకచక్యంతో ఆచిత్రాన్ని నడిపించారు. ఈనాడు దేశం యింత పురోగమిస్తున్నా, కాలానికి ఎదురీతగానేతోస్తుంది పునర్జన్మ. ఆచిత్రంలోని వెర్రి పంటి సెంటిమెంటల్ కేరక్టర్అయినా, ప్రేక్షకులకు ఆపాత్రపైనా సానుభూతికలిగిస్తూ ఎంతో చాకచక్యంగా నడిపించారు ప్రత్యగాత్మ.

ప్రత్యగాత్మ దర్శకత్వం వహించిన యిప్పటి మూడుచిత్రాలూచూస్తుంటే ఆయనకు పంటి సెంటిమెంటల్ పాత్రలంటేనే యిష్టమేమో ననిపిస్తుంది. భార్యాభర్తలు, కులగోత్రాలు, పునర్జన్మ చిత్రాల్లోని హీరో యిష్టమును చూస్తే నాకీవిషయం స్ఫురించింది. సంఘసంస్కరణాభిలాషి ప్రత్యగాత్మ ప్రయత్నం విజయవంతమవుతుంది.

**నేనూ అతడాన్నే!**

ఇది తమిళంలో ఒక చిత్రంపేరు. ఎ. వి. ఎం. వారు తమిళంలో సమర్పించిన ఈ చిత్రంపేరు 'నాణుం ఒరు పెణ్'. మురుగా బ్రదర్స్ పేనరలో ఈ చిత్రం నిర్మింపబడింది. ఈ చిత్రంలో హీరో ఎవరూ? అంటే తెలుగు నటుడు రంగారావునే చెప్పుకోవాలి. తెలుగువారు ఆయన్ను గుర్తించలేకపోయినా, తమిళదేశంలో శ్రీ రంగారావు అఖండమైన కీర్తిప్రతిష్ఠలను సంపాదించుకున్నారు. తండ్రి వేషానికి ఆయనతప్ప, అంత దీటుగా, హుందాగా నటించేవారు ఎవరూ తమిళదేశంలో కనిపించటంలేదు. ఆయనను ముఖ్యపాత్రగా చేసుకొని తీసినచిత్రాలు తమిళనాడులో బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాయి. ఎ. వి. ఎం. వారు యీ చిత్రానికిముందు నిర్మించిన 'అన్నై' చిత్రంలోకూడా రంగారావు ముఖ్యపాత్రనే నిర్వహించారు, తాను మతితో దీటుగా! ఈ 'నాణుం ఒరు పెణ్' చిత్రంలోకూడా రంగారావు హీరోపాత్రనే

—తరువాత 10-వ పేజీలో

## ** ప్రియభారతి పిలుపు **

**శ్రీ గిద్దలూరు గోపాలరావు**

* * *

ప్రియభారతి
పిలుపు
అమరభారతి
అరుపు
దైన్యభారతి
లేక
వినలేదా
వినలేదా
భారతీయుడా!
వీరయోధుడా!

గంగాయమున
బ్రహ్మపుత్రల
జన్మధాత్రియగు
హిమగిరినుండి
ప్రియభారతి
పిలుపు
దైన్యభారతి
లేక
వినలేదా
భారతీయుడా!
వీరయోధుడా!

చైనీయుడు
దుండగీడు
దురాక్రమణతో
సత్యాహింసల
హత్యాయత్నం
దుస్సహం
దుర్భరం
భారతీయుడా!
వీరయోధుడా!

ప్రతీకారం
ప్రియభారతికి
పూలహారం
బలిదానం
భారతాంబకు
బహుమానం

జన్మభూమికై
కర్మభూమికై
తీరంప్రమంచి
ధైర్యంపుంచి
శౌర్యంపెంచి
విజృంభించు
హిమాదలంపై

జ్వలించు, జ్వలించు
ప్రజ్వలించు
చైనీయుడి
కొరలాడ్చు
గరళమాడ్చు
గుండెచీల్చు
యుద్ధమే
ధర్మయుద్ధం
'గీతా'—వాదం
హతంహతం
హతాహతం
అధర్మం
జయం! జయం!
సిదేవిజయం!
విజయోపహారం!
భారతీయుడా!
వీరయోధుడా!

**తంగిరాల ప్రభాకర్, నెల్లూరు.**

ప్ర: నాగేశ్వరరావు ప్రతి చిత్రములోను తలకు కవర్ వేసుకొని నటిస్తాడుగదా! కవర్ లేకుండా నటించిన చిత్రమేదైనా వుందా?

జ: 'కవరు' అంటే మీ ఉద్దేశ్యంలో 'విగ్' అనుకుంటాను. విగ్గు లేకుండా ఆయన యిప్పుడు నటించేదిలేదు.

**ఎం.వి.ఎస్. ప్రసాద్, నెల్లూరు**

ప్ర: 'పునర్జన్మ'లో విలన్ ఎవరు?

జ: ప్రభాకరరెడ్డిని చెప్పుకోవచ్చు.

**కె. జి. రెడ్డి, యల్లాయపాళెం.**

ప్ర: రాజనలోటనగారి ద్వితీయ వివాహం హిందూ సాంప్రదాయ విరుద్ధం. ఆమె వేదికనెక్కుటకు అనర్హురాలని నా అభిప్రాయం. మీరేమంటారు?

జ: ఈనాడు ఆచారాలు, సాంప్రదాయాలు మారిపోతున్నాయి. మారుతున్న కాలంలో అన్నీ వింతలుగానే కనిపిస్తుంటాయి మరి.

**యం. మధుసూధనరావుచౌదరి**

ప్ర: నజరానా, దిల్ ఏక్ మందిర్ చిత్రాలకుగాక శ్రీధర్ మరేదైనా హిందీ చిత్రానికి దర్శకత్వం వహించారా? ఇప్పుడు దేనికైనా దర్శకత్వం వహిస్తున్నారా?

జ: 'నజరానా' ఆయన తొలి హిందీచిత్రం. ఇప్పుడింకో చిత్రానికి పథకం వేస్తున్నారు.

**వి. సాయనాథ్, నెల్లూరు.**

ప్ర: తెలుగు చిత్రసీమలో హాస్యానికి నేను రమణారెడ్డికి ప్రథమ స్థానమిస్తాను. మీరు?

జ: నేను కాదనను.

**వి. సాయిబాబా, నెల్లూరు.**

ప్ర: 'ఆమరశిల్పి జక్కన్న' విడుదల ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఇటీవల అన్నపూర్ణ (నాగేశ్వరరావు) చిత్రాలు నెల్లూరులో శతదినోత్సవాలు జరుపుకొనకుండుటకు కారణం?

జ: 1968 వ సంవత్సరం పడుతుంది. నెల్లూరులో శతదినోత్సవం మాటలా?

**సుబ్బరామయ్య, చెల్లాయపాళెం**

ప్ర: నాట్యతారలకు నృత్య దర్శకుడు ముందు నాట్యంచేసి చూపుతాడని, ఆ విధముగా వారు చేస్తారని నేనంటే నా మిత్రుడు కేవలం నృత్యదర్శకుని సూచనలతోనే చేస్తారని అంటాడు. యథార్థంగా జరిగేదేమిటో చెప్పండి.

జ: నృత్యదర్శకులు నాట్యంచేసి చూపెడతారు.

**శీను, కలువాయి.**

ప్ర: పవిత్రమైన ప్రేమకొరకు ప్రాణాలర్పించిన అనార్కలి, సలీమ్, లైలా, మజ్ను, దేవదాస్ లాంటి ప్రేమజీవులు ఈ నవీనయుగంలోకూడా వున్నారా?

జ: అరుదుగా ఉంటున్నట్లు అప్పుడప్పుడు పత్రికల్లో వార్తలు వస్తూనేవున్నయిగా

**యం. కృష్ణమోహన్, కావలి.**

ప్ర: నాగేశ్వరరావు సావిత్రి నాయికా నాయకులుగా ఆదుర్తి సుబ్బారావుగారు 'శారద' అనుచిత్రం నిర్మించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు ఒక పత్రికలో చూశాను. ఇది నిజమా? నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు?

జ: ఆ పత్రికనే అడక్కపోయారా?

**ఎన్. చంద్రయ్య, గునపాడు.**

ప్ర: బేబీ పద్మిని (అనుబంధాలు) ఎవరు? దయచేసి అడ్రసు తెల్పుతారా?

జ: బేబిపద్మిని ఒక చిన్న పెద్దనటి. అప్ల అడ్రసు 0, వేలాయుధముదలివీధి, సంగంబాకం, మద్రాసు 34.

**రామయ్య, చెల్లాయపాళెం.**

ప్ర: శ్రీ పి. బి. శ్రీనివాస్ ఏచిత్రానికైనా సంగీత దర్శకత్వం వహించారా? వహించివుంటే మొదటిచిత్రం ఏది?

జ: పి. బి. శ్రీనివాస్ సంగీత దర్శకుడు కాదు. ఎం. బి. శ్రీనివాస్ సంగీత దర్శకుడు. 'అనుబంధాలు' చిత్రానికి ఆయనే సంగీతాన్నిచ్చారు.


**Red Leghorns**

available.

T. SANKARIAH,

Poosalapalem

(Near Tekkemitta.)

NELLORE.


**మైకా గనుల కార్మిక సంక్షేమ నిధి: ఆంధ్రప్రదేశ్-నెల్లూరు.**

## ప్రకటన

మైకాగని కార్మిక సంక్షేమ నిధినుండి కొన్ని సంవత్సరములుగా, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలోను కళాశాలలలోను విద్య నభ్యసించు మైకాకార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు యివ్వబడుచున్నారు. మాధ్యమిక, ఉన్నత పాఠశాలలలోను, కళాశాలలలోను విద్య నభ్యసించు మైకా కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు యీ సంవత్సరము గూడ యివ్వబడుగాన, సదరు విద్యార్థులు వారు చదువుకొను పాఠశాల హెడ్‌మాష్టరుద్వారా లేక ప్రిన్సిపాల్ ద్వారా స్కాలర్‌షిప్పుకుగాను, నెల్లూరు మైకామైన్సు లేబర్ వెల్‌ఫేర్‌ఫండు ఛేర్మెన్ గారికి అర్జీలు 1-11-1963 తేది లోగా దాఖలు చేసుకొనవలెను.

అప్లికేషను ఫారములు, మైకాగనుల వెల్‌ఫేర్‌ఫండు ఆఫీసు (నెల్లూరు)లోగాని కలిచేడు వెల్‌ఫేర్ ఇన్‌స్పెక్టర్ల వద్దగాని ఉచితముగా దొరకును.

సెక్రటరి.

మైకామైన్సు లేబర్ వెల్‌ఫేర్‌ఫండు,

నెల్లూరు.

**నెల్లూరు డి॥ ము॥ కోర్టులో**

Ses. No. 135 of 1963

Sait Rakbagie Gunashmal Co., —Decree Holder.

V. Bhadraiah —J. Debtor.

యీ నెంబరు వాది లావాదేవి బాకీ రాబట్టుకొనుటకు దావాచేసియున్నారు. మీకు ఆక్షేపణయున్న యెడల 7-9-63 తేదిన పై కోర్టుకు హాజరై తెల్పుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుపడమైనది.

—చింతా శ్రీరామమూర్తి,

డిక్రీహోల్డరు అడ్వకేటు..


పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు,

రంగనాయకులపేట—నెల్లూరు.




## గూడూరులో ఇల్లు-స్థలం అమ్మకం

ఉదయగిరి వెంకటసుబ్బయ్య తాలూకు:

(1) పొడుగువెడల్పు 30 అంకణముల స్థలంలో పైమిద్దెతోసహా 22 అంకణముల కట్టుబడిగల యిల్లు అన్నివసతులు కలిగి విక్రయించబడును. (2) హౌస్‌విల్డింగ్ సొసైటీ ప్రవేశములో వుండు 60 అంకణముల ఖాళీస్థలం, దానిలోని సిమెంటుకట్టుబడిగల బావితోసహా విక్రయించబడును.

కొనదలచినవారు గూడూరు గ్రామమునసబు శ్రీ సిద్దారెడ్డి బాలకృష్ణారెడ్డిగారితో సంప్రదించండి.






కండల నొప్పులు పోగొట్టుకోండి ఇదిగో

# అమృతాంజనమ్ము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు వున్నాయి. త్వరగా సమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము వాడవలసి వుంటుంటే ఒకే సీసా చాలాకాలం వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ నిజమైనది. తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర గాయాలు, జలుబులు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, విశ్రాంతివిధంలో అవ్యక్తయాలు నొప్పులను, జలుబును ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా వుంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ క్రొత్తగా జాడీలలో దొరుకుతున్నది. సీసా 'అల్యూ'కాగితో సీలువేయబడి వుంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు బొంబాయి కలకత్తా ఢిల్లీ

JWT/AM/108



# చంద్రభవన్

నెల్లూరు



30 సం॥ములుగా నెల్లూరులో అందరి మన్ననపొందుతూ యున్న నిలకడగల

కాఫీ భోజనహోటల్


## నంద్యాల డి॥ ము॥ కోర్టులో

స్మా. నెం. 739/57 E. P. 6/63

గుత్తి పెద్దవెంకటస్వామి —వాది.

1. దావరి పెద్దనంజెన్న,
2. దావరి మునెన్న. —ప్రతివాదులు.

పై నెంబరులోని వాది 1వ ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను వేలమునకు తెచ్చుచున్నాడు. వేలంవాయిదా 9-10-63 తేదికి కోర్టువారు వేసియున్నారు. గనుక సదరు 1-వ ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలున్న ఆరోజు పైకోర్టులో పగలు 10 గం॥కు హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు యీలము జరుపబడును అని తెలుపడమైనది.

—షెడ్యూలు—

కర్నూలు డి॥ నంద్యాల తా॥ రామాపురం మజరా లింగవరంగ్రామ పొలంలోని 1-వ ప్రతివాది తా॥ స్థిరాస్తి వివరం:

(1) స॥ వు॥ నె. 321 పై య 3-34 శిస్తు రు 3-5-0[తూ] మండ్లా వెంకటన్న భూమి. [ప] మాల రామన్న, లక్ష్మన్న భూములు [ద] మోతగ్గిరు బాలలింగన్న భూమి (ఉ) ఎరికెలి లింగాలవీరన్న భూమి.

(2) స॥ వు॥ నె. 318 పై య 2-00 శిస్తు రు. 1-00 [తూ] అబ్దుల్ సత్తారు భూమి. [ప] కె. పెదవెంకటస్వామిభూమి [ద] కె. పెదవెంకటస్వామి భూమి [ఉ] మాల రామన్న, లక్ష్మన్నలభూములు. యీ ఆస్తులను యీలం వేయించవలెను.

—జి. పి. సుబ్బయ్య-వాదిఅడ్వోకేటు.


స్థాపితం :: 1920.

# రెడ్డి అండ్ కో., (REGD.)

గోపాలపురం (తూ. గో. జిల్లా)

బొల్లి - మేహ పొడ - మేహ మచ్చలు సమస్త చర్మ వ్యాధులకు ప్రత్యేక చికిత్స. శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును. కేటలాగు - సలహా ఉచితం.

బ్రాంచి:- ట్రంకురోడ్డు-నెల్లూరు



# నెర్వోటాల్

నరముల బలహీనత - - రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, రక్తానికి దేహారోగ్యం మొసగును. నిద్రాలేక, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లుచేతులకంపరములు, పాలుమారిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతు నష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు. రాజవీధి - గూడూరు. బజారు వీధి - నాయుడుపేట.


# చెదరిన చీకటి తెరలు

పద్మకు వాసు అంటే వంచప్రాణాలు. తన హృదయమందిరంలో అతనొక ప్రేమ దైవం. వాసును తనభర్తగా యిప్పుడో యెన్నుకుంది పద్మ. వాసు బి. యస్‌సి. చదువుతున్నాడు. అప్పుడప్పుడూ వాసు వేసవిశెలవుల్లో పద్మవాళ్ళ యింటికివచ్చేవాడు. వాసు వస్తున్నాడంటే పద్మ సంతోషంపట్టలేకపొయ్యేది.

వాసు యెవరో కాదు, పద్మ మేనత్త కుమారుడు. పద్మ వాసుకోసం యింతగా కలవరించిపోతున్నా, యిప్పుడూ అతనితో మాట్లాడేదికాదు. మాట్లాడాలనుకునేదిగాని సిగ్గు గొంతునొక్కేసేది.

వాసుగూడా పద్మతో మాట్లాడాలని వుబలాటపడేవాడు. కాని పద్మను పలుకరించేందుకు ధైర్యం చాలేదికాదు. చూపులతో పలుకరించుకునేవారు. సిగ్గుతో తల వంచుకునేవారు.

ఒక్కొకసారి పద్మే వాసుకు భోజనం వడ్డించేది. అయినా పలుకరించుకునేవారు కాదు. పద్మచేతిభోజనం అమృతతుల్యంగా వుండేది వాసుకు. వాసు తమయింటిదగ్గరున్న వారంరోజులు పద్మకు స్వర్గసమముగావుండేది. వాసు వెళ్ళిపోతున్నరోజు పద్మకు అంతులేనిదుఃఖం ముంచుకొచ్చేది. ఆ దుఃఖాన్ని కన్నీటిద్వారా దించుకునేది. వాసుబావ నుండి కరువాసాన్ని హృదయంలో నిలుపుకొని ఆనందపడుతూ వుండేది.

ఆ సంవత్సరం వేసవి శెలవుల్లో పద్మావాళ్లు తిరుపతికిపోతూ, నెల్లూరులో వాసూవాళ్ళ యింట్లో దిగారు. యిదే ప్రథమముగా పద్మ, వాసు వాళ్లయింటికి రావటం. వాసు వాళ్ళయింట్లో అడుగుపెడ్తూ వున్నప్పుడు, ఎందుకో పద్మ హృదయం వేగంగా కొట్టుకుంది. కొత్త పెళ్ళికూతురై తన అత్తవారింట్లో అడుగు పెడుతూవున్నట్లుగా భావించింది పద్మ. ఎక్కడలేని సిగ్గు ఆవరించింది ఆమెను.

వాసు వాళ్లమ్మ 'రాండి అత్తయ్యా' అంటూ ఎంతో ఆప్యాయంగా పద్మ తల్లిని ఆహ్వానించారు. పద్మకు చిరునవ్వుతో స్వాగతం చెప్పారు. పద్మ నిర్మించుకున్న మధురస్వప్నాలు బంగారు రెక్కలతో ప్రేమాకాశంలో విహరించాయి. తన జన్మ సార్థకమైపోయిందనుకుంది పద్మ. వాసు ఎర్రని పెదవులపై కనుపించిన చిరునవ్వు తన భవిష్యత్తు జీవితంలో వెలుగురేఖలుగా భావించింది పద్మ.

ఆరోజు మధ్యాహ్నం భోజనానైన తర్వాత అంతా ముందుహాల్లో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. పద్మకు వారి మాటలు నచ్చలేదు. ఏమీతోచక, వాసు గదిలోకి వెళ్ళింది. గదినిండా ఎటుచూచినా పుస్తకాలే. తన బావ యిన్ని పుస్తకాలు చదివాడా అని ఆశ్చర్యపోయింది పద్మ. వున్నట్లుండి పద్మను, వాసు ఫోటో ఆకర్షించింది. ఆ ఫోటో ఎదురుగా నిల్చొని బావను తనివితీరా చూస్తూవుంది. యింతలో, ఏదోపనిమీద బైటకువెళ్ళివున్న వాసువచ్చాడు. తనగదిలో పద్మవుండటం చూచి, సంతోషించాడు. యీరోజు తప్పకుండా పద్మను పలుకరించాలనుకున్నాడు. మెల్లిగా లోపలికి వెళ్ళాడు. చేతిలోవున్న పుస్తకం టేబులుమీద పెట్టాడు. వెళ్ళి పద్మ వెనకాలగా నిల్చున్నాడు.

'పద్మా!'-అని పిలిచాడు.

వాసుఫోటోను చూస్తూవున్న పద్మ ఉలిక్కిపడింది. తటాలున తిరిగిచూచింది. బావను చూడగానే కలవరం ఎక్కువైపోయింది.

'ఇంత సేపూ నాఫోటో చూడావుకదా! నేను వచ్చాను పద్మా'-అన్నాడు వాసు.

పద్మలో సిగ్గు ఎక్కువైపోయింది. ముసిముసి నవ్వులతో తలవంచేసింది.

యింతలో బైటనుండి ఎవరో వాసును పిలిచారు. వాసు బైటకువచ్చేశాడు, ఆ పిలిచినవారిని తిట్టుకుంటూ.

బావ తనను అంత ఆప్యాయంగా పలుకరించినందుకు పద్మ పులకరించిపోయింది. ఆ నిముషంలో ఆమెలో చెల

కథ

***

శ్రీమతి

హెచ్. ఎస్.

రంగ నాయకి

రేగిన వూహలు వర్ణనాతీతం. బావకోసం ఎదురుచూస్తూ గదిలోనె కూర్చుంది టేబులుమీదవున్న శరత్‌బాబు 'శేష ప్రశ్న' పుస్తకం తిరగవేస్తూ. అందులో ఒక వుత్తరం కనుపించింది. ఆ వుత్తరం చదివింది. అందులోని విషయం నమ్మలేదు. మరలా చదివింది. పద్మ ఆశ్చర్యానికి అంతులేదు...అది ఒక ప్రేమలేఖ వాసూను సంబోధించివ్రాసివుంది.

'ప్రియమైన వాసూ!

నాముద్దులు స్వీకరించు, నాకు ఆనందం పంచిపెట్టు. నీ అందమైనరూపము ఏ పని చేస్తున్నా కనుపిస్తూనేవుంది. నువ్వువ్రాసిన ఉత్తరం ఎన్నిసార్లు చదివినా తనివి తీరడంలేదు. త్వరలో నిన్ను వివాహంలో పొంది తన్మయత చెందుదామనుకుంటున్నాను. సాయంకాలం చెరువువైపు షికారుకు వస్తావుకదూ ప్రియా!

ఇట్లు

ప్రియురాలు శారద

మాటిమాటికి సినిమా బొమ్మలాగా ఆ వుత్తరం పద్మకళ్ళముందు తిరుగుతూ వుంది. ఆ వుత్తరంలోని ప్రతిపదం పిడుగులా-ఆమెపైన పడ్డాయి. ఆమె నిర్మించుకున్న ఆశాసౌధాలను నిముషంలో నేలమట్టం చేశాయి.

'వాసు-మరొక అమ్మాయిని ప్రేమించాడా! పెండ్లి చేసుకోవాలనుకున్నాడా! నన్ను మోసంచేస్తున్నాడా'-అని వాపోయింది పద్మ.

ప్రేమ ఒక కళ అని,అది చాలా పవిత్రమైందని, చాలామంది మగవాళ్ళు మరచిపోతావుంటారు. వాసుగూడా అకోవకు చెందినవాడే. యిలాంటి వ్యక్తిని ప్రేమించడం తనదే బుద్ధితక్కువ - అనుకుంది పద్మ. కోపంగూడా వచ్చింది. ఇంక ఒక్క నిముషం ఆయింట్లో వుండకూడదనుకుంది. లేచిపోబోయింది.

తనకోసం వచ్చిన స్నేహితుని వరండాలో కూర్చోపెట్టి, యింతలో వాసు గదిలోకి వచ్చాడు. వాసును నాలుగు మాటలు అడిగేస్తామనుకుంది. ఇలాంటి కపటనాటకాలు ఎప్పుడూ, ఏ ఆడవారితోనూ ఆడవద్దని ఖచ్చితంగా చెప్తామనుకుంది. యింతలో వాసు, టేబులుమీద వున్న 'శేషప్రశ్న' తీసుకొని వరండాలోకి వెళ్ళాడు. వాసు ఏంచేస్తాడోనని ఆతృతగా కిటికీలోనుండి చూస్తూవుంది పద్మ.

'ఇదిగోనోయ్ నీ పుస్తకం' అంటూ అతని దగ్గర యిచ్చివేయాడు వాసు.

'పుస్తకం నాకెందుకు. నువ్వు చదివి తర్వాతే యివ్వు. కాని అందులో నా వుత్తరం వుందాను. అది తీసుకొనిపోదామనివచ్చాను' అంటూ ఆ పుస్తకంలోవున్న వుత్తరం తీసుకొని మరలా పుస్తకం వాసు దగ్గర యిచ్చాడు ఆ స్నేహితుడు.

'ఏమిటోయ్ ఆ వుత్తరం ప్రేమలేఖా' అంటున్నాడు వాసు.

'ముద్దుల మూట. కాబట్టేగా, పరుగెత్తుకొని వచ్చాను' అంటూ వెళ్ళిపోయాడు ఆ స్నేహితుడు.

స్నేహితుడి హడావిడిచూసి నవ్వుకుంటూ గదిలోకివెళ్ళాడు వాసు. పుస్తకం టేబులుమీదవేసి ఈజీఛైరులో వాలాడు. పద్మ ఆ పుస్తకం తీసుకొనిచూచింది. ఆ పుస్తకంమీద 'వాసు' అని వ్రాసివుంది.

'యీ పుస్తకం ఎవరిది బావా' అని అడిగింది పద్మ.

'ఇప్పుడు వచ్చివెళ్ళాడే అతనిది. చదివేందుకు తెచ్చాను. 'నువ్వు చదువుతావా' అనిఅడిగాడు వాసు.

'దీనిపైన నీపేరుందే?' అన్నది పద్మ.

'అతనిపేరు వాసుదేవరావు. 'వాసు' అని వ్రాస్తాడు. మా యిద్దరిపేరు 'వాసు' అవటంవల్ల చాలామంది మోసపోతున్నారు. ఒకసారి వాడి ప్రేమలేఖ నాకు వచ్చింది' అన్నాడు వాసు.

'ఎంత పొరపాటు జరిగిపోయింది. యీ పొరపాటు ప్రమాదకరంగా మారలేదు. అంతేచాలు' అనుకొని పద్మ నిట్టూర్చింది. దాంతో తన హృదయ భారమంతా దిగిపోయింది. క్షణంలో క్రమ్మిన చీకట్లు చెదరిపోయాయి. పద్మ ముఖం వెంటనే వెన్నెల్లా వికసించింది. వాసు ఆమె ముఖంలోకిచూస్తూ కూర్చున్నాడు. ఆ చూపులు ప్రేమ పిలుపులా తోచాయి పద్మకు. తన్మయత్నంలో తనకు తెలియకుండానే బావ వడిలో వాలిపోయింది పద్మ.

## చిత్రజగత్

(9 వ పేజీ తరువాయి)

ధరించారు. ఆయన కొడుకులుగా రాజేంద్రకు, క్రొత్తహీరో రాజా నటించారు. కోడలుగా విజయకుమారి నటించింది. రంగారావుకు ఈ చిత్రంలో మంచిపాత్ర దొరికింది. దానిని సద్వినియోగం చేసుకున్నారాయన.

ఇప్పుడాచిత్రాన్ని తెలుగులో నిర్మించాలని ప్రయత్నాలుచేశారు. కొంతమంది పేరునటులనుకూడా ఎన్నుకున్నారు. కాని ప్రస్తుతం ఆ ప్రయత్నాన్ని విరమించుకుని ఆ తమిళచిత్రాన్నే తెలుగులోకి డబ్ చేస్తున్నారు.

## పంచాంగం

### ఉత్తర కార్తె

సెప్టెంబరు 13 తేది శుక్రవారం తెల్లవారుఝామున 5-27 గం.కు ఉత్తరకార్తె ప్రవేశము. సమయం, చంద్ర, శని, జలరాశి పరస్పర నిరీక్షణ. వారిరీతి వర్షించుటకు దోహదమగును.

### సెప్టెంబరు తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 7 శని | షష్ఠి | రా. | 5-21 | గం.వ |
| 8 ఆది | సప్తమి | మ. | 2-48 | గం.వ |
| 9 సోమ | షష్ఠి | మ. | 12-10 | గం.వ |
| 10 మంగళ | సప్తమి | ఉ. | 9-35 | గం.వ |
| 11 బుధ | అష్టమి | ఉ. | 7-10 | గం.వ |
| | నవమి | తె. | 4-21 | గం.వ |
| 12 గురు | దశమి | రా. | 3-09 | గం.వ |
| 13 శుక్ర | ఏకాదశి | రా. | 1-45 | గం.వ |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

# 'లెఫ్ట్' కాదు 'రైటూ' కాదు!

(3 వ పేజీ తరువాయి)

పాటిల్ మొరార్జీ గారిందిన వ్యాఖ్యానానికి తాను ఒప్పుకున్నానని ప్రధానమంత్రి ఇవేళ అనకపోతే, ఇంతకుముందే అని వుంటే ఎంతబాగుండేది? రెండవసంగతిః బంగారం పాలసీ ప్రభుత్వనీతి అని పదే పదే మొరార్జీ అనేకంటే, ప్రధానమంత్రి గట్టిగా ఎందుకనరాదు అమాట? పాటిల్ ఆహారనీతి, నందా-పాటిల్ బహిరంగ సంవాదం — వీటిలో నూ ప్రధానమంత్రి కల్పించుకోలేదు. ప్రధానమంత్రికి సంబంధంలేకుండా ముఖ్యమైన పాలసీ తతంగాలు నడుస్తున్నవనే అభిప్రాయం కలగడం కాబినెట్ విధానానికి గొప్పదెబ్బ. ఇటువంటి కథలు ఇకమీద జరుగరాదు.

మూడవసంగతిః అన్నవైవేషణ బల పడవలెనంటే, వ్యక్తులమీదగాక కార్యక్రమాలమీద ఆధారపడివుంటుంది. అందువలన కార్యక్రమాలదృష్ట్యా వ్యక్తుల పనులు కల్పించి, యువకులైనవారిని ఎక్కువగా ఆకర్షించవలసి వుంటుంది. ఇది సాధ్యమా? సాధ్యం కాకుంటే ఈ హడావిడి అంతాదేనికి?

మనవంటి దేశాలకు అమెరికా యిచ్చే సాయంలో అమెరికా లోక్ సభ పెద్ద కోతకోసింది. కెన్నడీ అదిరిపడ్డాడు. ఈ సాయంమీద ఆయన ఎంతో ఆశ పెట్టుకున్నాడు.

4,100 మిలియన్ల డాలర్ల సాయపు అదాయాన్ని కెన్నడీ అపేక్షించెను. అందులో 585 మిలియన్ల డాలర్ల కోత పడింది. 'కార్యతారహితంగా', 'మహా ప్రమాదకరితమైన పాక్షికదృష్టితో' ఆకోత జరిగిందని అమెరికా అధ్యక్షుడు నిందించాడు. 'ఇది అలోచనా రహితంగా చేసినపాటు, నాకు సంభ్రమాశ్చర్యాలు కలిగినవి'—అని పత్రికలవారితో ఆయన అన్నాడు.

క్లే దొరగారికైతం ఈ కోత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇటీవల ఈయన విదేశీ సాయంమీద ఒక నివేదికనిచ్చెను; అందులో కొంత తగ్గించవచ్చనే ఆయన సూచించెను; తగ్గింపునంటె ఆ నివేదికలోని ముఖ్యాంశం ఏమంటే సాయాన్ని చక్కగావినియోగించుకోగలవారికి ఎక్కువ సాయం, మిగిలినవారికి తక్కువ సాయం, జాగ్రత్తగా, వివక్షతచేసి, ఇవ్వవలసిందని ఆయన కోరినాడు. కెన్నడీ పక్షపాతులు ఆ నివేదికలో పూర్తిగా ఏకీభవించలేదు. అట్టి జనరల్ లూసియస్ క్లే దొరగారికి యిప్పటి కోత హైరానా కలిగించింది.

క్లే దొర ఉవాచః 'ఈ కోత యిట్లాగే వుంటే అమెరికా పరిస్థితి ప్రపంచంలో దెబ్బతింటుంది. స్వేచ్ఛను కామించే దేశాలకిది నష్టదాయకం. వాటి భద్రతకు భంగం కలుగవచ్చును. ఇట్టి విపరీతమైన కోతలు అమెరికా శ్రేయస్సుకు మంచివికావు.'

డెల్ దొరకూడా కోతను ఖండించాడు. సాయాన్ని పంపే పరిపాలకశాఖకు ఆయన పెద్ద. మనకు బొకారో స్టీల్ ప్లాంట్ సాయం కాకపోవడానికి ఆయన వైఖరి కొంతకారణమని వినికిడి. ఆయనకైతం కోతను సహించలేకపోయాడు. డేవిడ్ బెల్ పల్కులివిః 'అమెరికా ప్రపంచంలో స్వేచ్ఛను, శాంతిని అధికంచేయవలెనని జరిపించే కృషికి ఇది తీవ్రమైన ఆఘాతం. కొరియా, టర్కీ, పాకిస్తాన్, వియత్నాం వగైరాలలో రష్యాచైనాలను కట్టడి కొరకై అమెరికా చేయవలసిన కృషి కుంటుపడుతుంది.'

ఈ కోతను 'లోక్ సభ' ఆమోదించినా, 'రాజ్యసభ' అమెరికాలో ఆమోదించవలసి యున్నది. అక్కడ మార్పుజరిగితే, బిల్లు వెనక్కువచ్చి 'లోక్ సభ'లో మార్పుచెంది, తదుపరి అవసరమైతే 'లోక్ సభ'-'రాజ్యసభ'ల సంయుక్తసమావేశంలో బిల్లు మళ్ళీ కోతలేకుండా ఆమోదం పొందవచ్చును. అదీ కాకుంటే, కొన్ని సందర్భాలలో ప్రెసిడెంట్ 'వీటో' అధికారాన్ని వినియోగించి, కోతలేకుండా చేయవచ్చును.

అమెరికా పరిపాలన శాసనసభల కమిటీల కతోగంద్లతోకూడి, అధ్యక్షులకుండే 'అతీతమైన' అధికారాలతో సంపన్నమై వున్నది. అదొక పద్మవ్యూహం. అందులో నుంచి ఒక బిల్లును అయ్యప్రదంగా పైకి తేవడం ఒక గొప్ప సర్కస్ ఫీట్ తో సమానం.

* * *

ఈ సంవత్సరంలో బొకారో స్టీల్ ప్లాంటుకు అమెరికా సాయంరాదనితేలింది. అనప్పటికీ ఇండియాప్రభుత్వం ప్లాంట్ సైజును తగ్గించకుండానే పని ప్రారంభించడానికి పూనుకున్నదని స్టీల్ మంత్రి పల్కినాడు. ఇతరదేశాల సాయం అడుగుతారా అంటే, ఏదోవిధాన విదేశీమారకం తేవలెనని ఆయన అన్నాడు.

ఇదంతా మూడురోజులనాడు ఆయన స్పష్టంచేశాడు. మళ్ళీ అదేమాట ఆయన అంటున్నాడు. ఇండియా ప్రభుత్వం పూనిక విదితమవుతున్నది.

* * *

మన రక్షణకై అణురాల సంపాదనలో ఆస్ట్రేలియా సాయాన్ని అడుగుతున్నాం. ఆ సీమనుంచి నిపుణులువచ్చి మాట్లాడివెళ్ళినారు. మనవారు అక్కడకు వెళ్ళి, పరిశీలించి, మన రక్షణపరిశ్రమకు ఎట్టి సాంకేతికసాయం ఆస్ట్రేలియానుంచి పొందవలెనో చర్చించివస్తారు.

ఇది అలీనవిధానానికి భంగకరమని అనేవారుండరనా పాఠకుల అభిప్రాయం? అదీ చూదాంగదా!

* * *

ఆగస్టు26న జరిగిన ఒప్పందంప్రకారం బ్రిటిష్ ప్రభుత్వం మనకు రూ. 13 కోట్ల చిల్లర (పదమూడుకోట్ల చిల్లర) అప్పిస్తున్నది. ఇది నిర్నిబంధమైనది. మూడవ ప్రణాళిక నిమిత్తం మనకు భారత సహాయ సమితిలో పరికైవుండి సంవత్సరానికి రూ. 40 కోట్ల (నలభైకోట్ల) రుణం యిస్తానని బ్రిటన్ అంగీకరించింది. దానిలో ఇదొకభాగం.

నిర్నిబంధమంటే ఏమిటో ఎరుగుదురా? ఫలానా ప్రాజెక్టుమీద వ్యయపరచవలసిందనే షరతులేకుండా, మనకు అనువైన తావున, ఏలైన పద్ధతిన ఈ సొమ్మును లేక సొమ్ముతోవచ్చే సామగ్రిని వాడుకోవచ్చును.

25 ఏండ్లలో ఈ రుణాన్ని తీర్చవచ్చును. వడ్డీ నూటికి అయిదున్నర. ఐతే భారత సహాయసమితి నిర్ణయానుసరించి మొదట ఏడు సంవత్సరాలవరకు వడ్డీ వుండదు. అందువలన మొత్తం వడ్డీరేటు నూటికి మూడున్నర పడుతుంది. ఆంగ్లసీమలో మనకు కావలసిన అనేక సామానులనుకొనుక్కోడానికి ఈ రుణం తోడ్పడుతుంది. రెండుమూడు మాసాలలో ఈ రుణం పంపిణీచేయబడుతుంది.

* * *

బ్రిటన్ మనకిచ్చిన రుణాల సంగతి ఇంకా వినండి. పైన ఉదహరించబడిన రుణంతోసహా మనకు ఒప్పందాలుపూర్తియై ముట్టిన సొమ్ము రూ 144 కోట్ల 67 లక్షలు. ఇంకా 22 కోట్ల రూపాయల రుణానికి ఒప్పందం కానున్నది. అనగా మన తృతీయ పంచవర్షప్రణాళికకోసం ఆంగ్లసీమ రూ. 166 కోట్ల 57 లక్షల రుణం ఇస్తున్నది. ఇదంతా ఫలానా ప్రాజెక్టులకు అనే షరతు లేకుండా ఇవ్వబడినది.

ఇందులో స్వామికార్యం స్వకార్యం కలిసివున్నవనుకోండి. కలియని వారెవరున్నారండి!

సామ్రాజ్యాలు పోగానే వాటిని కలిగివుండిన దేశాలు దివ్వచేతబట్టుకుని అడుక్కోవలసివస్తుందని అనేకమంది అన్నారు. కాని అవిపోయిన తర్వాతనే ఆ దేశాలు మరింత భాగ్యసీమలుగా మారినవి. దీనిమర్మం?

మార్పుచెందిన పరిస్థితుల కనుకూలంగా ఈ దేశాలు తమ ఆర్థిక విధానాన్ని దిద్దుకున్నవి. వృద్ధికి వచ్చేదేశాలకు అనేకవిధాల సాయపడి ఈ దేశాలు ఆర్థికంగా పుష్టిని పొందగలవు.

దేశాన్ని దేశం దోచుకతిని మ్రాతమే గాదు ప్రపంచంలో బాగుపడగలిగేది; ఒక దేశానికి ఒకదేశం తోడ్పడికూడా భాగ్యవంతం కావచ్చుననేది ఇప్పుడు స్పష్టమైనది.

మార్పును పసికట్టడంలో అంగ్లేయులది అందెవేసిన చేయిగదా!

* * *

మనకు యిన్నివిధాల సాయపడే అంగ్లసీమ తన వ్యాపారార్థం చైనాకు అయుధాలను సప్లయిచేస్తుందా? అనేప్రశ్న ఒకటి బయలుదేరింది. దానికికారణం కొన్ని వైకౌంట్ విమానాలను బ్రిటన్ చైనాకిచ్చింది.

ఇప్పుడు ఆప్రశ్నకు జవాబుదొరికింది. చైనాదూకుడుకుపూర్వం వచ్చినఆర్డర్ల ప్రకారము ఆ సప్లయిజరిగింది. ఐనా అవి ఇండియా సరిహద్దుకు సైనికులను జారవేయుడానికి వుపయోగింపబడవు. ఇకమీద చైనాకు బ్రిటన్ ఇండియాకు అపకారంజేసే ఆయుధాలను సప్లయిచేయదు. అనలదిగాక చైనాకు బ్రిటన్ యుద్ధంకావలసు సామగ్రి సప్లయిచేయకూడదనే నిబంధన వున్నది. అంతేగాక, స్నేహపాత్రమైన ఇండియా మీదకుపూశే చైనాకు యుద్ధసామగ్రిని బ్రిటన్ యిస్తుందా యెంతమాట! అని మన దేశంలోవుండే బ్రిటిష్ప్రభుత్వ ప్రతినిధి పల్కినాడు.

ఇతరమైనవ్యాపారం బ్రిటన్-చైనాల మధ్య సాగుతూనేవుంటుంది. అది వేరే విషయం.

* * *

లోహియాఅన్నట్లు రోజుకు మూడణాల అదాయపుజనం 27 కోట్లు కాదుగదా రెండుకోట్లచిల్లర నూడాలేరట. 1961–62 లెక్కలప్రకారం అత్యధిక సంఖ్యాకులకు రోజుకు 12 అణాల అదాయమని తేలిందని నందా జవాబిచ్చాడు. అట్లయినప్పటికీ, మనం యెంతశ్రమించి, పేదరికాన్ని తొలగించవలెనో చూడండి!

## సమితుల నిస్సహాయస్థితి

(5వ పేజీ తరువాయి)

గ్రాంటులో పరిశ్రమలవస్తు (Rural Arts and Crafts) క్రింద విడుదల అయ్యేడబ్బు చాలా నిరుత్సాహమును కల్గిస్తున్నది. పరిశ్రమల విస్తరణాధికారికి, ఆయన సేవక్ కు కలిసి సంవత్సరానికి యిచ్చే జీతమంతకూడా ఖర్చుపెట్టడానికి ఒక్కొక్కసారి అవకాశంవుండదు. గ్రామీణులలో కుటీరపరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చి, చేతివృత్తులవలన జీవనోపాధి కల్గించాలనేలక్ష్యాన్ని విస్మరించినట్లగుచున్నది. కమ్యూనిటీడెవలప్ మెంటుగ్రాంటుకు సంబంధించి ఆరోగ్యము (Health and Sanitation), సాంఘికవిద్య (Social Education) పద్దులలోకూడా కోతపెర్చడినది.

### ఈశ్వరులై వేషణాఅంతా మంచినీటికే!

అత్యావసరపరిస్థితికి పూర్వము ఈశ్వరులై వేషాలో కొంతభాగము పంచాయతీ కార్యాలయభవనాలకు, గ్రంథాలయ భవనాలకు ఖర్చుచేయుటకు అవకాశము వుండినది. కాని, యిప్పుడది పూర్తిగా మంచినీటిబావులకుమాత్రమే ఖర్చుచేయాలి. అదేవిధముగ యిప్పుడు లోకల్ డెవలప్ మెంటుగ్రాంటుకూడా మంచినీటి సౌకర్యములకుమాత్రమే వినియోగించాలి.

### పాతరోడ్లకేచాలదు

క్రొత్తరోడ్లు, క్రొత్తభవనాల విషయము అటుంచి, వున్నవాటిని మరమ్మత్తుచేసుకోవడం దుర్లభంగావున్నది. మున్పదినయాపైసలగ్రాంటు జిల్లాబోర్డు పాతరోడ్ల రిపేరుకేచాలదు. జిల్లాబోర్డు పాతరోడ్లకు స్పెషల్ నిర్వహణ గ్రాంటు (Maintenance grant) కూడా వాడడం జరుగుచున్నది. క్రొత్తరోడ్ల నిర్మాణమునకు ముప్పదినయాపైసల గ్రాంటునుండి కొ గ్రాంటు యివ్వవచ్చును. కానీ జిల్లాబోర్డు పాతరోడ్లకే ముప్పదినయాపైసల గ్రాంటు చాలనప్పుడు క్రొత్తరోడ్లకుయిచ్చుటకు అవకాశముండదు.

### పాఠశాలలలో కుర్చీలు, బల్లలకుగూడా కఱవు!

కమ్యూనిటీడెవలప్ మెంటు గ్రాంటులో క్రొత్తపాఠశాల భవనాల నిర్మాణమునకు యికమీదట అవకాశము లేకపోగా, నిర్వహణగ్రాంటు అని చెప్పబడుతున్న ప్రాథమికవిద్యారంగంలో పాఠశాలభవనాలు రిపేరుకూడా చేసుకొనగూడదేమోనని సందేహించవలసివస్తున్నది. పాఠశాలలకు ఫర్నిచరు తదితర పరికరాలుగూడా ప్రాథమికవిద్యారంగంలో కొనగూడదని ప్రభుత్వం నిర్దేశించింది. నిర్వహణగ్రాంటును (Maintenance grant) పెట్టుబడివ్యయంకు (Capital expenditure) వుపయోగించకూడదని ప్రభుత్వం ఆదేశించింది. అందువలన పాఠశాలల్లో కుర్చీలు, బెంచీలుకూడా కరువైనాయి. జనరల్ ఫండుతో సరఫరాచేయాలన్నా జనరల్ ఫండు పరిస్థితికూడా చాల హీనంగావుంది.

### అన్నిటికీ జనరల్ ఫండే!

జనరల్ ఫండు అనేది సమితి జనాభానుబట్టి తలకు 25 నయాపైసలచొప్పునయిస్తారు. సమితిసిబ్బందిలో కొంతమందికి జీతాలుకూడా జనరల్ ఫండులోయివ్వాలి. ఇంగ్లీషుమందుల వైద్యశాలలకు మెడికల్ గ్రాంట్లు రానందున జనరల్ ఫండునుండే ఖర్చు చేయవలసివస్తున్నది. నాటువైద్యశాలలు ఆయుర్వేద వైద్యశాలలకుగూడా జనరల్ ఫండే ఖర్చుచేయవలసివస్తున్నది. జనరల్ ఫండు పరిస్థితి మెరుగుగావుండేదానికియెప్పుడూఅవకాశం వుండదు. గ్రామాలలో వీధులను బాగుచేయుటకు విడుదలఅవుచున్న ఆర్. డి. పి. గ్రాంటు ఒక్కవూరిలో వీధుల రిపేరుకుగూడా చాలడంలేదు.

### ఇర్రిగేషన్ కు అవసరమైన దానిలో ఐదుశాతంగూడాలేదు!

అధికోత్పత్తినిగురించి ప్రభుత్వం ఎంత బహుళప్రచారముచేసినా, దానికి సాధనమైనటువంటి మైనర్ ఇర్రిగేషన్ పనులకు విడుదలఅవుతున్న గ్రాంటు తీవ్ర అందోళనను కలిగిస్తున్నది. బాపట్ల సమితులలో మైనర్ ఇర్రిగేషన్ చెరువులు ఎక్కువగావుంటాయి. ఈ చెరువులు మరమ్మత్తుచేయించమని రైతుల అందోళనకూడా యెక్కువగావుంటుంది. కాని అవసరమైన గ్రాంటులో కనీసము ఐదుశాతంకూడా రావడముటేదు. ఇది రైతులను ఎక్కువగా కలవరపరస్తున్నది.

### అప్పులు, బావులు, పట్టాలు

అప్పుల పంపకం విషయంలోను, నర్సిరీబావుల పంపకం విషయంలోను, ఇండిపట్టాలపంపకంవిషయంలోను రైతులకు అవసరమైనన్ని రానందున కొంత మందికి నిస్పృహకలిగే అవకాశము యేర్పడుచున్నది.

పైలెట్ప్రాజెక్టుస్కీము అమలులో వున్న సమితులలో ఈపథకముక్రింద వినియోగించేడబ్బును క్రొత్తచెరువులు తయారు చేసుకొనుటకు, పాడుబడిన చెరువులు పునరుద్ధరించుటకు, నష్టయిభాసల్స్ కు వుపయోగించవచ్చును. ఈ పథకము నష్టయిభాసల్సుకుమాత్రమే యెక్కువ వుపయోగపడుచున్నది. క్రొత్త చెరువులు తయారుచేసుకొనడం లేక పాడుబడిన చెరువులు పునరుద్ధరించడం స్పెషల్ మైనర్ యిర్రిగేషన్ గ్రాంటుక్రింద జరుగుచున్నవి.

సాంద్రవ్యవసాయపథకము (ప్యాకేజి స్కీం) యిటీవలనే కొన్నిసమితులలో ప్రవేశపెట్టబడినది. సస్యరక్షణ, మేలురకం విత్తనములు, ఎరువులు రైతులకు అందజేయబడుతవి. అధికోత్పత్తికి ఈ పథకము యెంతవరకు దోహదకారియో వేచి చూడవలసియున్నది.

### సమితులు పన్నులువేసి నిధులు చేకూర్చుకో లేవు

గ్రాంట్లవిషయమై ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించి సమితులకు అవసరమైన నిధులను సకాలంలో అందజేసినచో పంచాయతీరాజ్ పథకము తప్పక జయప్రదము కాగలదు. పంచాయతీసమితులే పన్నులువేసి నిధులను సమకూర్చుకోవడం ప్రస్తుతపరిస్థితులలో కష్టసాధ్యము. ఇప్పటికే రైతులు మోయలేని పన్నులభారమును మోస్తున్నారు. కాన సమితులు నిధుల కొరకై ప్రభుత్వంపై ఆధారపడకతప్పదు. ప్రభుత్వమునకు సంబంధించి రెవిన్యూ, పోలీసుశాఖలుతప్ప మిగిలిన అన్నివిషయాలుచూస్తున్న సమితులకు ప్రభుత్వం సకాలంలో వివిధశాఖలకు అవసరమైన గ్రాంట్లుయివ్వడము యెంతేని అవసరము.

—

## ఇల్లు విక్రయము

డోర్ నెం. 12 రు, వార్డు నెం. 14 రు వేముగంటివారివీధి, నెల్లూరు టౌన్ 18½ అంకణముల యిల్లు. ధర రూ. 9000/- స్టాంపు, ఇతర ఖర్చులు కొనుక్కునేవారిది. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయండి.

**మధ్యపతి శ్రీనివాసరావు,**
15, అరిముత్తు ఆచారిమేస్త్రీవీధి,
తిరువళ్ళికేణి - మద్రాసు-5.

### తెనాలి డి॥ ము॥ కోర్టులో

O S. 314 of 57. E.P. 303 of 62.

కాకుమాను రాఘవమ్మ వగైరాలు
—డిక్రీహోల్డర్సు.
గుంటూరు వెంకటసుబ్బమ్మ వగైరాలు
—జెడ్జిమెంటు డెటర్సు.

డి॥ హో॥ తరపు దాఖలుచేసిన షెడ్యూలుః-
గుంటూరు డి. తెనాలి సబ్ డి. తెనాలి మున్సిపల్ ఏరియాలో చేరిన చినరావూరు గ్రామంలోని మున్సిపల్ వార్డు నె. 8 రు, బ్లాకు నె 6 రులో. డి. నె 239 రు, యం 0–15 సెంట్లుకు హద్దులుః- [తూ] కొల్లిపర పంటా వరిలింగం వగైరాల స్థలము [ద] మున్సిపల్ బజారు [ప] మున్సిపల్ బజారు [ఉ] చినవాటి అప్పారావుగారి స్థలము. యీ హద్దులలోగాయున్న స్థలమున్నూ, యిందులోని 12¼ Terraced Building therein with all the fixtures (windows, doorways etc.,) attached thereto including the thatched house therein.

—Upset Price Rs. 10,000/-
—వేలంపాయిదా 7-10-1963 తేది.

—పి. కృష్ణమూర్తి,
డి॥ హో॥ అడ్వొకేటు.

# పల్లెలు

(5 వ పేజీ తరువాత)

కావలి డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ ఎజా. శ్రీనివాసులు, సబ్ రిజిష్ట్రారు శ్రీ వై. మస్తాన్, సమితి విస్తరణాధికారి శ్రీ ఎం. శ్రీరాములు, బ్యాంకి ఇన్‌స్పెక్టరు శ్రీ పి. శ్రీనివాసులుగారలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వరిగిరి పంచాయతీసమావేశం గత 31 తేది శ్రీ చేవిరెడ్డి లక్ష్మిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇప్పటివరకుగల ఆమోదంపిమ్మట; శ్రీయుతులు నగరికంటి జనవయ్య, ఎస్. వి. రవూఫ్, షేక్ అల్లీసాహెబుగారలతో వున్న పన్నువసూళ్ళకమిటీని రద్దుపరచి క్రొత్త కమిటీని ఎన్నుకునేవిషయం చర్చకువచ్చి, కొంత తర్జనభర్జన జరిగినపిమ్మట, పాత కమిటీ రద్దుగావింపబడి, శ్రీయుతులు వి.సి. పుల్లయ్య, మహమ్మద్‌గౌస్ (నరువూరు న్యాయవాదులు), వి. రామసుబ్బారెడ్డిగారలతో క్రొత్త సంఘం యేర్పాటుగావింపబడింది.

తీసుకొని సంవత్సరమైనా తారురోడ్డు పని పూర్తిచేయని కంట్రాక్టరు షేక్‌గౌస్ బాషా డిపాజిట్ ను రద్దుచేసేవిషయం చర్చింపబడి, వుపాధ్యక్షులు శ్రీ పుల్లయ్య సలహాపై ఆ సమస్య వాయిదా వేయబడింది.

వెలిగండ్ల సమితి హనుమంతుని పాడులో నెలకొల్పబడిన బాలవిహారుకు కనిగిరి జిల్లావిద్యాశాఖాధికారిణి కుమారి ఆర్. వి. పద్మావతిదేవి ప్రారంభోత్సవం జరిపారు. సమితిఅధ్యక్షుడు శ్రీ పులి వెంకటరెడ్డి అధ్యక్షతవహించారు. బి. డి. ఓ. శ్రీ ఎస్. మాలకొండయ్య, ఎస్. ఇ. ఓ. శ్రీ నారాయణరెడ్డిగారలు వుపన్యసించారు.

వెలిగండ్లసమితి గ్రామసహాయకశిక్షణ శిబిరం కూటగుళ్ళగ్రామంలో మూడు రోజులపాటు జరిగింది. —మా. వి.

## కందుకూరు వార్తలు

క్రొత్తగా నిర్మింపబడిన రెండవ చిత్ర ప్రదర్శనశాల "కోటేశ్వర సినిమా హాలు"కు డాక్టరు కోటారెడ్డి 1 తేది ప్రారంభోత్సవం జరిపారు. యువమాన్యుల ఆహూతులను అల్పాహారవిందుతో సత్కరించారు. 'వాల్మీకి' తో ప్రదర్శనం ప్రారంభమైంది.

పేద రైతులకు బంజరుభూములకు పట్టాలు మంజూరుచేసి ఏడాది దాటినా, ఆ భూమి పైకెక్కట్టలు అడుగునపడి విశ్రాంతి తీసుకుంటూ బయటికి రాకుండి మొండికి పడుతున్నాయని, వాటికొరకు ఆ నిర్భాగ్యులు ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి కాళ్లరిగి, తమ గోడును తాలూకాఫీసు గోడలకు మొరపెట్టుకుంటున్నారని, కాని వినే నాథుడు కన్పించడం లేదని అంటున్నారు. దేముడు వరమిచ్చినా పూజారి వరమివ్వడనేది ఇలాంటిదేగదా! ఇప్పటికైనా ఆ పేదలపట్ల అధికార్లు కనికరం చూపగలరని అభిప్రాయం.

సలబలపూడి మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు శ్రీ పి. సుబ్బారావుగారి బదిలీ సందర్భంలో, గత 31 తేది సాయంకాలం, స్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ అత్తోట పెదమాల్యగారి శ్రీరాములు అధ్యక్షతన విందుతో వీడ్కోలు సమ్మానం జరిపారు.

ఈ సందర్భంలో జరిగినసభలో పెద్ద పరిసరప్రముఖులు శ్రీ అత్తోట వీరనర సింహారెడ్డినాయుడుగారు మాట్లాడుతూ, పాఠశాలాభివృద్ధికి ఎంతో పాటుబడి, గ్రామస్థుల ప్రేమాభిమానాలను చూరగొన్న శ్రీ సుబ్బారావును అభినందించారు. శ్రీ సుబ్బారావు కొంతకాలంపాటు ఇక్కడే హెడ్మాస్టరుగా వుండవలెనని తామందరి అభి మతమని, విచారంతో అసంతృప్తితో వీడ్కోలిస్తున్నామని అన్నారు. రచయిత, ఉపాధ్యాయుడైన శ్రీ సోమరాజుపల్లి వెంకయ్య ప్రసంగిస్తూ, మిడిల్ స్కూలు మొదటి హెడ్మాస్టరుగా, దానిని దక్షంగా తీర్చిదిద్దిన వ్యక్తిగా శ్రీ సుబ్బారావుగారి పేరు గ్రామచరిత్రలో శాశ్వతంగా నిల్చిపోగలదన్నారు. కళాశాల వాతావరణంనుండి బోధనావృత్తికి వచ్చిన క్రొత్త హెడ్మాస్టరు శ్రీ ఎస్. వెంకటేశ్వరరావుగారుకూడా స్కూలు అభివృద్ధికి కృషిచేయగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కమిటీ ప్రెసిడెంటు శ్రీ శ్రీరాములుగారుకూడా వీడ్కోలు వాక్యాలు పలికారు.

శ్రీ సుబ్బారావు అభినందనలకు కృతజ్ఞత వెల్లడించారు. క్రొత్త హెడ్మాస్టరు శ్రీ వెంకటేశ్వర్లు తన ధర్మాన్ని శక్తివంచన లేకుండా నిర్వర్తించగలనన్నారు. —మా. వి.

## కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ సెప్టెంబరు కార్యక్రమం-

6 తేది కోట; 7 తేది కోట, వాకాడు- మధ్యాహ్నం నాయుడుపేట, రాత్రి నెల్లూరు; 8 పొదలకూరు, కసుమూర్తి, రాత్రి నెల్లూరు; 9 సా. 4-30 నుండి సింగరాయకొండ ప్రయాణం; 10 ఉప్పలపాడు, కొండపి, రాత్రి సింగరాయకొండ; 11 సింగరాయకొండనుండి కావలి, రాత్రి నెల్లూరు; 12, 13 నెల్లూరు; 14 సా. 4-30 అల్లూరు ప్రయాణం, 15 అల్లూరు.

## దాగణం సంఘం

శ్రీ కందాటి వీరరాఘవరెడ్డి అధ్యక్షతన గత 26 తేది జరిగిన సమావేశంలో శ్రీ వి. బాబ్బారెడ్డి అధ్యక్షుడుగా, శ్రీ కె. వీరరాఘవరెడ్డి ఉపాధ్యక్షుడుగా, శ్రీ పి. శ్రీనివాసులు కార్యదర్శిగా, శ్రీ కె. వీరాస్వామిరెడ్డి కోశాధికారిగా యువజనసంఘం యేర్పాటుచేయబడింది.

రాపూరు ఎస్. ఇ. ఓ. శ్రీ బి. వి. శేషయ్య ఈసమావేశానికిహాజరై యువజనసంఘాల నిర్మాణము, ఆశయాలనుగూర్చి వివరించారు. —ఎ. వి.

## పంటపొలాల సాంద్ర వ్యవసాయం

తోటపల్లిగూడూరు సమితిలో సాంద్ర వ్యవసాయవారోత్సవం సందర్భంలో, గత 29 తేది రాత్రి బి. డి. ఓ. శ్రీ కె. నాగేశ్వరరావుగారి అధ్యక్షతన సభజరిగింది. సాంద్రవ్యవసాయ ప్రాముఖ్యతనుగూర్చి పంచాయతీఅధ్యక్షుడు శ్రీ సి. వి. శేషారెడ్డి, వ్యవసాయవిస్తరణాధికారి శ్రీ కె. దశరథరామరెడ్డిగారలువన్యసించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ ఆమంచర్ల హనుమంతరావు వందనసమర్పణంగావించారు. —ఎ. వి.

## దొడ్డవారిపాళెం చక్కెర

చక్కెర కిలో రూ 1-50 లకు అమ్ముతున్నారు. అదేమని అడిగితే ఇష్టం వుంటేతీసుకో, లేకుంటేపొమ్మంటున్నాడు డీలరు. ఈ ధరకమ్మమని మా డీలరుకు ప్రత్యేకఅనుమతేమైనా యిచ్చారా? —పి. ఎం. ఆర్.

## తలుపూరు సమ్మేళనం

గ్రామ స్వచ్ఛంద సేవాదళ సమ్మేళనం గత 15, 16, 17 తేదులలో జరిగింది. తరిమెల్ల, ముగ్గుంట, గ్రిడ్డలూరు దళపతులు తమ సభ్యులతో ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

15 తేది పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సోమినేని పెంచలనాయుడు జండాయెగురవేశారు. మూడురోజులు వ్యాయామశిక్షణ; కంటోన్మెంటు, పైర్ల వెనుకల, పదాతిదళ విన్యాస, కార్మికవ్యాయామం ముఖ్యంగా వివయా లనుగూర్చి రాష్ట్ర సమితి శిక్షణాధికారులు వుపన్యాసాలు సాగాయి.

ఈ సందర్భంలో శ్రీ వేలూరు పెద్ద మస్తానయ్య నాయుడు అధ్యక్షుడుగా, శ్రీ పి. వి. రాఘవయ్యనాయుడు ఉపాధ్యక్షుడుగా, శ్రీ వి. వి. రామయ్య కార్యదర్శిగా, శ్రీ జి. శ్రీనివాసరావు కోశాధికారిగా; శ్రీయుతులు పి. వెంకటాద్రినాయుడు, పి. సి. ఆర్. ప్రసాద్, ఎస్. పెంచలనాయుడు, ఎస్. శ్రీనివాసులునాయుడు సభ్యులుగా 'యూత్ క్లబ్' స్థాపింపబడింది. —రామయ్య.

## స్వతంత్రదినోత్సవం

శ్రీ గండవరపు హనుమారెడ్డి (గం. హ.) గారు తన స్వగ్రామమైన కొరుటూరులో ఆగష్టు 15 తేది స్వతంత్ర దినోత్సవాన్ని – అమరవీరులకు పూజలు, దేశభక్తులకు అంజలిఘటిస్తూ – వైభవంగా జరిపారు. జనివంతులు శ్రీ లక్ష్మయ్య పతాకావిష్కరణ గావించారు.

గత 24 తేది శ్రీ హనుమారెడ్డిగారు, శ్రీ ఎస్. బాబాసాహెబు అధ్యక్షుడుగా ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశంపంతులుగారి 95వ జన్మదినోత్సవాన్నికూడా భక్తి పూర్వకంగా జరిపారు.

ఆత్మకూరు సమితి ఆధ్వర్యాన స్వతంత్ర దినోత్సవం జరిగింది. సమితి కార్యాలయంలో బి.డి.ఓ. కె. శ్రీనివాసరావు జండా యెగురవేశారు. వుపన్యాసాలనంతరం ఎస్. ఇ. ఓ. వెంకటరాజు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు. —ఎ. వి.

## వార్తాలేఖ

(2వ పేజీ తరువాత)

గాని తయారుకావు. ఆగ్నేయాసియాదేశాలకు వుద్దేశింపబడిన ఆ కార్యక్రమాలు వాషింగ్‌టన్‌లోనే రూపొందింపబడతాయి. ఆ కార్యక్రమాలలో నాలుగు భాషలు ఆగ్నేయాసియాదేశాల భాషలేగాని ఆంగ్లం, బెంగాలీ, ఉర్దూ భాషలు కావు. ఆ ప్రసారాలను నిర్ణీతవేళలలో ఈ ట్రాన్స్‌మిటరు ద్వారా రిలే చేయవచ్చు. తక్కిన సమయాలలో ఇండియా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రసారంచేయడానికే అది ఉపయోగపడుతుంది. పాకిస్తాన్ ప్రజలను ఉద్దేశించి మనం చేయదలచుకున్న ప్రసారాలు మాత్రం నిషేధింపబడతాయి. ఐతే అట్టి ప్రసారాలకు ఈ ట్రాన్స్‌మిటర్ అవసరంలేనేలేదు.

## ఒప్పందంలో మార్పులు

ఒప్పందంలో ఏ షరతులు మార్పులు చేయమన్నదీ, లేక ఆ ఒప్పందం తుది రూపం ఏలాగ వివరంగా ఉంటుందనిగాని శ్రీ సవాహ్ సింగ్ చెప్పలేకపోయారు. సమాచార మంత్రిత్వశాఖకు యీ విషయంలో ప్రస్తుతం ప్రమేయం ఏమీలేదు.

మనదేశానికి శక్తివంతమయిన ట్రాన్స్‌మిటర్ చాలా అవసరం. అమెరికా అట్టి ప్రసారకయంత్రం ఇస్తాననడంతో మంచి అవకాశం లభించింది. తిరిగి సంప్రదింపులు జరిగేటప్పుడు ముఖ్యమయిన ఈ అంశాన్ని విస్మరించరాదు. వాషింగ్‌టనునుండి ప్రసారమయిన కార్యక్రమాలను రిలే చేయడానికి గాని, పునః ప్రసారానికిగాని సౌకర్యాలు కలిగించేటప్పుడు భారతదేశ అలీన విధానానికి భంగం కలిగించే ప్రచారానికి అవకాశం లేకుండా చూడవలసిన అవసరం ఎంతో ఉంది.

రిలేచేసే కార్యక్రమాలు వివాదగ్రస్తమయినవి కాకుండా ఉండేటట్లు చూడాలని అమెరికా ప్రభుత్వంచేత ఒప్పించాలి. ఒకవేళ ఇదికలో పేర్కొనేవాటికి మినహాగా ఇతర వాటికి ఆ కార్యక్రమాలు ఉపయోగించకుండా అమెరికా ప్రభుత్వం కట్టుబాటు చేయవచ్చు.

(కాపీరైట్:- ఇండియాన్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్స్)

## శ్రీ బ్రహ్మానందరెడ్డి

(మొదటి పేజీ తరువాత)

తమహాయాంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దాక్షిణాత్యులలో దక్షుడయిన శ్రీ బ్రహ్మానందరెడ్డిని నియమించుకోవచ్చును. ఇదంతా అక్టోబర్ 23 తేదిలోగానే తేలిపోగలదని తారాబలమెరిగిన ఒక జ్యోతిశ్శాస్త్రజ్ఞుడుకూడా ధృవపరుస్తున్నారు. ఇది జరిగితీరుతుందని బల్లగుద్ది చెబుతున్నారు.

## డా. గోపాలరెడ్డి

(మొదటి పేజీ తరువాత)

కొందరు యిక్కడ అంటున్నారు.

ఐతే మాజీమంత్రివర్గీయులకు చెందిన ఒకబృందంవారుమాత్రం అలాంటి వైఖరి తగదని, పిసిసి అధ్యక్షులుగ శ్రీ రెడ్డిగారు రాష్ట్రరాజకీయరంగంలో నిలబడాలని అభిలషిస్తున్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా రాదలచుకున్నట్లు కాకితో కబురుచేస్తేచాలు; శ్రీ సంజీవరెడ్డిగారు వారి ఆలోచనకు కార్యరూపం యివ్వడానికి కూడా తయారైవున్నట్లు యిక్కడి మంత్రివర్గీయుల సన్నిహితులంటున్నారు. పార్టీలో మెజారిటీవున్న రోజులలోనే కళా–మంతెన ప్రభృతుల సలహాను పాటించి, శ్రీ టేబర్ సమక్షంలో లెజిస్లేచర్ పార్టీ నాయకత్వము, తద్వారా రాష్ట్రముఖ్యమంత్రిత్వమును విజయవాడలో శ్రీ సంజీవరెడ్డి త్యజించి, గోపాలరెడ్డి పెద్దరికాన్ని ప్రతిష్ఠించిన సంఘటనను వుద్దేశిస్తూ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవి విషయంలో యీనాడు సంజీవరెడ్డి పోటీ వుండరని వారంటారు.

వేంకటేశ్వర
ఉబ్బస నిర్మూలన నిలయం
అన్నిరకముల దీర్ఘ ఉబ్బసవ్యాధులను గ్యారంటీగ తగ్గించబడును. తగ్గించలేని- మీ డబ్బు వాపస్ యివ్వబడును.
డా॥ పల్లెం వెంకటేశ్వర్లు, తెనాలి.2.

పక్షవాతము- తిమ్మెర్లు-
మధుమేహములను
గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రదించండి.
వైద్యవిశారద - కవిరాజ్
కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతస్పెషలిస్టు
కాకర్లవారివీధి—నెల్లూరు.

దక్కని అవకాశము! ఈ తరుణం మీదే!! గెలవండి!!!
మొదటిప్రైజు రూ. 1,10,000/- లు; మొత్తం రూ. 2,69,280/- లు.
1001 ప్రయిజులు అవకాశములు వున్నవి.
* బారాబతి రాఫిల్ *
(లాటరీ) డ్రా : 20–10–1963
టిక్కెట్టు ఒకండు రూ. 1/- :: 18 టిక్కెట్లు రూ. 12/- లు.
డిస్ట్రిబ్యూటర్సు: N. V. ఆచారి "శ్రీనివాస్‌ట్రస్ట్"
(టౌన్‌హాల్ ఎదుట) ట్రంకురోడ్డు—నెల్లూరు.
25-8-63 తేది జరిగిన 'కె. సి. రాఫిల్' ఫలితములు పొందవచ్చును.

*** నిర్మల ***
కాఫీపొడి—వక్కపొడి
వాడకందార్లకు 15–7–63 మొదలు
ఉచితముగా "ఫ్లాస్కులు" యివ్వబడును.
నిర్మల రెడ్‌లేబిల్ వక్కపొడి
నిర్మల రెడ్‌లేబిల్ కాఫీపొడి
నిర్మల స్పెషల్ కాఫీపొడి
నిర్మల స్పెషల్ వక్కపొడి
పై నాలుగు రకములు కలసి
10 కిలోలు పూర్తిఅయినవార్కి సగాఫ్లాస్కు [బిల్లుతోసహా]
15 కిలోలు పూర్తిఅయినవార్కి డబుల్ కప్ లేటెస్ట్‌మాడల్ "ఈగల్ ఫ్లాస్కు" [బిల్లుతోసహా]
ప్రతి ప్యాకెట్టులో కూపన్లు వుంచబడును. కూపన్లు చూపించి ఫ్లాస్కులు పొందండి.
మా కాంపిటీ వక్కపొడి ప్యాకెట్లను రుచి చూడండి.
Phone 280. Grams : NIRMALA.
నిర్మల కాఫీ వర్క్స్,
ట్రంకురోడ్డు—నెల్లూరు

Edited, Printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P)